కథలు

నీతి కథానిధి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ రస్తు.

విషయసూచిక.

1. సుకృతి పరిచిత ...
2. పతిసరితామాహాత్మ్యము . .
3. మిత్రదోహము
4. విద్వత్సేవ .
5. అతిథి సత్కారము .
6. నండరావతరణము .
7. అన్నదానమహిమ . .
8. అన్నదాతృత్వము ...
9. సూనృతపరిభాషణము. .



నీతికథానిధానము.

I

సుకృతిప్రతిష్ఠ.

వింధ్యపర్వతప్రాంతమునం గుసుమఫలవృక్షసంతాన శాంతం బగు కాంతారంబు గలదు. అందుఁ 'బుణ్యశాలి' యను విప్రుఁడు 'చుచ్ఛ్మి' యను పడఁతితోడఁ గాలముగడఁపుచుండు ఆ బ్రాహ్మణోత్తముఁడు యథార్థాలాపసంశీలుఁడును సంతతాధ్యయనతత్పరుఁడు నయి యెల్లరకుఁ గరంబు మేలొనర్చు. అతనిభార్య దురహంకారిణీయు ననాచారమల ప్రోఁకియు దుర్గుణములబుఁగయు దుశ్శీలములకు రావును నెల్లకలహాంబులకు మూలకందంబును బొంకులకుఁ బుట్టయుఁ బల్లదంబులకుఁ బుట్టినిల్లును గూరిమిత్వమునకుఁ జోటును నై వెలయుచుండెను. మఱియు నాయమ కతిథులన్న నాగ్రహమును నిరుగుపొరుగన్న నింగలముగను భర్త యన్న భైత్తుకుఁడుగను నుండెను.

పుణ్యశాలి తొలిబామునఁ దాఁజేసినదానికయి విరించి తన కట్టి యిల్లాలును బ్రసాదించె వని మనంబునఁ గరంబుఁ

జింతించు. నిర్మలచిత్తుఁడును ధర్మికకర్మరతుఁడును నగునావిపశ్చి రత్న మనుదినంబును వేఁకునన మేల్కాంచి కాలకృత్యములఁ జక్కఁబెట్టికొని తనవాసస్థలమునకు మార్గస్థు లేతెంచెదుదారి నతిథులకొఱకు నిరీక్షించుచుండు. తాఁగన్న బాపనిఁదనగీము నకుఁ దోడ్కొనిపోయి యుచితాసన మిడి 'ఆర్యా! తమ నామధేయ మెయ్యది? వాసస్థల మేగ్రామము? ఎటనుండి యెట కరుఁగుచున్నారలు? ఏయేపుణ్యాస్థలముల దర్శించిరి'రని సవినయముగఁ బ్రశ్నించు.

ఒక్కనాఁ డతడు భార్యం బిలిచి 'చెలీ! మనయింటికి నేఁ డొకవిపశ్చిరత్న మరుగుదెంచినాఁడు వంటకంబు త్వరితముగఁ గావలయునుమీ'యనవు డాయము 'చాలు,కడుబాగుగఁ జెప్పి నాఁడవు. పనియూ పాటయూ' చేయలేక నే నేమ్చుచుండనతిథు లఁట! అభ్యాగతు లఁట! వేళకు కుడిచి కూర్చుండక నీకివెట్టి యాధిపత్యము లేల? నీయాటలు నాకడ సాగనిచ్చెద ననుకొం టివా? చూడు మిదే యేమిచేసెదనో'యని దూఱుచు,'నెవ రయ్యా! నీవిటకేల వచ్చితివి? మీ కిట నెవరు వంటలుసేసి కుడువఁబెట్టుటకు! నావలన నాపని గాదు. వెడలుము. "పిల్ల కాకి కేమి తెలియు నండేలుదొబ్బన్న ట్లాడుకూయి మగవారి కేమి తెలియును' వేళ కింత కుడిచి కూర్చుండక లేనిపోనిఒరు వులనెన్నెదో నెత్తిసఁ బెట్టుకొందురు' అని యతిథిం గని యలుకసాగెను.

పాప మా పుణ్యశాలి కర్ణద్వయంబుఁ గరంబు గట్టిగ మూసికొని శిరంబు వంచుకొని "హరి హరీ! యెంతదారుణ

మెంతదారుణము! సాక్షా త్పరబ్రహ్మస్వరూపుఁ డగు బ్రాహ్మణు నొక్కని గృహమునకుఁ దోడ్తెచ్చిన నసువు లెగిరిపోవునట్లు వాకుర్చెనే. "అభ్యాగత స్స్వయం విష్ణుఃʼʼ అంకుర్గదా! సవినయముగ స్వగృహమునకుఁ దెచ్చిన పాఱు నే నెట్లంపుదు? ఆహాహా! ఎట్టి విపరీతపుటిల్లాలిని నా కా పద్మగర్భుఁ డనుగ్రహించె! ఏ దేవశ్రేష్ఠుఁ డంబర మను నీలంపుపట్టువస్త్రముపయిఁ దాపడమొనర్చిన వజ్రములరీతిఁ గాంతితో మెఱయు వసంఖ్యాకము లగు నక్షత్ర జాలములమధ్య నొప్పు శశధరునివలె దేవలోకమునంగల యెల్లర కున్నతపదవుల నొసఁగిన పుణ్యమూర్తియో యట్టి నలినాసనుఁడు నా కిట్టి దయితఁ ననుగ్రహింపనేల? అయ్యో! ధరణీసురోత్తముల కెగ్గుసేయఁ దలపెట్టినవా రెవ్వరిల సుఖ ముండ గలిగిరి? వారలపరిభావములు వర్ణనాతీతములు గదా! అగస్త్యుఁ డను వివ్రుఁడు వాతాపి యను రక్కసు నొక్కమ్మడి మ్రింగి యఱగించుకొనఁడే! పరశురాముఁ డను భూసురాభరణ మతులితకోపమానసంబునఁగాదె రాజ నామమును బోకార్చ సమకట్టి యిఱువదియొక్కమారు రాజ చూడామణులఁ బరిమార్చుట? సతీ! నీ కింత మూర్ఖత్వ మేలే? విప్రుల కెగ్గాడిన మన కిహపరముల సుఖ మున్నదా? గర్వముడిగి బుద్ధిశాలినివయి వంటకంబుఁగావించునది'యని హితవుగఁ జెప్పెను.

దుర్మదాంధత్వమున నన్న యా మగువ మగని మాటలఁ బెడచెవిం బెట్టి లోని కేగెను. అతిథి కన్నమిడఁజాల

కునికి 'పుణ్యశాలి' పెక్కుతెఱంగుల వగచెను. కడుదవ్వు నడ చివచ్చినయతిథియు నాపెమాటలాశ్చర్య మగ్నమానసుఁడై 'పడతీ! నే ననేకదేశముల సంచరించితిఁగాని నీ యట్టిదానిఁ నెక్కడఁ జూడ నోచుకొనినైతి. అగ్నిసాక్షిగఁ బెండ్లాడినపతి నావలఁ దోసివుచ్చితివి. ఇవియా స్త్రీ ధర్మములు? సతికి పతి కన్న వేఱొండుదైవ మున్నదే? శ్రీమన్మహావిష్ణుస్వరూపుఁ డగు దశరథరాముఁడు దండకాటవి కేగుతఱి నామహాను భావుపాదపద్మముల ననుసరించిన సాధ్వీమణి యగు సీతయుఁ, బతియె సతికి మూల మని చాటి తమ పవిత్రచరిత్రములచే నగ్నిహోత్రములట్లు పాపపుంజముల భస్మీపటలము నేయు పతి వ్రతాశిరోమణులగు సావిత్రి లోపాముద్రి మున్నగు చందాన నలు వన్నెకెక్కుట పాతివ్రత్యమహిమవలననేగదా! శాంతమూని ప్రియంబున భర్తతోడఁ గాపురంబు సేయ' మని చెప్పి యెందేని వెడలెను.

విపోత్తముఁ డగు పుణ్యశాలి, 'యేమి యీచిత్రము! ఎన్ని చెప్పినను వినదయ్యెనే! గృహమున కొక్కనిఁదెచ్చి సత్కరించుట కర్హతలేకుండఁజెసెగా, యాకట్టడి బ్రహ్మ! నేఁ జింతింపనేల! సృష్టచేష్టలన్నియు నట్లులె యున్నవి. కస్తూరివలెఁ బరిమళము గలిగిన వీనికు ధగధగలాడు పెలుఁగునియ్యక నేత్రముల కసహ్యముఁ బుట్టించు నలుపురంగును, నసమాన మగు సౌరభముచే నెల్ల ప్రపంచము నాకర్షింపఁజేయు పుష్ప మున కిరుచిలేకుండుటను, సుస్వింగల యెల్లలోహముల నుత్కృష్టమగు సువర్ణంబునకుఁ దావిలేకుండుటను, నిలు వెల

మధురమైన చెలికునకుఁ జివలకుఁ బండు నొసఁగక వెన్నను గూర్చుటను జూడమా? అటులే నా కిట్టి దుర్మార్గురాలి నంట గట్టి' నని తలపోయుచు చిత్తరువువలె నిలిచెను.

ఒక్కనాఁడు నేలపయి వ్రేలాడెడి జటాభారముతో న్యగ్రోధవృక్షము భంగిఁ గన్పించుచుఁ గోమలములయిన దర్భలతోనొనర్చిన పవిత్రపంచకముతోడి యంగుళీనఘూగ్రములఁ బ్రవాళజపమాలికఁ బూనిభస్మత్రిపుండ్రాంచితఫాలదేశంబును గడుగతయోగదండంబును గృష్ణాజినోత్తరీయంబును దీపించుచుండఁ బ్రత్యక్షమైనయోగిశ్రేష్ఠు నొక్కనిఁ బుణ్యశాలి కాంచి యబ్బురపడి తనమనమున 'నితఁ డిందుకళాధరుఁడా? కాఁ డాతఁడై ననందివాహనమును బినాకమునుండవలెఁగదా? శేషశయనుఁ డని తలంతునా? కాఁడు, గరుడవాహనమును శంఖచక్రము లేడ? లేక పురుహూతుఁ డందునా? వెల్లయేనుఁ గుండవలెనుగదా! కాదు కాదు. మానవాకృతితోవచ్చిన నలినాసనుఁడై యుండనోపు. ఇంకఁ దడవుసేయనేల? గృహిణి యింతకుమున్నె జలంబులకయి నూతికి వెడలినది. ఇఁక సందియమేల! అగయ్యాళిరాకమున్న నీభూసురాభరణము నిప్పుడె సత్కరించి పంపెద'నని తలఁచి 'ఆర్యా! మునికులతిలకా! లోనికిరండు. మీరాకఁజేసి మన్గృహంబు పావనంబయ్యె నానోఁబట్టినోములు సిద్ధించె. నాజన్మ తరించె. మిమ్ముఁగనుటఁజేసి నాకుత్రిద్వ్యయము సాఫల్యపాత్రం బయ్యె' నని వచింపుడు, నావరిష్ఠాతిథ్యోత్తముండు, 'గృహమేధీ! నీబత్తికిఁ గడు సంతసించితిమి. వింటివా? నా కొకకోర్కి యయ్యెడు. వారము దిన

ములనుండి యశనమన్న పెట్టిదియో యెఱుఁగ. సుదతితోడఁ జక్కఁగఁ గాఁపురముండు నిన్నఁజూడ మా కెంతయు సంతసం బయ్యెడు. కొలఁదిగ నాహార మిడి పదీయత్నుద్యాధ వాళు' మనెను.

పుణ్యశాలి త్వరితగతి వంటసాలఁ జొచ్చి భార్యచేఁ దయారుచేయఁబడిన పదార్థముల నయోగిపుంగవున కర్పణ సేయ నెంచి మనంబున భార్యరాకంగూర్చి జంకుచుఁ దొట్రు పాటుతో బలుదినల వెచ్చకఁ దొడఁగెను. ఒక్కమూల కుండల దొంతులకింద దాఁచియుంచిన పాయసమును గాంచి యమం దానందభరితుఁ డగుచు నద్దానిఁ జేతితోఁ బోయుటకుఁ బ్రియత్నింప, నయ్యది కడువేడిగ నుండెన. పాప మా భూసు రుఁ డధికసంరంభంబున తెల్సుతో నాపాయసముం బోయ సమకట్టుచు నయ్యది కానరామిఁజేసి తోలుపాయతో నావేడి తీరాన్నమునుం బోయ నాసన్నాహ్యసి తాఁగి యెటకేనిం బోయె.

దుర్మతి భుజమున నీళ్ళకడవ నుంచుకొని యిలుసేరి యొకపక్కన భయభ్రాంతుఁ డయి హూర్ఛండియున్న విభు నిఁ గని వంటసాలఁ బ్రివేశించి తా ననిచిన ప్రదేశమునఁ దర్వియుఁ గుండలదొంతులు నంటఁ గాంచి యెట్టి యిక్కట్టును దనభర్త నాఁటిదినమునఁ దేలేదని యెంచి, సంతసించి, గృహ కృత్యములఁ జక్కఁబెట్టుకొనుచుండెను.

పెద్దకాల మాదంపతులిరువురు భూలోకమున వసించి యొక్కనాఁడు తమతనవులఁ బొసిరి. యమకింకరులిద్దఱు

నల్లనై కాటుకలు దేరుచుండు నినుమువంటి కర్కశకాయులు భీకరంబు లగు శూలంబులును నాగుబాములవంటి పాశంబులును హస్తముల ధరియించి దుర్నిగ్రహాలును గరినచిత్తయుఁ బతిదూషణీయునగు దుర్మతియసువులం గొని కరం బెట్టుఁగాఁ గాలియున్న యినుపకంబములకుఁ గట్టియుఁ బొంగురాఁగాచిన నూనియలో వైచియు దుడ్డుకఱ్ఱలతో నొడలెల్ల విఱుఁగఁ గొట్టియు వాడిబాడిసెలచే మేనునెల్ల జెక్కియుఁ బలుతెఱం గుల బాధ లొనరించిరి.

సన్మార్గవర్తియు సకలశాస్త్రవేత్తయు సగు పుణ్యశాలి జీవముల ముజ్జగములతేనికడ కిరువురు వేల్పులు రథం బునఁ గొనిపోవుము నా పుణ్యశాలి భయసంతోషాదులు ముప్పిరిగొనఁ బులకితాంతరంగుం డగుచు సర్వాంగాలింగి తోర్వీతలుండై దండపరిమాణంబు లొనర్ప నా శచీపతి యతనిం గరుణావిస్తారితవిలోకనామృతమ్మున సంతర్పితుం జేసెను. మఱియు నా సుశాంతిమునియాజ్ఞను శిరంబున ధరించి పుణ్యశాలి లేఁజిగుళ్ళతోడను నింపుఁగూర్చు పువ్వ ములతోడను గాయలతోడను బలసియున్న రసాలములు మందమారుతంబునకుఁ గదలుచుండ, వానిపయింగల కల కంఠరంబులు శుకములు తుమ్మెదలు మధురనాదములు సేయు చుండ వాని వినుచును, శృంగారమగు సరస్సులను జూచుచును నొక్కనాఁడు తుత్పీడితుండై యాహారంబు వేఁడిన దేవతలు తోలుపాయ మడఁచి వెడిపాయసముం బోయసమకట్టుడు నా ద్విజుఁడు రోసి, 'అయ్యో! నేఁ జేసిన యపరాధ మెయ్యది?

తలిదండ్రుల కపకార మొనర్చితినా? పెద్దల దూరితినా? కులసతిని దోర్సిపుచ్చితినా? కూళలఁ జేరితినా? అతిథుల నాదరింపనా? నా కిట్టి యమర్యాదఁ జేయఁదగునే? పరమ చండాలు గారవించునట్లూ సర్వశాస్త్రవేత్త నగు నుత్తమకుల సంజాతు నత్కరించుట? అహోర మిడకున్న మానేఁగాని నా కీపదార్థము గిట్టదు. నానేత్రములు దీనిఁ దిలకింప నొల్లవు. నావల కద్దానిం గొనిపోండని దేవదూతలతోడ నన, వారలు తమ ప్రభువున కెఱింగింప నాదేవేంద్రుఁడు మంత్రివుం గవుఁ డగు చిత్రగుప్తుని రావించి కవిలయఁ బరికింపు మన నా యథార్థాలాపసంశీలుఁ డాదేవనాథుఁ జూచి, 'యమరలోక వల్లభా! ఈవిప్రుఁ డెన్నఁ డన్నదానము సేసినవాఁడు కాఁడు. యోగిశ్రేష్ఠు నొక్కనిఁ బూజింపఁ గుతూహలుఁడై యొక్క నాఁడు నిజసతి గృహమున లేనప్పుడు వంటనాఁ జొచ్చి దర్వీం గానక వేడిపాయసంబుచు తెప్పుగూడతోఁ బోసె, నకారణ మున భూలోకమునం దొక్కకర్మముసేసిన స్వర్లోకమునందుఁ గోటిరెట్లధికముగ నగుఁగనుక నీతఁ డిక్కడ పెక్కువత్సర ములు తోలుపాయతోఁ బోయు నుడుకుపాయసముం బ్రాఁగ వలయు' నని వాకుర్చెను.

చిత్రగుప్తుఁ డట్లు వచింప నా సహాసాత్కుఁ డాద్విజుని పీఱిఁంచి, "భూలోకమున నెంతఁజేసితివో యట్టిదాని నిట ననుభవింపక తీఱదు. చేసినకర్మము దీసివేయ నజుఁడు నేరఁడు గదా! బాపఁడా! ప్రాప్తవ్యం బనుభవనీయంబుకాదా! ఇట్టని తెలియుట కొక యితిహాసముగలదు. తెలిపెదను వినుము.

భూమండలమునం దుజ్జయనీ నగరమునఁ గళావతి యను సౌందర్యవతి కలదు. ఆపెగేహమున కొకయోగీశ్వరుండు వెడలి 'భిక్షాం దేహి!' యనవు డాపదాక్షీ మాటాడక యాతనిరూపాతిశయమున కత్యద్భుతరసనిమగ్న యయి నిలువఁబడియుండ నాతఁ డాయజ్ఞాక్షీతోడ, 'సాధ్వీమణీ! నే నీగృహమున కేతెంచి యెంత తడవయ్యె? ఇంతదనుక నశన మిడక యన్యచింతలు దగునే? నా కన్నమిముట కిష్టము లేదేని బొమ్మన్న వేఱొండు గృహమునకుఁ బోనా? బ్రాహ్మణోత్తములవిభావములు నీ వెఱుఁగవు కాఁబోలు! ఒక్క భూసురుఁడుగాదె ముల్లోకపాలుఁ డగు నాదివిష్ణుఁబొమ్మ వగులునట్లు దన్నినది? ఒక్కపాఱుఁడెకదా సప్తనముదోషకముల కరపుటమునఁ గొని యాచమించినది? అఱికాల భగవానుం గనఁబఱచిన మేటి బాపఁడేకదా? బ్రహ్మ విష్ణు మహేశ్వరులఁ బసికూనలుగ నొనర్చినది బ్రాహ్మణోత్తముని కమండలూదకముగాదే?' యని కోపావేశమునఁ బలుకు నామునిపుంగవుం గని యామచ్చెకంటి వెఱఁగంది లోని కేగి యొక్క మట్టిముద్దను దెచ్చి యాతనిభిక్షాపాత్రయం దిడ నతఁ డది చూచుకొనకయె యెటకో వెడలెను.

కొంతకాలమున కా లేమ మృతినొంద మఱ్ఱింకరు లాపెపార్థివములఁ గొనివచ్చి, మట్టిముద్ద లాపె కాహారముగ నిడుచుండ నానరసిజాక్షి వాని భక్షింపనేరక నాపాలి కేతెంచి మొఱలువెట్ట నే జిత్రగుప్తుచేఁ గవిలయ విప్పించి చూడ నం దాలలనామణి యోగి కిడిన మట్టిముద్దయం దొక యవగింజ

మాతల్రి మున్నట్లు కనపడఁ దాఁ జేసినకర్మమును దనవండిసి కూఁడును దా సనభవింపక తప్పనికతన పెక్కుదినములు మట్టిని యొకటి రెండు రోజులు యనపిండిని భక్షింపఁబాలక వగచుచున్న, యాపెపయి నేఁ గరుణించి 'భూలోకమున జన్మించి సుకృత మార్జించి యీ దుష్కృతకర్మమును నాశ మొనర్చున' దని వచించితి.

ఆమె యవంతీనగరమున 'చంపక' యన నామధేయ ముతో నొక బ్రాహ్మణగృహమునఁ బుట్టి స్వకులాచార పరికారి మొక విప్రుఁ బరిణయమాడి, పుట్టినింట వసించు చుండ, నొకయోగిపుంగవుఁ డామెను బరి భిక్షు మడుగ, నాపె చీకాకువడుచు వెడలుచుండ, నాతఁ 'డో మదిరాక్షీ! నీ కింత గర్వమేల? తొల్లిటిజన్మమున ఘోరపాపమొసరించి తద్దుష్కృతఫలితముగ లభించిన మట్టిఁ దినితొల్లక దేవ నాథుం బ్రార్థించి, పాపము వాపికొందు వని యిటఁ బుట్టితి, వింకనైన జ్ఞాన మేల పొంద' వని వచించి వెడవెడఁ బోవుతఱి, నా యోపామణి త్వరత్వరగా నడఁచి యతనిపదములఁబట్టి 'స్వామీ! యతిచంద్రమా! నా పాప మెట్లు బోవునో యానతీయరే' యనవు డతఁడు కరుణాళుండయి, 'యంగనా మణీ! నీవు జారకాంతరీతి శృంగార ముట్టిపడుచుండ, నెల్ల దోషములఁ గుమ్మరుచుండుము. అట్టితఱి పరమదుర్మార్గులు నీ సౌందర్యాతిశయమున కచ్చెరువంది పలురీతుల నినుఁ దూలనాడుచుండుదురు. అందువలన నీ పాపమంతయు విచ్ఛిత్తి యగును. వారిని నీవు మఱలఁ దిట్టకుము. అ ట్లొనర్చుట

వలన సుకృతము నార్జింపఁగలవు. నీ సుకృతమెల్లయుఁ దీఱు. పోయిర'మ్మని నీతిగఱుప, నా సతీమణి యీ యతిసత్తముఁడు సెప్పిన చొప్పున నూహూకుఁ దిరుఁగుచుండ నెంద తెంకతో యీ యబ్జాననసౌందర్యవిలాసముల కోటువడి, నోటికివచ్చినట్లుల్లఁ దూలనాడుచుండ, నాసతీతిలక భావం తయుఁ గినుకఁబూనక, పోయిపోయి యొక మాఁదిగపల్లెకడ విహరించుచుండెను.

ఒకనాఁడు దండకారణ్యమునఁ దనసతితోడఁ దపమాచ రించుచున్న యొకమునికడకు మలినవస్త్రుఁడయి యేతెం చిన యోగిశ్రేష్ఠున కాతనిభార్య బువ్వ నిడఁబోవ సతీ డా మలినాంగుఁడగు యోగికి శ్రేష్ఠ్యమిడవల దని వారింప, నా యతిలకుఁ డుగ్రుఁడై "మీరుచండాలురు గం"డనిశపియించె. అంత భయవిహ్వలులై వార లాతనిపాదరేణువులు సోక సాగిలి మ్రొక్కి, తమశాపవిమోచనమార్గముఁ జూపుఁ డని వేడఁ, గరుణించి, మీర లొక్కపతివ్రతాతిలకముం గని యా యమసుగుణముల వర్ణించుచుండుతఱి మీనిజరూపములఁ బొందఁగల్గుటయేకాక యీపెకు పాపనిష్పత్తి యునగునని ముసిన త్తము డనుగ్రహించె. అట్లే యా చండాలదంపతు లొక నాఁ డీ చంపకం గని పొగడుట దటస్థింప వారిచండాలత్వంబు బోయె. వారలవలనఁదనచరిత్ర మెఱిఁగి తనపాపముగూడ వీడు టచే మగిడి యీ నాకలోకమున కేతెంచి యీచంపక సుఖం బుండె. కనుక నో భూసురా! ఈవును బుద్ధిమంతుఁడవై తేని మర్త్యలోకమున కేఁగి సుకృత మార్జించి రమ్మని దీవేం

దుర్గాదేవి కరుణాపరిపూర్ణుడయి వచింప, నాద్విజుడు కళింగ దేశమున విష్ణుభొట్లను నామమున బునర్జన్మము నొంది సకలసద్గుణగరిష్ఠుఁడయి రూపలావణ్యవతి యగు కన్నెం బరిణయమాడి పెక్కుజన్నముల నగ్నిసురులఁ బూజించి సహధర్మచారిణి యగు గృహిణితోడఁ గాలముగడఁపి మఱల నింద్రలోకమున కేగి సుఖం బుండెను.

కం. కావున గృహికి నవశ్యము
సూవె యతిథిపూజ యట్టి సుకృతక్రియకుం
దావలము భార్య యది స
ద్భావసరణి మెలఁగకున్నఁ దప్పు నఖలమున్.

ఓకలార్థీ! దీనంగల నీతి పరిగృహస్థునకును నతిథిపూజ ముఖ్యధర్మ మనియుఁ దదాచరణము కులసతిపాత్రునంగాని సిద్ధింపనేర దనియు మన మెఱింగితిమి. దాననే యార్యులు "గృహిణీ గృహ ముచ్యతే" యని నుడివెదరు.

II

పతివ్రతామాహాత్మ్యము.

శ్రీమన్మధ్యమలోకపురీమతల్లి యగు రత్నపురమునందలి బ్రాహ్మణోత్తములు యజన యాజన అధ్యయన అధ్యాపన దాన ప్రతిగ్రహంబులఁ జేయుచు వేదపఠనమున వార్ధక్యమునఁ జపలుఁ డయియున్న బ్రహ్మనుగూడ ధిక్కరించు చుండిరి; క్షత్రియులు వీరధర్మము మెఱయ నెల్లపరి పంథిరాజచూడామణులఁ దమకరివాలముల కెరఁజేయుచుఁ గార్తవీర్యార్జున పరశురామాదులనేని నావలకుఁ దోర్బిసరా జనఁగల భుజాశక్తిగలిగి చక్కఁగ భూపాలన మొనర్చుచుండిరి. వైశ్యులితరదేశములందు నవరత్నముల బేరమాడుచుఁ గుబేరుఁ జీరికిఁగొనకుండిరి. శూద్రులుగ్రిమగు చట్టుల నయితము భుజబలమున బగులదొబ్బి తొమ్మిది పైరులఁ ఒండించుచుండిరి. అనగరమునంగల ప్రతిభూజమును గల్ప వృక్షముమాడ్కి సర్వవిధముల నుపయుక్తమై వెలయు చుండెను.

మఱియు మరరా జెక్కి తిరిగెడు నైరావతమకులవు మాతంగములతోడను, నరుణురథమునకుఁ గట్టిన వాజులనం తతిగుట్టములతోడను, వెన్నుం డధిష్ఠించు దివ్యరథజాతి యరదములతోడను, దిగ్విజయైకవల్లభుని బలమువంటి కాల్బలముతోడను, బవిత్రములయి నేతోత్సవము గలుగఁ

జేయు కామధేనువుంబోలిన గోసముదాయముతోడను, బృహస్పతివంటి పండితోత్తములతోడను, సనన్యసామాన్యంబయి వెలయు నారత్నపురమును ముఖ్యపట్టణముగఁ జేసికొని మాళవదేశమును నందనుఁడను ప్రౌఢవిక్రమము మెఱయఁ బరిపాలించుచుండు.

రాకుమారుఁడు రత్నమండనుఁడు సుగుణపుంజమై యెల్లవిద్దెలమేటియయి ధనర్విద్యావిశారదుఁడయి యొప్పువాఁడొక్కనాఁడు తన మిత్రరత్న మగు నింద్రదత్తుం దీసికొని వేఁటాడ సరణ్యమున కేగి పెక్కు దుష్టమృగములఁ జంపి చెండాడి నలుదిశలు దిరుగుచు వివిధకుసుమపరిమళభారమును వహించిన కమ్మతెమ్మెరల ననుభవించుచుండెను. తరువులనుండి రాలిన పుష్పములఁ జూచుచు, మధురరవము లాని మత్తిల్లి మధుకరములుచేయు ఝుంకారములును మయూరనినాదములును శ్రోత్రపరసాయనముగా వారిరువురు వినుచుండిరి. మధురిపతము లొనర్చుచున్న వివిధశకుంతసంతానము వారల నానందపరవశులఁ జేయుచుండెను. అక్కడ కొందఱు జటాధరులు, కొందఱు పర్ణాశనులు, కొంద ఱూర్ధ్వబాహులు నై తప మొనర్చుచుండిరి.

ఆ వసము సుందరతరుబృందములతో నిండియుండి మునులకు వాసయోగ్యముగ నుండెను. నేలయంతయుఁ బచ్చికతోఁ గప్పఁబడి రత్నకంబళము పఱచిన ట్లొప్పుచుండెను. కోయిలలు మృదుమధురగానములు సేయుచుండెను. పువ్వులగుత్తులతో నిండియున్న వల్లు లల్లిబిల్లిగ నల్లుకొన్న

నికుంజపుంజములు నేత్రముల కానంద మొనర్చుచుండెను. ఎల్లనృతుములు ఫలపుష్పారముచే శిరములు వంచి మార్గస్థుల కుద్యాభ్భను వాపుచుండెను. నెత్తావి గుబులుకొనఁగా నారత్న మండనునిమిత్తమే బూలురాలెను. చిత్రవిచిత్రవర్ణములు గల పటములఁ బరికించినపు డా వనమేల్ల నిందచాపము లతో నింపఁబడి యున్నట్లు రాజనందనునిదృష్టికి భ్రమకలుగు చుండెను. కొంతదూరమున కిచకిచలాడుచు శాఖామృగము లొకకొమ్మపయినుండి వేఱొండుదానిమీఁదికి గంతులువేయు చుండుట లోచనగోచరము లగుచుండెను. ఆప్రైన నిశ్శబ్దముగఁ బ్రసహించునేఱును దానిగట్టులనున్న పచ్చికమేయుచున్న సుందరవిశాలచంచలలోచనములుగలలేళ్లును నాలేళ్లనుబట్ట చెలికత్తెల పిండుతో విహరించుచున్న రత్నప్రభాభాసమాన మగు మేనికాంతులుగల యొక రాజకుమారుం గని భూమి కే తెంచిన సాక్షాల్లక్ష్మియో, యరణ్యమున విహరింపఁదలఁపు పుట్టి మారురూపమును దాల్చిన రతీదేవియో యని దానిరూప లావణ్యసంపదల కత్యాశ్చర్యపడుచు నయ్యది యవివాహితగా నిశ్చయించి దాని పాణిగ్రహణ మెట్లు లభించువా యని రత్న మండనుఁడు తలపోయుచు నిశ్చేష్టితుఁ డయ్యెను.

పుష్పగంధియుఁ గొలఁదిదూరమునఁ దళతళ మెరయు చున్న రత్నమండనుం గని భూలోకమును బరీక్షసేయ నవతరిం చిన శచీనాథుఁడో రతీదేవుఁడో యని డెందమున దలంచుచు వానిఁ బరిణయమాడి కాలముగడపని జన్మమేల యని యెం చుచు నావార్తను జెలులకుఁ జెప్పవెఱచుచు లోలోనఁ జిం

తించుచు తెప్ప లల్లార్చుచు మనోజాతశరబాధితయై సాలి భూమిపయి వాలెను.

పుష్పగంధిచెలికత్తియలతో మేటియగు మాలిని యూరాకుమాత్రె పచ్చవిల్తునచ్చపువిరితూపులచే నొచ్చియుంటఁ గాంచి, రా జావార్త విన్నఁ దన్నఁ గరంబు దండించు నని మనఁబునఁ దలంచి, తక్కుఁగల చెలులఁ బేరుపేరునఁ బిలిచి 'చెలులారా! మన ముదయమున నీవనమున కేతెంచి యింత పొద్దెక్కుదనుక గృహమున కేగకుండ నుండరాదు. మన తోడు మనల మన్నింపఁడు. మఱియు నీకోమలాంగి యొవ్వనిపయిననో మనఁబు నిల్పి యున్నట్లు గనుపడుచున్నది. రాకున్న నింతదనుక శృంగారముగ విహరించినదాని కీమనో తాపమేల కలిగె! ఇఁకముం దిట మన ముండిన బెట్టుచెడి రట్టు గలుగు. రండురండు పెడలుద' మని చెప్పుచుఁ బుష్ప గంధిశరీరముసిండఁ బుష్పములను దీఁగెల నుంచి సలుపురేసి చొప్పున మోసికొనుచుఁ బురమును బ్రవేశింపఁబోవుచుండిరి.

ఇంద్రదత్తుఁడు సెలయేటిలో నీరు దాగివి యటగల చిత్రములఁ గాంచుచు మెల్లనవచ్చి తనమిత్రుఁడగు రత్నమండనుఁడు మూర్ఛపోయియుంటకుఁ గారణ మాదయఁజాలక పరిపరివిధముల వితర్కించుచుఁ జివర కతఁడు మదనశిలలఁ గాలిచున్న వానిఁగఁ దలపోసి 'మిత్రమా! రత్నమండనా! ఉత్తమవంశసంజాతుఁడవయి చతుస్సముద్ర వేలావలయితం బగు భూమండలమునకుఁ గర్తవై యొక్కకన్యకై యిట్లు డెందము నీరుగాఁజేయఁదగునే? ఎంతేనిమంది కన్నియలులేరు?

నీవు కోరినచో స్వర్లోకముననున్న రంభాయమార్వశులఁ దేనా? నాగలోకమునంగల ఫణిరాజుబిడ్డంగోరిన నొక్కనిముషమునఁ దెచ్చిపెట్టనే? హీనునిపగిదిఁ గరంబు జింతఁగొనకు లెమ్మని ధైర్యోక్తులు వలుకుచున్న యింద్రదత్తు నారాకుమారుఁడు కన్నెత్తిచూచి నెమ్మదిగ, 'మిత్రరత్నమా! నీవు జలపానార్థము వెళ్లినపుడొకయిందీవరాక్షిం గంటి. అపద్మాక్షీనూపు వర్ణింపనేర. ఫణిరాజును దెలుపఁజాలఁడు. ఇంద్రదత్తా! నే నేమని చెప్పుదు దానిరూపమహిమ! దానిపాదములును హస్తములును లేమావిచిగుళ్ళవలె మృదువులయి మనోహరముగ నున్నవి. ఆలేమశరీరసౌకుమార్యము పదియార్వన్నెపసిండిని ధిక్కరించుచున్నది. అపూర్ణబోఁడివదనము షోడశకళలతో నిండియున్న పున్నమచందురిఁ దిరస్కరించి వైచుచున్నది. అపడఁతినేత్రములు విశాలములయి పద్మపురేకులఁ దీసివైచుచుఁ దళతళఁ గొన్మెఱుంగుదీవెవలె మెఱయుచున్నవి. అపాటలగంధి వదనము దరహసితమై యధరము కావిరంగున వెలయుచున్నది. అన్నా! దానియొయ్యారపు నడకలు దానినేత్రి రుచులును దానిముద్దులమాటలు నే నేమని చెప్పఁగల' నని కన్నీరొలికించుచు నేల కొరిగెను.

ఇంద్రదత్తుఁడు రత్నమండనుని లేవదీసి కూర్చుండఁ బెట్టి వానివలన నాకన్నియలేగినజాడల నెఱింగి త్వరితముగ నాపుష్పగంధిని నెచ్చెలింపిండు తోడ్కొని పెడలిన ప్రదేశము నకుఁబోయి యొక విశాలవృక్షమునీడఁ బరుండఁబెట్టి యుత్తరీ

యములతో నేదదీఱునట్లు విసరుచున్న వారిం గని సంతోషాయత్తచిత్తుఁడయి యిట్లని సంభాషించు.—

'కొమ్మలారా! మీరేల యిట వసించి యున్నారలు?'

'రాకుమారా! మాతేనికూఁతురు పుష్పగంధి డస్సి యుండ నాయమ కుపచారములు సేయుచున్నారము.'

'పద్మమిత్రుఁడుగ్రుఁడుగలేఁడో! ఇంత పొద్దుకే తడబడినదా?'

'రాజపుత్రా! నేటియుదయము మారాజనందిని పుష్పగంధియు మేమును గృహము వీడి వరిసరారామభూములఁ గ్రుమ్మరుచుంటిమి. అట్టితఱి నెవ్వరో నవమన్మథాకారుండొ నేత్రములకుఁబొడకనట్లునటఁ. వానిరూపమున కీమెచిక్కువడి తపించుట మేముగాంచి కన్యాత్వమునకు భంగము వాటిల్లునని తలచి. ..'

'తర్వాత నేమి జరిఁగినది?'

'తీసికొనివచ్చి యిటఁబరుండఁబెట్టి, యెన్నెన్నియో రీతుల మనస్సు మార్పఫలయు నని ప్రయత్నములు సేయుచున్నాము, కాని... ...'

'సంపూర్ణముగఁ జెప్పకున్న మాకెట్లు తెలియు? ముద్దముద్దకుఁ గొత్తరుచులా?'

'మారాజనందిని వానిం దనయెందమున నిలిపి వానికయి వరితపించుచున్నది.'

అప్పు డింద్రదత్తుఁ డిట్లఁ దానాలసింపఁదగదనియెంచి,

'చెలులారా! వినుఁడు. మీపుష్పగంధి యేయువకుని కొఱకు పరితపించుచున్నదో యారత్నమండనుఁ డక్కడ మీ పద్మాక్షీకయి పెక్కు తెఱఁగుల విరహాబాధ కొందు చున్నాఁడు. నేనాతని ప్రియమిత్రుఁడ. న న్నిందర్దిన త్తందురు.'

'అన్నా! రత్నమండనుఁడా యాతఁడు? నిజముగా మాకన్నియను వరించెఁగా? నీపలుకులు నిక్కములేకదా! మాదుఃఖమును వారింపఁగాదుగా నీవిటు లనుట?'

'అంగనలారా! మీతో నబద్ధములాడునంతపని నా కేల? నా మిత్రుఁడీ యోషామణికై పోయినమ్మనుటచే నే నిటు లేతెంచితి.'

'బాబూ! ఆతఁ డేకొలమువాఁడు?'

'రాకొమరుఁడు.'

'బాబూ! ఆ రాకుమారుఁ డేదేశము బాలించెడి రాజు కొడుకో!'

'లేమలారా! ఆతఁ డత్యధికవిభవాభిరామంబగు రత్న పురమును ముఖ్యపట్టనముగఁ జేసికొని మాళవదేవమును బాలింపుచుండు మేటిపరాక్రముఁడగు 'నందను' నకును సుగుణ వతియగు 'నంబిక'కును బట్టిన రాజిచూడామణియగు రత్న మండనుఁడు.'

'అట్టులనా!'

'అమ్మా! యీపె రాజనందిని యంటవే ! ఏరాజు కుమారితె సవిస్తారము లెఱుంగవచ్చునా''

'రాజమిత్రా! ఎఱుఁగరాకేమి. ఆవృత్తాంత మాలింపుము. అవక్రిమగు విక్రిమమున మేవాడరాజ్యమును పాలించు 'సంపాతి' నృపాలునకును 'జంక్రిరేఖ'కును నుద్భవించిన సుగుణపుంజ మీపుష్పగంధి'

'మంచిది. అనుకూలమగు దాంపత్యమేకదా ?'

అని యింద్రదత్తుఁడు పుష్పగంధిచరిత్రమును జక్కఁగ నెఱిఁగి, తనమిత్రునికోర్కిఁ దీర్పవచ్చు ననెడి కొండంత యాశతో, నెప్పు డింద్రదత్తుఁ జేతెంచునా ? ఎప్పు డాకన్నియను జేపట్టుదునా ' యని యువ్విళ్ళూరుచున్న రత్నమండనునిఁ ద్వరితగతిఁ జని కలిసికొని మృదుమధురశ్లేలితోఁ దాఁ బుష్పగంధి నెచ్చెలిపిండుతో ఁముచ్చటించుటను గూర్చియు నాయమగాఢానురాగమును గూర్చియుఁ దా వారలతోఁజెప్పిన దానిని, నామూలాగ్రముగ వచించి యిట్లనిదె.

ఆ॥ "మరలఁ బనిచి, రేను నడుఁగుదెంచితి, నింకఁ
జింతఁ దక్కి యూలతాంతగంధి
నఖిలబంధుచయము ననుమతింపఁగఁ బెండ్లి
యగుదుగాక వేడ్క లగ్గలింప."

పుష్పగంధి నిజగృహమునకు వెడలినది మొదలు 'సతత మారత్నండనుని స్వరూపమును స్మరించుచుఁ జెలులతో నాటలనాడదు. పాటలఁబాడదు. వేళకుఁ గుడువదు.

పానీయములు గొనదు. పంజరములలోని రామచిలుకలు రొదసేయుచున్నను గన్నెత్తి చూడదు. కోయిలల గానము నకుఁ గర్ణము లొగ్గదు. మధురములగు ఫలములఁ దరికిఁ రానీదు. తల్లిదండ్రులకుఁ దన యెందము విప్పి చెప్పదు. చక్కని నిద్రలేదు. నెఱులు ముడుచుట నెఱుగదు. సొమ్ములఁ సింగారింపదు. ఇట్లున్న చంచలాక్షి యవస్థ లొక్కనాఁడు మాలిని రాజునకుఁ దెలుప నా రాజశ్రేష్ఠుఁడు పుష్పగంధిని రాఁ బిలిచి నిజాంకమునఁ గూర్చుండఁబెట్టుకొని 'తనయా! షోడశకళాపరిపూర్ణుఁడగు చంద్రునికైన వంకగలదుగాని నీ యాననమునఁ గానమే? అట్టి పద్మాననకు నీ కిట్టి చింత యేల? సమస్తభాగ్యభోగ్యములఁ దులఁదూఁగు మహా రాజునకుఁ గూరిమిఁ గూర్చు కొమరిత కీ మనోవేదనయేడ? 'బిడ్డా! నేను సంతోషములేక పరమేశ్వరింగూర్చి పెక్కేఁడులు ఘోరతప మొనరింప నంబిక నాకుఁ బ్రత్యక్షమై నిన్నుఁ బ్రసాదించె. నీ జన్మనక్షత్రమును కులగురువులుసూడ నీవు పరిణయమాడిన నెలలోపల నీదుభర్తమడియు ననివచించిరి. ఆకారణమున నీకేను బరిణయము నేయఁదలఁపక కాలముఁబుచ్చుచుంటి'నని చెప్పిన జనకునిపలుకు లాకన్నియకుఁ జెవులకు ములుకులుగఁ దోఁపఁ గొంతతడ వూరకుండి వినయముమీఱ సంపాతినృపాలునితోఁ గుమరితె యిట్లనెను. 'జనకా! ప్రపంచమునఁబుట్టి యుత్తమపురుషుఁ జేపట్టిగదా సంసార మనెడుదానిఁ బొందుట. నతికిఁ బతిలేని బ్రదుకేల? నన్నుఁ బరిణయమాడఁగనే యా పురుషుఁడు చచ్చిన నేనాపురుష

సింహమును విడువఁజాల మనోవాక్కాయకర్మములచేత నే నా యువకుఁ గోరితి, నింక నా మనసు మాఱదు. త్రికరణములలో మనస్సు దొడ్డది. అట్టి మనస్సునఁ గోరఁబడ్డవాని విడువ నొల్ల. శీఘ్రగతి న న్నా రత్నమండనున కిచ్చి పరిణయమొనర్పుము. కాదేని యనువులఁ బాసెద' నని గట్టిగఁ జెప్పెను.

అంత నారాజునకు కొమరితెమాట కెదురాడుటకుఁ దోఁచినది కాదు. లేక లేక కలిగిన కుమారికి ముం దెన్నఁడో ముప్పురాఁగల దని ముద్దుగులుకుసొందర్యముఁ గోల్పో మ్మని చెప్ప నేవాఁడు సాహసించు? ఆభూకాంతుఁడు తనడెందమున 'దైవమా! ఎన్నెన్నియో వ్రతము లాచరింపఁ బ్రత్యక్షమై సంతానము నిచ్చితివి. నే నేమి దోసమొసర్చితి నని నా కీ కన్నియ నిచ్చితివి. పోనీ దానికిని సంతోషించి కాలము గడఁపకుండ నల్లున కర్థాయుష్య మేల? దురదృష్టునిగాఁ జేయఁదెంచికాదె నీవిట్లొనర్చుట? నాయొసర్చిన యకార్యము లెయ్యవి? అతిథుల గారవింపనా? అహింసఁ బలంపనా? ముచ్చిచ్చుల దండింపనా? పండితులఁ బోషింపనా? ప్రజల బిడ్డలవలెఁ జూడనా? అనపరాధులఁ గోపించితినా? మఱి యిఁక నెందు నాతప్పు? నేవకులనయితము ప్రాణబంధువులవలెఁ బరిగణింతునే! నా కీగతియేల? అన్నా! ఈకన్నియ సుకుమారాకారముంగన్న గుండెకుఁ గూడువట్టదు. కంటికి నిదురవట్టదు. పోనీ మూర్ఖత్వమున నొక్కరాజపుత్రున కొనంగి పరిణయమొనర్తునందునా గురుఁ డింతకుమున్నె భవిష్యదర్థము నెఱిఁగించెఁ. చేతులార నీపదార్థికి వివాహము

నేసి వైధవ్యమును గొని తెచ్చుటకు మనసొప్పదు. కన్నియగ నుంచుటకా నాబిడ్డ సమ్మతింపదు. దైవమా! ఇంక నే నొ నర్పఁ దగినది తెలియరాకున్నదికదా!' యని తలపోయు చుండెను.

అట రత్నమండనుఁ డశేషమును మాని యెల్లపొద్దులు 'పుష్పగంధీ! పుష్పగంధీ!!' యని తలంచుచుండు. రాజ్య పరిపాలనఁ జూడఁడు. తండ్రికి తనసందేహము విన్నవింపఁడు. ఇందుడత్తు సనవరతము తనమోముల నిలిపికొని పెక్కు తెఱఁగుల నారమణీమణిసౌందర్యాతిశయములఁ జెప్పించుకొనుచుఁ గనలోఁ దా నా పద్మగంధిని గలిసికొన్నట్లును నాయమతో సరససల్లాపము లాడుచున్నట్లును దలంచుచుండు. మాటి మాటికి 'మిత్రమా! ఇందుడత్తా! అలనాఁ డా వనమునఁ గాన వచ్చినపద్మగంధిని దెచ్చి పరిణయ మొనర్చెద నంటివే య దెన్నఁడోగదా! ఇంక నే నీమదనజ్వాలల భరింపఁజాల' ననుచుండు.

ఇందుడత్తుఁడు రత్నమండనుని విరహవేదనను జూడఁ జాలక నందనమహారాజున కావార్త నేకాంతముగఁ జెప్ప నాభూవల్లభుఁడు నిజనందనుం బిలిచి, 'కుమారా! రత్నమం డనా! సమస్తమహీచక్రము నేకచ్ఛత్రాధిపత్యమునఁ బాలనమొనర్చు నాకుఁ బుత్రుఁడ వగు నీకిట్టిచింత తగునే? బిడ్డా! నీవుకోరినదాని స్వర్లోకమునండియైన దెమ్మన్న నుత్తర క్షణంబున దెచ్చియియ్యనా? అట్టియెడ నింక భూలోకమున మన కడ్డే? ఇట్టి దిగులు బూనఁనేల? ఇదె చూడుము. చతురంగ

బలసమేతముగ మేవాడదేశాధీశుఁ బరిమార్చి వానికూతుం దెచ్చి నీకుఁ బరిణయము సేసెద' నని ధైర్యమున ధీరోక్తులు వలుకుచు బలముల నాయత్తపఱిపించుచుండ కులగురువును జ్యోతిశ్శాస్త్రపారంగతుఁడును సకలసద్గుణఖనియు నగు చందర్శర్మ యను బ్రాహ్మణోత్తముఁడు నందనునితో, 'రాజకులతిలకా! మేవాడాధీశుపయి సర్వబలములతోడ విడియుట కతఁడు తమకోర్కి కడ్డుసెప్పు ననియా? మున్నందుగ దాడి వెడలఁబాడియగునే? సామదానభేదదండోపాయము లని చెప్పవినమా? మనపిల్లవానిరూపము నొకపటమునఁ జిత్రింపించి మేవాడదేశాధిపతికడ కంపుఁడు. ఆచ్రేఁడును దనకన్నియ స్వరూపముగలదాని మనకంపు ననివచింపనారాజు నట్లచేసెను.

కన్నియచే వరింపఁబడినరత్నమండనుఁ డేరూపువాఁడా యని తలపోయుచున్న సంపాతిన్యపాలుకడకు నందనమహారాజుచే నంపఁబడిన బ్రాహ్మణోత్తము లాధరావల్లభునిచేఁ జిక్కఁగ బహూకరింపఁబడి, యాతనితో నందనుఁడు సెప్పమున్న యర్థమునంతయుఁ జెప్పి, రత్నమండనుని చిత్రఫలకము నీయ, నామేవాడదేశాధీశుఁడు వానిరూపసౌందర్యముల కమితనంతోషము నొందుచు గురువులచేత లగ్నము పెట్టింప మనసురాక తనకూతు చిత్రఫలకము నాభూసురుల కిచ్చి తొల్లి తనకన్నియపుట్టినపుడుగల దుష్టగ్రహసంపుటింగూర్చి వచించెను.

పుష్పగంధిచిత్రఫలకమును దెచ్చి భూసురోత్తములు నందనమహారాజున కిచ్చి పుష్పగంధిం బరిణయమాడెడు పురు

మూడు నెలరోజులలోపల మడియుటంగోర్చి [illegible]
అంత నందనుఁ డాచిత్తరువును నేలకుఁ గొట్టి 'సఖ్మ మందనా!
ఇంకెక్కడి వివాహము! వింటివిగదా పుష్పగంధి [illegible]
బ్రాహ్మణులుసెప్ప. అన్నా! ఇఁక నీవూవ్వుఁబోఁడివయింగల
మోహాలతలు గోసివైవుము. ప్రపంచమున నెందఱు కన్నియ
లులేరు? దీనిందప్ప మఱి దేనినైనఁ దెచ్చి వరిణయమొనర్చెద.
భగవదనుగ్రహమునలన గలిగిన సకలసద్గుణములమేటివగు
ని న్నీరాకాసికిఁ గట్టిపెట్ట నేల? దానిచరిత్ర మిన్నంతనే నా
గుండియ లవియుచున్నవి. ఉత్తమవంశజాతుఁడ పగు ని న్నీ
యువతి పొట్టన బెట్టకుండఁ బాప మా సంపాతి యథార్థవాది
గనుక తెలియుపఱచినాఁడు. వత్సా! నా కులదీపకా!! ఆకన్ని
యనగోరకు'మని హితవుగఱప, రాకుమారుఁడు జనకునితో
'జనకా! ఏది చెప్పినను విందుఁగాని దాని వీడుటకు నా మన
సొప్పుకున్నది. ఎట్టి వింతగ నున్నది బ్రాహ్మణులరాయ
బారము! పరిణయమాడిన మాసములోపల వఱఁడు మడియు
ననియా? అయిన మడియని దెవరు? "జాతస్య మరణం ధ్రువ"
మ్మని యెఱుఁగరు కాఁబోలు! పురుషుఁడుగాని స్త్రీగాని బ్రతి
కిన కొలఁదికాలములో ననోన్యప్రేమానురాగము లుండ
వలదా? త్రికరణశుద్ధిగ నే నా కన్యను వరించితి. నా ప్రాణ
ములనైనఁ గోల్పోయెదగాని దాని వీడనొల్ల' నని మన్మథో
ద్రేకమున గట్టిగఁ బలుక పాప మా నందనమహారాజేమియు
వచింపనేరక కన్నీ రొలికించుచు [illegible]
నుఁడువిప్రారాధనతత్పరుఁడని చక్రగ్రహణోద్యోగుఁడు గావ

నందనభూపాలునన్నిధి కేగి, 'రాజకులభూషణా ! ఇది నీకుఁ దగునే' గట్టిగఁ బరిణయమాడి వెంచినసీకొమరు వారించుట తగదు. అతఁడు విప్రుల వెంతో గారవించు చుండు. వారల యాశీర్వాదఫలితమునే నతఁడు మృత్యుశిర మును దన్ని చక్కనికాఁపురము సేయఁగలఁడు. విప్రాశీర్వచ నమున వెందవెందఱు మహామృత్యువాతనుండి బయలు వడరు' తొల్లి నేపాళదేశమును బాలించు భద్రకుఁ డను భూఁ డొక్కనాఁడు పరిసరారణ్యమునకు వేఁటాడువేడుకఁ జని దుష్టమృగముల ఖండించి యొక్కమట్టిక్రిందికి విశ్రమింపంజన దానిశాఖపయినున్న కాలజ్ఞుఁడనుపక్షి దానినతితో 'వింటివా! నేఁ బీయరణ్యమునఁ బూర్ణగోయుట కేతెంచెదు కాఁపువాఁ డొక్కఁడు సర్వదష్టుఁడగుఁగదా' యనెను. భద్రకుఁ డా పులుగులవాక్యసరణిని గనిపెట్ట వెంచి కాఁపున్ని నిరీక్షించు చుండ నొక్కపొడవగు మానిసి శిరమున గడ్డిమోపును ధరించి చేతదుడ్డుకట్టను బూని గృహోన్ముఖుఁడై చనుచుండెను. అధరాధిపుఁ డాకాలజ్ఞువైపుఁజూపు నిలిపి.'ఓయీ' శకున పక్షీ ! నీ వింతకుముం దేమేమో నీపడతికిఁ దెలుపుచుంటి, వది యేమయ్యో' కాఁపువాఁ డల్లదె మోపును ధరించి వచ్చు చున్నాఁ, డతనికిఁ గాలునిదూతలు వెఱచిరా ? చంపవచ్చిన మృత్యువును ధిక్కరించెనా ? కాఁపులఁ జంపరా దని సర్వము పరువెత్తెనా ? లేక నీ వుల్లసమున కట్లు నీపతితో నంటివా ?' యని హేళనఁజేయ నాశకునపక్షి రైతువానిఁ దనకడకుఁ బిలిచి వానిచేతనున్న కక్కులలొడవలికి దందశూకపుతల

యంటియుంట రాజునకుఁ జూపి, 'యోకాఁపా! నీ వడవి కేఁగి నపు డేమి జరిఁగినదో తెలుపు'మనవుడు వాఁడు 'పతీ రాజమా! ఎద్దులఁ బొమిచుకొని వ్యవసాయముసేయు మాబోంట్ల కేమి తెలియు? నే నొండచెంతఁ గనవుఁగోయ వెళ్ళుమండ నెవ్వ రో యొక్క బ్రాహ్మణుఁడు నా కగపడ నే నాతనికి నమస్క రింప న న్నతఁ డేమియో దీవించె, నింతకన్న నొండు నే నెఱుఁగ'నని యాకాఁపువాఁడన నాకాలజ్ఞుఁడు భద్రకునకు సర్వముఁ దెలిపి విప్రాశీర్వచన ప్రభావమును బెక్కు తెఱఁగుల బోధించెను. కనుక నీపుత్రుఁడును విప్రాశీర్వచనమున దీర్ఘాయుష్మంతుఁ డవుననఁట కెట్టి సందియములేదు. మార్కండేయుఁడు చిరంజీవి యగుట బ్రాహ్మణాశీర్వాదఫలితమెగదా!

ఆ॥వె॥ అల మృకండుసుతున కల్పాయువని మున్న
వ్రాసె బ్రహ్మ, యతని వ్రాఁతలెల్లఁ
దెంపుచేసి విధ్రీవన నతఁ డిట్టి
బ్రదుకుబ్రదికె; వినవె పార్థివేంద్ర!

అని చెప్ప మాళవాధీశ్వరుఁడు వేఱుపాయము గానక మనస్సును గుదురుపఱఁచుకొని తనకుమారునకుఁ బుష్ప గంధిని పెండ్లిసేయ నెంచి శుభలేఖల వ్రాయించి నంపాతి మహారాజున కంపెను

మేవాడదేశాధీశ్వరుఁడు నందనునిచేఁ బంపఁబడిన శుభ లేఖం గని భవితవ్యమునకు వందురుచుఁ గన్నీరుఁగార్చు కుల గురుఁ డతని బాష్పధారఁ గని 'రాజా! ఇది సంతోషింపఁదగిన సమయముగాని దుఃఖింపఁదగినది కాదు. సమస్తము నెఱిఁ

గిన తమ భోం ట్లిట్లు ఖన్నులు గాఁ దగునే ? విధి కృతము నెవఁడు తప్పింపఁగలఁడు? పరిణయమాడిన పం డ్రెండు నెలలలోపల నత్యవంతుఁడు మడియు నని దేవమునిం నెప్పినను కుమార్తె మనోరథఁబుఁ దీర్పనెంచి యశ్వపతి మహారాజు సావిత్రి నిచ్చి పెండ్లిసేసి యశఃకాముఁడు కాఁడె ? మనము తలఁచినదే జరుగునా ? తా నొకటి తలఁచిన దైవ మొండు తలఁచు; నిందుల కొక తార్కాణము నాలింపుఁడు. సౌవీరదేశమును బాలించు సునందనఁ డను రాజున కసస్య సామాన్యగుణవతి యగు సుశీల యను కన్యారత్నముగల, దద్దానిం దనచెలియలిగొడుకున కిచ్చి పెండ్లిసేయవలయు ననియాతఁడును, తనయన్నవృత్తిన కియ్య నాతని భార్యయు నెంచి యిరువురును దమతమఁబంధువుల రావించిరి. బ్రహ్మ విష్ణు మాహేశ్వరు లాకసమున విమానారూఢులై పోవుచు, హైమవతీపతి భారతీపతిం జూచి 'హిరణ్యగర్భా ! సునంద నందనకు భర్త నేవానిగ నొనర్చితి, వని యడుగ నతఁ డా కన్నియ కొక పిచ్చుగుంటువాఁడు పతి కాఁగలఁ డనియు నద్దానిం బరీక్షింప నెంచితిరేని గరుత్మంతుఁడు తన పట్ట ములపయి నా పిచ్చుగుంటునుం గొంపోయి వార్ధి కావలనున్న కాననమున నుంచున ట్లనుజ్ఞ నిమ్మని లక్ష్మీపతిం బ్రార్థింప నతఁ డట్లొనర్ప నా పిచ్చుగుంటు నలుదిశలు బరికించి తా నశవమునకయి యనవరతము దిరుగుగృహములఁ గాంచఁ జాలక విభ్రాంతుఁ డగుచు "నాఱుబోసినవాఁడు సీరుఁ బోయ కుంటునా!" యని తలంచి శ్రీమన్నారాయణుంగూర్చి ప్రార్థింప,

నాతఁ డతనిబత్తికి హెచ్చుగమెచ్చి వైనతేయు నంప నతఁ డా పురంబునంగల ఘృతపాయసాపూపాది వివిధపదార్థము లుంగల బువ్వకావడి నొక్కఁడానిం దెచ్చిపెట్టి వెళ్ళిను. వాఁ డా పదార్థములఁ దిని నెంచుచుండఁ బసిఁడిమీనుగల యిందీ వరాక్షి యొక్కతె వెలువడి మురిపెమునఁ దలఁగ్రాలఁగ్రోసి మధురపదార్థముల నియ్య భక్షింపుచు వరుఁ డాయమచరి త్రమును విని బ్రహ్మదేవుని సృష్టి కత్యాశ్చర్య మందుచుండెను. అట సునందనుఁడును సతని భార్యయుఁ దమనుతను గాంచఁ జాలక దుఃఖించుచుండ వచ్చిన బంధువులెల్లఱు దమతమ పురముల కేఁగిరి. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మువ్వురును భూసురరూపముల ధరించి కాననమునన్నున్న యా దంపతుల కడ కేఁగి వారల పరస్పరానురాగములకుఁ గరంబు మెచ్చి తమతమరూపములు సూపి విష్ణుం డున్నతపదంబు నొసఁగె. బ్రహ్మదేవర మైదువతనంబు చాల యనుగ్రహించె. పార్వతీశుఁ డధికజ్ఞానము బ్రసాదించె. లక్ష్మీశుఁడు వారల నిద్దఱ గరుత్మంతుచే సోవీరనగరమునకుఁ బనప నాసుశీలయుఁ దన తల్లిదండ్రులకుఁ దాఁబోయి వచ్చిన తెఱఁగుం జెప్పి నాథుంజూప సునందనుఁ డపరిమితానందమున రాజ్యమునంతయు నాపిచ్చుగుంటున కిచ్చి సుఖం బుండె. కనుక దైవవిధి యనివార్యము. నందియ ముడిఁగి తమతనయ కుఁ బరిణయమొనర్పుఁ డాయమ తననద్గుణములచే నాథుఁబున ర్జీవితు నొనర్చుకొనునేమో? తొల్లి సావిత్రి యమునిబారి నుండి ప్రాణనాథుయసువులఁ దెచ్చి పుట్టినయింటిని మెట్టిన

యింటిని బవిత్రిత మొనర్పుదే!' యని చెప్పి నాసంపాతి తన హితుఁ రత్నమండనున కియ్యఁ గుతూహలియై యంగీకార మును దెలిపెను శుభలేఖల నందనమహారాజున కంపెను.

నందనుఁడు సమస్తమంత్రిసామంతభూసురపౌరజాన పదసహితుఁడయి సకలవాద్యనులు మాఱుమ్రోఁత లీను చుండ మేవాడదేశమున కేఁగి యొక్కశుభముహూర్తమునఁ దనకుమారునకుఁ బుష్పగంధిం బెండ్లి సేసెను. రత్నమండనుఁడు మణికలితకనకాసనాసీనుఁడయి యెల్లవిప్రుల చాంబూలాది వివిధసత్కారంబులఁ దృప్తిపఱచి యాశీర్వాదములఁ బడసి బంధువులిచ్చు జాంబూనదాంబరాభరణాదుల స్వీకరించి చక్కని భోజనము సేసి ప్రొద్దువుచ్చి యారాత్రియం చాలలనామణియుఁ దానును బరస్పరానురాగమునఁ జిత్తజకేళిం దేలిరి.

రత్నమండనుఁడు లబ్ధమనోరథుండయి సంపాతినృపాలు వలన సత్కృతుండై యపారవిభవంబున తన ముద్దులగుమ్మ యగు పుష్పగంధిం దీసికొని తన పట్టనమున కేతెంచి నందన మహారాజునకును నంబికకును బ్రణమిల్లి యథాసుఖవిహార ములఁ బ్రొద్దులు వుచ్చుచు నగ్నిసన్నిధిఁ బాణిగ్రహణవిధి లబ్ధయైన పుష్పగంధి నింటికడనుంచి తా నొకనాఁ డరణ్యము న కేగ వికృతాకారుం డగు బ్రహ్మరాక్షసుఁ డొకరుండు విశాలవృక్షమునఁ గూర్చుండి యెలుఁగెత్తి 'యో రాజనందనా! నీ వింక నెట కేఁగెదు? నేఁడు నీదు మేనిం జించి యాహారముగఁ జేసికొనియెద నిదె యిటు రమ్మని పలుక నానందరాకారుఁ

డత్యాశ్చర్యమున నాపిశితాశనుఁ జూచి డెందమున నిసుమం
తయు దీనత్వము నూనక తనకలనాఁడు పుష్పగంధినిఁ బరిణ
యమాడ నెంచెదుతఱి గురువులు సెప్పినదాని స్మరించి
బమ్మరక్కసువాతఁబడక తప్ప దని మనమునఁ దలంచి 'రాక్ష
సోత్తమా' నీవు చెప్పినట్లు చేసెదఁగాని నామొఱ నొక టా
లింప నెంతయుఁ బ్రార్థించెడ. నే నీయుదయమున నేరికిఁ జెప్ప
కుండ నీకాననమున కేతెంచితి. నే నింటికి వెడలనిచో ననుఁ
జూడక యొకనిమున్నమైనఁ గాలముగడఁపఁజాలని నాతలిదండ్రు
లెంతగుందురుకో కదా! నే భూమిమీఁదఁ బడ్డదాది చన్ని
చ్చిపెంచి పెద్దవానిగఁ జేసినదాది ననువిడిచి బ్రదుకునా? ఒ
కశకంచమున గుడిచి యొకమంచమునఁ బవ్వళించు మన్మితుల్కి
డెంద్రదత్తు నాకొఱకయి యెంత పరితపించుచుండునో! మనో
వాక్కాయములచేఁ గోరఁబడి యగ్నిసాక్షిగఁ బెండ్లియాడఁ
బడిన పద్మపత్రాయతేక్షణ పుష్పగంధి ననువిడచియుంట
కెంతవగచునో? దానవేశ్వరా! నాయందుఁ గనికరించి సెల
వొనంగిన నొక్కసారి యింటి కేఁగి వారలనెల్లఱఁ గడసారి
చూపు చూచినీకడ కేతెంచి ని కాహారమయ్యెద' నని రత్న
మండనుఁడు నుడువ నారాతిర్ంచరుఁ డుగ్రుఁడై 'రాజా! ప్రపం
చమునఁ బుట్టి నేర్చితివా పుట్టక నేర్చితివా యిట్టిముచ్చట్లు?
ఎన్నఁడైన వింటిమా కంటిమా, మృత్యువాతఁ బడనున్న
వాఁ డింటికేఁగి మఱలవచ్చుటలు! చాలు చాలు నీముచ్చట్లు.
త్వరితముగ నీభూరుహాముకడకు రమ్మని నిర్దయస్వాంతుఁడై
పలుఁక నాధరాధిపనందనుఁడు మృదుమధురవాక్కులతో

'జనజోత్తమా! ప్రతిజీవియుఁ బుట్టి చావకపోఁడు. ఎల్లప్రాణులందు మనుజ నగ్రగణ్యునిగఁ బరమేశ్వరుఁ డొనర్చినాఁడు. ఏజీవి యెల్లజంతువుల నగ్రగణ్యుఁడో యట్టివాఁడు యుక్తాయుక్తవిచక్షణ నెఱుఁగక యబద్ధములాడిన ఘోరనరకము నకుఁ బోవుననుట కెట్టి సందియమును లేదు. ధర్మమువలన నెట్టి యత్యున్నతపదవికైనఁ బోఁగలఁడు. దానికి సాటియైన దిలఁగానము. కనుకఁ గృపవహించి నన్నంపుము. ఉత్తమక్షత్రియకులజుఁడనై పుట్టి యబద్ధమాడి పాపమొడిఁ గట్టుకొందునే? తొల్లి తిర్యగ్జాతిజంతువగు ధేనువు నిజము వలికిగాఁ దెవిష్టపదంబు నొందె. దాని నాకర్ణింపుము. సకలశాస్త్రపారంగతుఁడగు సుశర్మ యను బ్రాహ్మణునకు నిత్యసత్యవర్తినియు సదాచారమూర్తియు క్షీరసమృద్ధిఁగలిగినదియు నగు పవిత్రమైన గోవొక్కటి కలదు. అయ్యది యొక్కనాఁడు కనవుమేయఁగాననమున కేఁగ నొక్కచండరీకము గోండ్రనుచు వీఁది కుఱుకఁబోవ నా సురభి 'యో మువ్వన్నెమెకమా! నిలు నిలు!' యని గంభీరముగ ఒలుక నాతఁడు చిత్తరువువోలె నిలువ నగ్గోవు,'పులులతోడ' నే నొకధర్మవు జెప్పెద నాలింపు. ఆకలిబాధచే సనఁజంప నీ వెళ్లి తెంచుచుంటివో యళ్లి కను తెఱవని పసిదూఁడయు నంబా! యంబా! యని నాతొఱకు విలపించుచుండు. వేకువజామునసే దాని నింటికడ డించి పచ్చికమేసి మెచ్చుగ దానిం బోషింప నెంచితి. వ్యాఘ్రరాజమా! తల్లిలేని బిడ్డఁ డిడుములు గుడుచుఁగదా! బూరుగుదూదికంటెను ధూళికంటెను జల్లిలేనివాఁడు తేలికయందురే.

నమస్తము నెఱిఁగిన నీ కీ న్యాయము తెలియదా ? నీకుఁ జెప్ప నే నెంతదాన? బ్రాహ్మణులును నతివలును నర్భకులును గోవులును నవధ్యు లందురే? నీ శాఁకలిగనుండిన మఱియితరములఁ గానవా? నన్నే భక్షించి యాఁకలి వాపుకొనఁదలఁచితేని న న్నొకసారి లేఁగదూఁడకడ కేఁగి పాలిచ్చి రానిమ్ము. మగిడి త్వరితముగఁ జేరి నీకోర్కిఁ దీర్తు. భూమ్యాకాశము లును సూర్యచంద్రులును రాత్రింబవళ్ళును నే రాకున్నచోఁ దమ తమ నియమితకార్యములఁ దప్పుఁగాఁత! ఇదె పోయి వచ్చెద' నని వచించి సెలవుగొని వెడలి, కన్నీరు గార్చుచు గడుపార నాదూఁడకు పాలిచ్చి 'బిడ్డా! నేఁటితో నీకును నాకును బాంధవ్యము తీఱినది. త్వరితముగఁ బాలుద్రావుము. పులి యెంత శోపించునో' యన నాపాపఁడు బిట్టువగచి 'యో చతుర్ముఖా! నే నేమి దోస మొసర్చితి నని యిట్లు చేసెదు. నీకన్యాయ మింతదగునే?

క॥ ఆర్యులకు విహీనతయు న
నార్యుల కున్నతియుఁ జేసి ♦ యవినీతుఁడవై
కార్యము తప్పితి నీకు న
నార్యులు చుట్టములె యార్యు ♦ లరులె విధాతా!'

యని కోపావేశమున బలుకుచున్న శిశువు నూరార్చి యాగోవు 'వత్సా! బుద్ధిమంతుఁడవై మనుమ' దని బోధించి పుండరీకముకడ కేగి 'పులీ! వన్నెఁ దెచ్చి నీయాఁకలి దీర్చు కొ'మ్మని దగ్గఱకుఁబోవ నాపెద్దపులి చంపక వెనుకకుఁ బోవుచు 'నోగోవా! నే పుట్టి పెక్కుజంతువులఁ జాచితిఁగాని

నీయట్టి నీతిగలదాని నెఱుఁగ.నీసత్యవాక్యమున కేను మెచ్చుగ మెచ్చితి. ఈతప్పు సైరించి నీబిడ్డకడ కేగి దానిఁ బోషింపు మొ'మ్మని చెప్ప నా సురభి 'పులిని భక్షింపు భక్షింపు' మని ప్రార్థించుచు ముందఁజ వేయుటయుఁ బుండరీకము వలదు వల దని వెనకఁజ వేయుటయుఁ బద్మనాభుఁడు సూచి వెఱఁగంది నిజరూపము సూపి యూరకెంటికిఁ గైవల్యముఁ బ్రసాదించె. రాత్రించరా ! నేనును ద్వరితగతి నిదె నచ్చెద లేనిచో నెం తయో పాప మనుభవింతు సుమీ!" యని కొన్ని శపథములు నేసి సెలవుగొని తన గృహమున కేతెంచి నర్వమును దలిడం డుల్లకును నిందల్లదత్తునకును బ్రియురాలునకున దాదికిని జెప్పెను.

కొమరుఁడు సెప్పిన దంతయు విని నందనభూపాలుఁ డన్న పానాదుల మఱఁచి మొదలంట నఱుకఁబడిన కదళీస్తం భములీల భూమిపయింగూలి దుఃఖసముద్రమున మునిఁగి తేలుచుఁ 'బుత్రా! రత్నమండనా ! సకలసౌందర్యరాశి వగు ని న్నా యసురపొట్ట నెట్లుబెట్టెదను ? సకలసద్గుణగరిష్ఠుండ వగు నినుఁ జంప నతఁ డెట్లు సమ్మతించెరా' ఆహా! కుమారా! జ్యోతిశ్శాస్త్రముల నమ్మనంటివి. నాపలుకులు ప్రల్లదము లని భావించితివి. పుష్పగంధికయి పరితపించితివి. వల దని చెప్పు చుండఁ జందర్వర్మ పరమదుర్మార్గుఁ డడ్డు దగిలి యేమేమో వచించెనే! అన్నా ! నీప్రాణములఁదీయ నాపురోహితుఁ డేలఁ దలపెట్టరా? బ్రాహ్మణులు భోజననహాయులుగాని కార్య ప్రహాయులు గాదండ్రు. ఇందున కే కాఁబోలు. పుత్రా! నాకుల

వర్ధనా! నవమానములు మోసి కనిన నీతల్లియు నీకై పరితపిం చెడు నిందర్హదత్తుఁడును నీపదపద్మారాధనతత్పర యగు పుష్పగంధియు నీమంగళప్రదమగు యూననమే సర్వపాప క్షయమని యెంచెడు నేనును నీ వొకయసురవాతఁబడిన బ్రదుక కఁగలమా? నాయనా! అస్మద్వంశముక్తామణీ! ఆ రక్కసుఁడు సమస్తమహీచక్రి మడిఁగిన సవ్వగింతు. నిన్నుఁగాక నాప్రాణ ముల సర్పింపు మన్న నర్పింతు'నని గంభీరముగ విలపించుచుండ నాపుత్రిరత్న మగు రత్నమండనుఁడు 'తండ్రీ! నీ కీవెత్తిదుఃఖ మేల? భగవంతుఁ డేరీతిగఁ బుట్టించెనో యారీతిగఁదనలోనికిఁ దీసికొను నని మీ రెఱుఁగరా? చావునకై వగవనేల? పాప మా రక్కసుఁ డెంతతపించుచున్నాఁడో నాకై. తలిదండ్రిలారా! దిగులొందకుఁడు. దేనికైన వగవఁదగుఁగాని చావునకుఁగూ డదు. సత్యవ్రతులయిన చో నీశ్వరానుగ్రహమున నస్మాదృశు లగు పుత్రుల నెంద రెందఱినో పడయవచ్చు'నని చెప్పి మిత్ర రత్నమగు నింద్రదత్తుం జేరి తాను వెడలఁదలఁచినపయనముం గూర్చి వచింప నతఁడు ఖేదపూరితమానసుఁడై 'మిత్రమా! రాజనందనా! సమస్తాశ్రమములలో గృహస్థాశ్రమము దొడ్డది. దీని విడఁచి యరణ్యమున నసుర శాహారమైన నతిథి నభ్యాగతుల నాదరించువా రెవరు! అగ్నిసాక్షికముగఁ బరి ణయమాడిన భార్య నోదార్చువా రెవరు? సమస్త మీగృహా స్థులోడనే యున్నది గదా!

సీ॥ వేదవ్రతముల నాపాదించి చరియించు
బ్రహ్మచారుల కెల్లఁ బట్టుగొమ్మ

నతిథులై చరియించునట్టి గృహస్థుల
నాదరింపంగఁ గల్పాగమంబు
భార్యైకయుక్తులై వనమునఁ దిరుగు వా
నప్రస్థులకు రఁతిణప్రసక్తి
సంసారహింసారిరంసావిరక్తులా
నన్యాసులకును విశ్రాంతిభూమి
గీ॥ యైన గార్హస్థ్యమున నుండి యఖిలకర్మ
ముల నొనర్చి తుదకు ముక్తిఁ బొందవచ్చు
నట్లు కాదేని యవ్వసిష్ఠాదిమునుల
కేల? గార్హస్థ్యముననుండు టెఱుఁగఁ జెపుమ?"

యని పలుకుచున్న యింద్రదత్తునకు రత్నమండనుఁడు నత్యపరిభావమునుగూర్చి బోధించి యగ్నిసాక్షిగఁ బాణి గ్రహణము నేసిన పతివ్రతాశిరోమణి యగు పుష్పగంధికడ కేగి 'చెలీ! బ్రహ్మదేవుఁడు న నొక్కరకక్కసున కాహారము గమ్మనిచ్చాసె. నిండుపున్నమచందురువంటి నీయాననమును వీక్షించుట కావద్మగర్భుఁ డోర్వఁడయ్యె. అయ్యో! ప్రేయసీ! నీతోడ నే ప్రొద్దుపుచ్చినఁ బాప మాదనుఁ డెంత తపించునో? విధివ్రాత లూరకపోవునా! నద్గుణరాశివై యెల్లఱకును దలలోని నాల్కభంగిఁ బ్రవర్తిల్లు'మని ధైర్యదైన్యము లుట్టి పడుచుండఁ బలికి వివాహగమనోన్ముఖుండుంబలె నుముఖుండై వెళ్లుచుండ నాసీమంతినీలలామయు నతని యనుజ్ఞఁ బడసి ప్రాణములం దక్కించుకొన నెంచి యతని వెన్నంటి వెడలుచుండెను.

కాననమునన్నున్న రాజసుఁడు తనమనమున "నయ్యో! ఎంతపొద్దుపోయినను దవ్వక వచ్చెద ననిచెప్పి వెళ్లిన నరనాథుఁడు రాఁడయ్యెనే! ఎంతవినయవిధేయత లతఁడుసూపె! ఎన్నికథలుసెప్పె! ఆహాహా! మానవు లెంతపాపులు! ప్రజలను బాలించు రాజులు పరమదుర్మార్గులు సుమీ! అందునకే 'రాజ్యంతే నరకం ధ్రువ'మ్మని యందురు. రత్నమండనుఁడు న న్నెంత మోసపుచ్చె. ఎన్నఁడు నేరికిఁజిక్కనివాఁడ నేఁడు వీనికిఁ జిక్కితి" నని తీవ్రవ్యథాపీడితుఁడయి తేలపోయుచుండు తత్ భార్యాభర్తలిద్దరు నాతని యెదుటికిఁబోయి నిలువఁబడ నారాత్రించరుండు రత్నమండనుని మ్రింగఁ బ్రయత్నించుచుండ నాపతివ్రతాశిరోమణి వినయవిధేయత లుట్టిపడుచుండ నంజలిఘటించి పెక్కుస్తుతుల నా దనుజగుణములఁ గొనియాడుచు నతని కరుణకు పాత్రురాలయి పతిభిక్ష పెట్టు మని ప్రార్థింప, నాతఁడు రత్నమండనుని సత్యమునకును పుష్పగంధిపతిభక్తికి మెచ్చి చంపనొల్లనితటి గోవిందుఁడు ప్రత్యక్షమయి రక్కసునకు దేవరూపముఁ బ్రసాదించి తనలోకమునకుం గొంపోయెను.

పదంపడి రత్నమండనుఁడును పుష్పగంధియుఁ బుండరీకాక్షుఁ బొక్కితేఱఁగుల స్తుతియించి నిజపురంబునకుఁ జని తలిదండ్రులకును బంధుసమూహంబునకుం దమగమనాగమన క్రమంబు సంతయుఁజెప్పి పరమానందభరితులఁజేసి యొక్కశుభముహూర్తమునఁ బట్టాభిషిక్తులయి చక్కని పాలనమొనర్చుచు సంతానంబు బడసి, హైహికభోగంబు లనుభవింప.

నాఁడట గరుడధ్వజుండు కరుణాళుండయి యీ దంపతులఁ గరుణారసప్రీతి విస్తారితవిలోకనామృతమ్మున సంతర్పితులంజేసి వైనతేయుపయిఁ గూర్చుండ నిడుకొని వైకుంఠమున కరిగెను.

ఓ సుమతీ! సతీమతల్లుల యుత్తమేతిహాసము మతిమంతులకు స్తుతిపాత్రమగుట జగద్విదితము. ఈ యర్థమును పతిదేవత యగు పుష్పగంధి తనశీలమున సావిత్రీప్రభృతులలీల నొకింత వంత జింతిలియుఁ బతిప్రాణములఁ దక్కించుకొని యువతీతిలక మైనదికదా!

III

మిత్రద్రోహము

శ్రీమదఖండభూమండలమండనాయమానంబగుభరిత ఖండంబునం దపరిమితవైభవసనాథంబై నానాచిత్ర విచిత్రవర్ణంబుల జానొంది యొన్నత్యంబున సూర్యమండలంబు డీకొనుచు రంగారు సౌధపాళీవిరాజితంబై ఖర్జూర కదళీనారికేళద్రాక్షానారంగాదిఫలవృక్షవిభ్రాజమానంబై మల్లికానందివర్ధనజాతివున్నాగాది పుష్పవాటికాలంకృతంబై శుకపికకీరికాదికూజిత మనోహరంబై వేదశాస్త్ర రాజ్య పాలన వాణిజ్య కృష్యాది నైజవిధివిధానదక్షానోన్యసౌభ్రాత్రగరిష్ఠ బ్రాహ్మణ క్షత్రియవైశ్యశూద్రచతుర్వర్ణమండితంబై పురీమతల్లియగు నజ్జయినీపురంబు కరంబురాజిల్లు.

అప్పురంబున సంపత్సమృద్ధి నలకాధీశు నధఃకరించుచు వైభవసమృద్ధి నిందుని నీసడించుచు జయంతనలకూబరులో యన నిద్దఱు వర్ధమాన విష్ణుగుప్త నామధేయంబులఁ జెన్నలరారు వణిగ్యుగ్మం బన్యోన్యస్నేహలతాలవాలంబై వెలుంగు.

ఒక్కనాఁడు విష్ణుగుప్తుఁడు వేకువ మేల్కాంచి కాల్య కృత్యంబులు నిర్వర్తించి కులదైవంబు నారాధించి సముత్సాహంబున మిత్రనిత్తముండగు వర్ధమానుదరి కేగి, 'సమ్మన్నణీ! వార్తావిశేషం బొక్కండు వినినీచెవిని వేయ నేఁజను దెంచితి. అదేమంటివా? జీనఁపుదీవి నినుమునకు నిబ్బడి బంగారు సూటాబేరము జిరుఁగుచున్నదని. ఈవిషయ మతిగోప

నీయము. కొన్నికలంబుల నిమిషము నెగుమతిఁజేయింప సమకట్టి నీతో సంవర్తించితి. ఈయెడ నీయభిప్రాయమెద్ది? సత్వరంబుత్తరం బిమ్ము. ఆర్యా "లాలస్యా దమృతం విష"మ్మంద్రుగదా! వాణిజ్యరహస్యాగమవేదివగు నీ కొరులకుంబోలె మిక్కిలి నొక్కి వక్కాణించుట పిష్టపేషణం బగునని నెను.

సజ్జనమూర్ధన్యుఁడగు వర్ధమానుఁడు చెలికాని మాటలు సాకల్యంబుగ నాకర్ణించి తనలో 'నాహా! ఏటివింతగనున్నది! నిన్న మొన్నటివఱకు నుత్తరప్రత్యుత్తరములు వచ్చుచుఁ బోవుచునే యుండినే యింతలో నింతధర యెట్లు పెరిగె? పరికించిచూడ నచ్చెరువయ్యెడు, సయినను మఱల సందియంబు వాపితొనియెద'ననిఁ దలఁచి 'విన్నగుప్తా! నీకెవరీ వర్తమానము దెచ్చిరన్నా? పర్వస్తుతమిట్లు ధర పెరుఁగుటకుఁ గల కారణము తెలియదుగదా!" యని ప్రశ్నింప నతఁడన్నాయేల నీకీ వెట్టిప్రశ్న? గుట్టమెగురుటయు మేఘముఱుముటయు నాడుదాని నడుపడియు మగవానిభాగ్యంబును వాన గురియుటయు ధరపెరుగుటయు జననమొందుటయు మృతిజెందుటయు దేవతలుసయిత మెఱుంగరన మానవులమగుమనమెట్లెఱుంగఁగలము? కాలయాపనం బొనర్చిన నుంతయులాభముండదు. నేను నేఁడే కలముపయి నాడువదిబారువులలోహమును వేసితొని పయనమయ్యెద; నిఁక నీయిష్టమునుమీ! చిరకాలమునుండియు నీకును నాకును గల మైత్రింజేసి యిఁతగఁజెప్పవచ్చితి. దబ్బఱలాడ నాతొంప మునిఁగినదా?' యని గంభీరస్వరమున నమ్మోహము బుట్టించుమాటల నాడెను.

మిత్రుఁడగు విష్ణుగుప్తుఁడు నుడివినదాని నంతయు వర్ధమానుఁడు గ్రహించి, 'చెలికాఁడా! చూచితివికదా నాదు దేహస్థితి! వారము దినములనుండియు జ్వరపీడితుఁడ నయి యన్నమన్న నెట్టిదియో యొఱుఁగక నోఁట యీఁగ జొచ్చినను తెలియకున్నది. సరియె, లాభమో నష్టమో నీతోబాటు నాదియు నొకకలముపయి వేసికొనిపోయి నాసేవ కులఁజక్కఁగఁ జూచుకొని సుఖంబున రమ్మని వాకుర్చెను.

కొంతతడ వాలోచించి ధైర్యము సెప్పువాఁడువోలె, 'వర్ధమానా! దీని కింత దిగులా? నేనన్న నొకటి నీవన్న నొకటియునా? శ్రీమన్నారాయణాంశసంభూతుఁడగు చతుర్ముఖుఁడు మన కిరువురకు రెండు దేహముల నిచ్చెనేకాని యాత్మయొక్కటియే యని యొంచుము. నేను నీకుఁ గ్రొత్తనా? అదియునుంగాక మిత్రమా! ఇట్టిలాభముగల బేరము తోపుండునా యని తలఁచి నిను వదలి వెళ్ళవలసివచ్చినందుల కెంతయు విచారమయ్యెడు. అరు గరుగో మనుష్యులు నాకయి వచ్చుచున్నట్లున్నది! త్వరలోఁ బోయివచ్చెద. భగవంతుని కృపావిశేషమున నతిశీఘ్రకాలములో సుఖంబుండుదువుగాత' యని నచ్చఁజెప్పి వర్ధమానుని యనుచరులతనికలంబుతో వెంటరా సందర్శిమున బయన మొనర్చుకొండెను.

గృహముపీడిన కతిపయదినములకు జీనఁపుదీవిఁ జేరి యచ్చట బేరమాడఁ దనకిరువది భారువుల సువర్ణమును వర్ధమానునకు సలుబదివుట్ల బంగారును రాగా వతండమందానంద భరితుఁడయి, 'యాహా! ఏమి మాయదృష్టము! వుట్టినఁగోమట్ల

లోఁ బుట్టవలె నందు రిందునకే కాఁబోలుసుమీ! ఏమా నవుఁ డిట్లితరవ్యాపారమున నొక్క-తూరి భాగ్యశాలికానోపు. పాడై, నాయొద్ద లోహము పదిబారువులేగాదా! వర్థమానఁ డెట్లు సంపాదించెనోకదా యిరువదిబారువులు? అనపస రంబుగ వర్థమానునకే నలుబదిబారువుల సువర్ణము నెట్లిత్తు? చూడఁ జూడ మిక్కి-లిగఁ గన్నులు కుట్టుచున్నవి. ఏమి యీ బంగారుకళ? దీని నేనపహరింప నొక్క- యుపా ధ్యంబు తోఁచెడు. మార్గమధ్యమున మన్మితుఁడైనచరుల నెల్లఱి మత్పరివారంబున కొకింత ద్రవ్య మాశఁబెట్టి యగాధ మగు నంబుధిఁ బడఁదోయించెద. వార లియ్యకొన కుందురా? ఏల? ఎవరి కీపరిపంచమున ద్రవ్యమన్న నాశలేనిది! "ధనమూల మిదం జగ" త్తండ్రిగదా! కనుకనే

"జరయు మృతియులేని జనునట్లు పార్థివుండు
ధనము విద్యఁగూర్చఁ దలఁపవలయు"

నని యార్యు లుద్బోధింతురు.

దుర్మార్గపు టాలోచనలుగల విష్ణుగుప్తుఁడు గృహాభి ముఖుండయి తన సేవకులకు నాలుగుబారువుల కనకఁబు నాశఁబెట్టి మిత్రుని సేవకుల నెల్లఱిఁ దోయములఁ ద్రోయించి నకల శోభాయమానం బగు నుజ్జయినీనగరపార్శ్వంబుఁ జేరి వరిసరారణ్యమధ్యంబున హిరణ్యంబు సర్వంబు భూగుప్తం బొనరించి "పెన్నిధిఁగోల్పోయిన వేద"వోలె దుఃఖాక్రాంతుఁ డయి దారిద్ర్యమున తట్టుముట్టాడెడివదనముతోఁ దొట్రుపా టువడుచు వర్థమానుగృహాంబున కేగి యెలుంగునెత్తి యేడ్చు

చుండ, నతఁడు లోనుండి విని కతిప్యాంతరంబులు దాటివచ్చి 'యేమి విష్ణుగుప్తా! బిట్టువగచెద'వని యదుఁగ విష్ణుగుప్తుఁడు నేత్రము లెట్టిబారఁ జొటచొటఁ గన్నీరు గార్చుచుఁ 'జెలికాఁడా! ఇంకేమని తెల్పుదు? మనకొంప గుభాలున గూలిన'దని మొమ్మప్పళించుకొనుచుండ 'నాహా! ఇతఁడేమి యిట్లు వలుకుచున్నాఁడు. మున్నుం దేనెంత మనంబున సదియంబు బడితినో యంతఁబరిగిసది. కాని మిన్నక నీతఁడేమి చెప్పఁదలఁచెనో చూచెద'నని తలఁచి ధైర్యమూని 'వయస్యా! విష్ణుగుప్తా! ఏల వగచెదు. "గతజల సేతుబంధనంబునం గల లాభమేమి? గతించినదానికయి నీవి ట్లుపరంబు బ్రద్దలగున ట్లేడ్వఁదగునే? తగదు తగ దూరుకో. ధైర్యముగొని జరిగినదానిఁ జెప్పుము. ఎవరికిగాని దైవము ప్రతికూలమైనపు డట్లుకాక మానదు అందులకు వెనఁబడవచ్చునా? ఏకాలమున కేది రాసున్నదో యదిరాకమానదుగదా!' యని యోదార్పు మాటలు వలుక, విష్ణుగుప్తుఁడు తనమాయోపాయము చక్కఁగాసాగునని మాయఁపుడిందంబుబదిలపఱచుకొని 'వర్ధమానా! నే నేమని వచింతు. మనయిరువురిలోహము ఏనఁపు దీవింగల భదర్రింబగు నొకగేహమున బదిలపెట్టి శాశములు వైచి బేరమాడుట కే విపణికి వెడలి మగిడివచ్చునరి కిలోహమావంతయైనఁ గన్పింపదయ్యె. అంతఁగడుంగడు దీర్ఘకాలము విచారించిచూచి యయ్యో! ఇదేటిగతి. నమస్తలోహమును నెలుకలరాయిడి వాతఁగొట్టి గేహమున కెట్లేగుదునా యని తలఁచి చిట్టచివఱ కెట్లో యిచ్చటకు వచ్చితి. మిత్రరత్నమా!

నాకును నీహృదయంబు తెలియు. నీ వితరులవంటివాఁడవుగా, వయినను పరివంచములో నట్లనకొందురా తండ్రి! "లోకులు పలుగాకులని వచించెదరుగదా! నాసామ్మందువా పదిబారువులు మాత్రమే. అబ్బా! విష్ణుగుప్తుఁడు తన్ను నమ్మి సంగడీఁ డియ్యగా లోహము నపహరించె నని యండ్రుగదా! నిజాని కానాఁడు పరమమిత్రుఁడ వగు నీచెప్పిడి హితోక్తులఁ బెడచెవింబెట్టి సంద్రమునఁ బ్రయాణమేల చేయవలసివచ్చె? ఎంతదురదృష్టుఁడను? నాయట్టివానికా మాట దక్కుట! అబాల్యప్రవర్ధమానమగు మనచెలిమి కీ పాడయిన ప్రయాణ మెన్నండెఱుఁగని కళంక మొక్కండు దెచ్చిపెట్టునే?' యని పలుతెఱంగులఁ జింతాకులితమానసుండుంబోలె వలికి యింటికివెళ్లి వచ్చెద ననిచెప్పి నిజగేహముం జొచ్చెను.

నద్గుణరాశియగు వర్ధమానుఁడు ధనం బపహరించిన దుష్టచిత్తుఁడగు విష్ణుగుప్తుం బొల్లుమాటలాడక యుల్లంబునం దల్లడమంది 'యేమి యీవింత! దుర్మార్గులగుణము లిట్టులుండుఁగదా! అందులకే మాన్యులు "నీచాఁ కలహా మిచ్ఛన్తి నన్ధి మిచ్ఛన్తి సాధవ" యండ్రి. వీని నెల్లినీఁ దగిన యుపాయంబున వంచించెద. "మాయకులయెడ మాయావియయి ప్రవర్తింపవలయు" ననెడి యార్యోక్తి స్మరించి తొల్లియట్లు మెలంగుచు సమయమునకు వేచియుండెను.

ఒక్కనాఁటి సాయంసమయమున వర్ధమానుఁడును విష్ణుగుప్తుఁడును ముంగిటితిన్నెపయిఁగూర్చుండి ముచ్చటలాడుతఱి విష్ణుగుప్తుని ముద్దులబిడ్డఁడు గజ్జెయలు గల్లు

గల్లున మోగ్గిగ నజ్జలువై చుచుఁ బరుఁగుపరుఁగున సప్పకడ
కేగి 'యయ్యా' ఆవలివీధిన నేవియో పండ్లమ్ముచున్నారు.
నాకుఁ గొన్నియిప్పింపవే'యని యడిగిన ముద్దులబాలకుని
వర్ధమానుఁడు 'బాబూ! ముకుందము!! నే నీకిప్పించెదరమ్మని
సంతసమున జంకనిడికొని వెడలిపోయి స్వగృహముఁ బ్రవే
శించి యొక్కగదియందు భద్రపఱిచి మధ్యాపదార్థము
లందించి యటునిటుఁ దిరుఁగాడఁజొచ్చెను.

సూర్యుం డస్తంగతుం డాయెను. సరోవరనీలజలంబుల
పయి నీలచ్ఛాయ లావరించుకొనెను. విహంగంబులన్నియు
మగిడి కులాయంబులఁ జేరఁజొచ్చెను. అంధకారమంతట నా
వరించెను. చంద్రిమండలము సహస్రత్రిమండలితో గండుమీఱి
చిండివె న్నెలఁ గాయుచుండెను. ఆవుదూఁడ లంబా యని తమ
తల్లులకడకు గంతులతో వెడలుచుఁ జూపరులకుఁ గడువినోద
మొసంగుచుండెను. పురంధ్రీమణులు కరకలితకంకణఝణ
ఝణత్కారంబులు మిన్నుముట్ట గోష్ఠీరంబులు పికుకుచుండఁ
బసిండి పాలగిండియలలో సుధాకరుండు తన్నాహ్వానించిరో
యన్నట్లు సాహాయ్యకరించెను.

విష్ణుగుప్తుఁడు తనముద్దులకొమరుండు ముకుందుం డిల్లు
సేరమిం జేసి చిత్తంబు త్తలంబందఁ దత్తరించుచుఁబు త్రస్నేహ
ర్ద్రియయి వర్ధమానుని గృహమున కేగి, 'నఖుఁడా! ముకుందుఁ
డేడీ?' యన 'నన్నా! విష్ణుగుప్తా!! నే నేమని వాకొత్తు.
నానోట మాట రాకున్నది. వీథివెంట జంకనిడికొని నే వెడలు
వవ్వ డొక పాడయిన టక్కరిగ్రద్ద యొక్కండు బలాత్కరించి

వాడియగు తన చంచువుల నన్ను గరంబు బొడిచి ముద్దల కుప్పయగు ముకుందు కెట్లో నేవీక్షించుచుండఁగనె యెత్తుకొని యివ్వున గగనమున కెగసిన' దని దుఃఖ ముట్టివడఁ బలికెను.

ప్రళయకాలరుద్రునిభంగి నేత్రద్వయం బెఱ్ఱఁజేసి నివ్వలు గ్రిక్కుచు 'నేమిరా! ఓరీ మదాంధ!! దుర్మతీ!!! నీ కీ యూహాపోహా లెట్లబ్బెరా? నీ నో చెట్లాడెరా' నా సర్వస్వమగు ముద్దులపుత్రుఁ దస్కరింప నిట్టి యుపాయంబు నొక్కండు బన్నితివిగాఁ! ఱఁ చూడు మిదే నిఁ! న్నేమి చేసెదనో' రా! పాపీ! రా! రా!' యని కేకలువేయుచు నెట్టఁబట్టి యీడ్చుచుఁ బురవీథిని వెడలుచుండ, గుంపులు గుంపులుగ గుమిగూడిన జననమూహము తమలోఁ దమరు పలురీతుల ముచ్చటింపఁగడంగఁదొడంగెను. కొందఱు 'గ్రద్ద యేఁట! పసిబాలు నఁట! ఎత్తుకొనిపోయె నఁట! ము న్నెన్నఁడైనఁ గన్నారమా' విన్నారమా, యిట్టివింత? పాప మా పసి బాలు సొమ్మపహరింపవలె ననెడిహోర్కితో వర్థమానుఁడీ పన్నుగడఁ బన్నియుండ నోపు' ననియుఁ గొంద 'అట్లనఁ దగునా? గ్రద్దమాత్రము సామాన్యమైనదా యేమి? బాలు నెత్తుకొని వెడలుట దాని కొక లెక్కయా? వర్థమానుఁడు భాగ్యశాలియయి యట్టిపన్నుగడఁ బన్నె నన జన' దనియుఁ, గొందఱు 'కాదుకాదు. విష్ణుగుప్తుఁడు తొల్లి తనధనం బపహరింపఁబడుటచే మేధాశాలి గనక యోజించి సమయము గనిపెట్టి "కుక్కకాటునకుఁ జెప్పుదెబ్బ" న్నట్లతండ ట్లొనర్చియుండ నోపు'ననియు, మఱికొందఱు 'ఊరకుండుఁ దూరకుండుఁడు.

వస్తు వొకచోట యనుమాన మొకచోట యన్నట్లు దమకు దమకుఁ గయ్యము లున్నచో ముక్కుపచ్చలారని ముద్దుల ముకుందుఁడేమి దోస మొనర్చె నని వర్ధమానుఁడు పసిబాలకు దాఁచిపెట్టు' ఇఁక విష్ణుగుప్తు సాధించు నుపాయ మొండు లేదా ?' యనియు ననుకొనఁ జొచ్చిరి.

దుర్వారక్రోధభీషణుఁడగు విష్ణుగుప్తుఁడు తండోపతండ ములు గుమిగూడియున్న జనులనుండి ధర్మమున కొడిగట్టుకొని యున్న వర్ధమానుని కరదవ్యయంబుఁ బట్టుకొని న్యాయాధికారిం గలిసికొని ప్రణమిల్లి 'యీతండు మత్ప్రియసూను నాభరణేచ్ఛ నెండేని మోసగించి గృధ్రంబొక్కండు తన్నుకొనిపోయె ననుచున్నాఁడు. ఈపాపి పన్నిన మాయోపాయమును జక్కఁగ బరిశీలించి ననుఁ బోల్చి నాముద్దులబాలు నా కప్పగించునట్లు సేయవేఁడిద' ననవుడు న్యాయాధికారి వర్ధమానునిం గని, 'యోయీ ! నిను ఒలాత్కరించి యిటకుఁ గొనితెచ్చిన విష్ణు గుప్తుఁడు వచించిన యర్థంబెల్ల వింటివికదా! నీ వేమైన చెప్పు కొననలఁచినచోఁ జెప్పు' మని యనజ్ఞనియ్య వర్ధమానుఁడు కరంబుల జోడించి, 'మహాప్రభూ! సర్వజ్ఞులరగు దేవరవారికే వానిగుణం బెట్టిదియో తెలియరాకుండునా? నేనును నీముచ్చ టించిన విష్ణుగుప్తుండును గరంబుమైత్రి మెఱయ నిరపాయ మగు నుపాయమున వర్తకంబు సలుపు చుందుము. ఒక్కనాఁ డీతఁ డింతో యాతురతతో నాకడ కేతెంచి జీనఁపుదీవియం దినమునకు పాలునకు రెండుపార్లు బంగారు నిచ్చుచున్నా రని వ్యాధిగ్రస్తుఁడనయియున్న ననున్నం గరంబు బ్రబోధించి మళ్ళ

వకుల వెంట నిడికొని, యిరువదిచొరుపుల లోహముంగొని, వెడలి, మూఁడు నెలల కిలుసేరి, లోహంబంతయు నెలుకల వాతఁబడిననియు సేవకు లంబుధిం బయన మొనర్చుతఱి విష జ్వరపీడితులయి మడిసిరనియుం జెప్పి నన్నెంతయు మోసగించె. అట్టియెడ వీని ప్రియనందను నొక్కగద్ద తన్నుకొనిపోయె ననుటయం దాశ్చర్యమేమో సెలవిం'డని వినయముట్టిపడ విన్నవించెను. న్యాయాధికారి ముక్కుపయివేలుపెట్టుకొని నిశ్చేష్టుఁడయి కొంతతడ వూరకుండి సేవకులవైపు దృక్కులఁ ద్రిప్పుడు, వార లెదుట నిలిచి దేవర సెల వెయ్యది యన మీర లీయుణంబ విష్ణుగుప్తుని ముక్కునకు నీ రెత్తుఁ డన వా రట్లు సేయఁగడంగుఁడు, మొదలంట నఱుకఁబడిన కదళీస్తంభములీలఁ బ్రిథుపాదములం బడి మితుఁడు వర్ధమానుఁడు వచించిన చెల్లయు నిజమనియు నిఁకముం దెన్నం డట్టికార్యములకు గడంగననియు నీపైప్పు సైరింపుఁడనియు మొఱపెట్టుకొను చున్న తుచ్ఛవైశ్యు నావలకుఁ దోయించి వర్ధమానునకతని వసిండి నిప్పించి ముకుందుఁ డల్లి కప్పగింపఁ జేయించి దుర్మార్గునకు తగినశాస్తి జేసినగాని లాభము సేకూరదని మనంబున దృఢంబుగ నిశ్చయించి కుతంతుఁడగు విష్ణుగుప్తుఁ గారా గృహానిబద్ధుం జేయించి తన్నెల్లయు వేనోళ్ళ బ్రిశంసింపు చుండఁ జక్కని పరిపాలన మొనర్చె నండ్రు.

ఓ చదువరీ! మిత్రద్రోహములవలన నిహపరములకు దూరుఁడై విష్ణుగుప్తుఁడీతి నర్థమును మానమును గోల్పోవు మని యెఱుంగునది.

IV

విద్వన్మోక్షము.

అనవమానశోభనాథంబైన మధ్యదేశంబున మాణిక్యశర్మ యను విప్రోత్తముఁ డొక్కఁడు గలఁడు. ఆతఁడు తపస్స్వాధ్యాయసత్యబ్రహ్మచర్యముల శ్రద్ధాభక్తులతో జరుపువాఁడు. మఱియు నతండు బహుదేశాటనంబు నలిపి బహువిద్దెలనేర్చినవాఁడు. గ్రామమునంగల విప్రబృందమున నతఁడు మేటియై సర్వజనసమ్మతంబుగఁ గాలము గడఁపుచుండు. జితేంద్రియుండును మాతాపితృభక్తుఁడు నన నాతఁడె యనఁదగు. ధర్మరతుఁడై యెల్లకులజుల నొక్కభావమున జూచుచు నతఁడు నెల్లఱకుఁ దలలోని నాల్కవలెఁ బ్రవర్తిల్లుచుండు.

సర్వమున్నను మృతసంజీవిం బడయనెంచి యాద్విజుఁడు తననతికిఁ బ్రియంబుమీఱ నిట్లనియె—'వింటివా, వాల్గంటీ! నేఁటిరాత్రికి యిలువిడఁచి దుర్గమంబగు నొక్కయరణ్యంబునకు నని ఘోరతపంబుఁ గావింప మనసయ్యెఁడు. ఎన్ని భాగ్యభోగ్యములున్నను నవసానమున కుపయోగపడవుగదా?' విప్రనారీరత్నమగు పతివ్రతావతి భర్తపలుకుల నాకర్ణించి 'నాథా! తమరు మక్కువంబున పరిత్యాగించు చక్కనివాక్కు నా కెఱుఁకపడదు. అంత్యదశనుగూర్చి నేఁడే ముచ్చటింపనేల? మనమీభూతలమున కేతెంచినవు డెప్పినఁగొనివచ్చితిమా మఱలఁగొనిపోవుటకు? సర్వము నెఱిఁగిన తమ కెట్టి సందియమును

పొడమెఁ! బ్రతుకు లొలఁదికాలమును నెల్లఅకు దూరమై విపిన
ముల వసించెద ననుట తమకే గల్లెనా!' యని దీనగద్గదస్వరమై
పలికెను.

మానవజన్మము తృణప్రాయమనియు దాని భగవదా
రాధనమువలన చిరకాలస్థాయినిగా నొనర్పవలయుననియు
నా భూసురుని దృఢసంకల్పములుగాన యెట్టకేలకు బిట్టుగఁ
దన భయనమునకయి వగచుచున్న వగలాడిం గాంచి
'మగువా! వెడలివచ్చెద సుఖం బుండుము. దైవము నీకును
నాకును నీడ. తిరిగి వచ్చితినా భువనంబును జయించు దివ్య
వరంబుమ దెచ్చెద. భగవదారాధనము నిరర్థకంబు గాదు
గదా!' యని పలుకుచు గృహము వీడి పరిసరాగణ్యప్రాంత
ముల నేగుచుండెను.

సర్వలోకైకపురుషుఁడును దీనజనపోషకుండును నా ర్త
శరణ్యపరాయణుండును నగు శ్రీ వైకుంఠవాసుఁ డా
భూసురాభరణము మనోనిశ్చయము బరీక్షింప నెంచి వృద్ధ
విప్రనిరూపుఁడాల్చి చేత దుడ్డునొక్కటి బూని గజ గజ
వణఁకుచు 'హరిహరీ! నా కెంత దురవస్థ వాటిల్లె. ఎంత
సుకృతమొనర్చిన వారలకో పుత్రులు పుత్రికలు పౌత్రులు. నాబోఁటి దరిద్రునకా? ఈ కాననమధ్యమునఁ
గన్నులు గానరాకున్నవిగదా! అహో! ఏమిది? వార్ధక్యము
నకుఁ దోడీయంధత్వ మబ్బెనా యనిలుఁ డనలునకుఁ జెదోఁడై
నట్లుగ నుండును. ఎంత ఘోరపాప మొనర్చిన నా కీగతి
వట్టవలయు? నమస్తము మనవాస్తముల నున్న దని విజ్ఞప్తీగు

దుము అన్నియు వ్యర్థములు సుమీ ?' యని బిగ్గరగఁ బలుకుచు మాణిక్యశర్మను గలిసికొనెను.

మాణిక్యశర్మ వృద్ధబ్రాహ్మణునివచనములు వినుచు తన మనమున, 'నన్నా ! నే నెందు కీప్రపంచమున సృష్టింపఁబడుట ? కామక్రోధమహామకరసంకీర్ణంబయిన యీ సంసార మెన్నికష్టపరంపరలకు గురి కావలయును ? ఆహా! నాయూహా కడుదొడ్డది. త్వరితముగ మేల్కాని సంసారమును విసర్జించితి. అబ్బా ! ఈ వృద్ధుని కెట్టి యిక్కట్లు లుప్పతిల్లె. "అంత్యదశ లావు దుఃఖమంకు?" విందులకే గాఁబోలు ! యీవత్ప్రపంచమున నేజీవి యుత్కృష్టమైనదిగఁ బరిగణింపఁబడునో దానికేగదా యిన్ని యిక్కట్లు ! తక్కుగల జీవరాశిస్థితి యి కెట్లుండును ? మృత్యువును జయించుటకు నా కీశ్వరుఁడు సాయపడుగాఁత' మని చింతించి యిట్లు సంభాషించు—

'అయ్యా ! నమస్కార మిదె.'

'నాయనా ! నీ వెవరు ' నానేత్రములు గానరాకున్నవి. శుభమగుగాఁత!'

'బాబూ ! నే బ్రాహ్మణకులజుఁడను; మాణిక్యశర్మ యందురు.'

'ఎక్కడకు నీ విటు వెడలుట ?'

'అరణ్యములకు.'

'ఎట్టట్లూ! యరణ్యములకా? ఏమి నీధైర్యసాహసములు? గృహాముకడనుండి భగవంతుఁ డిచ్చినదాని ననుభవింపక కాననముల నీ వేమి గాంచెదవయ్యా? రా! యింటికిపోవుదము.'

'స్వామీ! తొల్లి ఋష్యాదులు మనలేదా?'

'సరియె సరియె. నీ కీపయనముపయి కోర్కి కడుదొడ్డదిగ నున్న ట్లున్నది. చూడ నడివయస్సున నున్నాఁడవు. నీ కీతపములేల?'

మాణిక్యశర్మ కాలవ్యవధి యగునని చాలగ మనమున దలఁపోసి విప్రునితోడఁ ద్వరితగతి సంభాషణ ముగింప నెంచి-

'అర్యా! ఎన్నివనులు నేసినను నిరర్థకములెగదా?' యనుఁడు బ్రాహ్మణరూపమున నున్న పరంధాముఁడగు వైకుంఠవాసుఁ డా బ్రాహ్మణునితో 'నాయనా! నిరర్థకము కాని దిలం గానము. ఏ భగవంతునివలన సృష్టింపఁబడినదో యాభగవంతునిలో నైక్యమగుచున్నది. అం దాశ్చర్య మేమున్నది? మృతికి లోనుగాని దెవరు? సృష్టికర్తయగు బ్రహ్మకును భోషణవిభుఁడగు శ్రీమన్మహావిష్ణువునకును లయకర్తయగు నీశ్వరునకును మాత్రము మృతి తప్పుననుకొంటివా? మానము, నీ వెట్టి వెంగళప్పవేనములు. రమ్ము నాతో రమ్మని ధైర్యమాననుఁడయి యాతనిగృహాభిముఖుఁ గావించు నుద్దేశముతోఁ బలికెను.

ధర్మనిరతుఁడగు మాణిక్యశర్మను వృద్ధబ్రాహ్మణుఁడు మిరల్పఁ జాలకపోయెను. ఎన్నివర్తియత్నము లుపయోగించి నను నవివేకునియందు హితవుంబోలె నన్నియు నిరర్థకంబు లయ్యెను. శ్రీ యాదిలక్ష్మీశుఁడు కొంతదూరము నని యొక్క పొదచాటున మాయమగుట మాణిక్యశర్మ కన్నులార వీక్షించి 'అహో! నే నెంతదురదృష్టుఁడను' శ్రీమన్నారాయణుండును నాదిమధ్యాంతరహితుండును దీనజనోద్ధారకుండును నగు భగవంతుండు నామనంబుఁ బరీక్షింప నే తెంచెఁ గాఁబోలు! లేకున్న నింతలో నదృశ్యుఁడు కాఁగలఁడా? అయ్యో! నే నెంతయో ధిక్కరించి మాటాడితినే! పెద్దయనియైన గారవింపనైతి. ఎంతపాపమొనర్చితి? ఎంతదోస మొడిఁగట్టుకొంటి? ఏభగవంతుఁడిల్లలోకములకుఁ దండ్రియో యేమహాతేజస్సంపన్నుఁడు పరస్పరసంబంధముగల చేతనాచేతనపదార్థంబులతోఁ జిత్రవిచిత్రముగా సృజింపఁబడిన యీ పంచభూతాత్మకంబగు నఖండప్రపంచమునకుఁ గర్తయో, యేజగద్వ్యాపమానుఁ డవిచ్ఛిన్నప్రభామయంబులై యహర్నిశ లేకరీతిగా వెలుఁగు సూర్యచంద్రనక్షత్రాదితేజస్సుల సృజించి ప్రాణాధారభూతం బగు వాయుభూతంబుఁ బుట్టించెనో, యట్టి సర్వవ్యాపిని సర్వజ్ఞుని నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుని నవిచ్ఛిన్నభక్తితోఁ దన్నిరతిశయోద్ధిగా ధ్యానించుభాగ్యము నే నోఁచుకొనైతి. ఎన్నిశాస్త్రములు నేఁ జదివి యేమిఫలము? కనుదమ్ములెదుర గన్పట్టిన కంజాక్షుని, కడుపుదఱుఁగుకొనిపోవునట్లు ప్రగల్భము లాడితి. కాని మ్రొక్క నేజేయు

నఁడేమున్నది? "గతజల సేతుబంధనము" వలనంగల ప్రయోజన మానంతయులేదుకదా! మతియు నే నాపుండరీకాక్షు నేమని దూషించితి? మాసవజన్మ నిరర్థకమైనదనియు, దానివయి నాకిచ్చలేదనియుఁ బలికితిఁగాఁబోలు! ఇందు దోసమేమి? సర్వలోకైకపురుషుఁడగు జగన్నాథుఁడు నాదొనఁగుఁలఁ దోర్పిసిపుచ్చుగాక' యనుచు సరణ్యమును బ్రవేశించెను.

భూసురాభరణమగు 'మాణిక్యశర్మ' యనుదినంబును వేకువజామున మేల్కాంచి నిష్ఠాగరిష్ఠుఁడయి తపంబు నలుపుచున్నె దుదినంబుల కొక్కతూరి కందమూలాదులఁదినుచుమొదటిమాసంబున, బదిదినముల కొకసారి తృణపర్ణముల భక్షించుచు రెండవమాసంబున, బదున్నె దు దినముల కొకపర్యాయము వాయుభక్షణంబుసేయుచుమూఁడవమాసంబున, నాలుగ్గె దాఱుమాసముల నేపదార్థంబునొల్లక, సర్వలోకములకు మాతయుఁ దిగ్మూర్తులకుఁ బ్రసన్నురాలును దీనులకుఁ గల్పతరువును నగు దుర్గను బ్రత్యక్షము సేసికొనెను.

విపరీతమ్ము భయసంభ్రమమ్ము లొక్కుమ్మడి బయలువడఁ దొట్రుపడుచు గద్గదస్వరంబున 'తల్లీ!' యని పిలిచెను. దరహాసచంద్రికాసుందరవదనారవింద యగు నగ్గిరీంద్రసందిని, 'నాయనా! నీకోర్కి యెయ్యది? ఏ నీతవంబు నకుఁ గడుమెచ్చితి. యుక్తవయస్సురాకమున్నె విద్వేషరాగాదుల వదలి ధర్మమూర్తివై వటుత్వంబున నెక్కుదినంబులు ఘోరతపంబొనరి, నన్ను సంతోషింపఁజేసితి' వన, నాధరణీ

సురోత్తముఁడు కేలుమోడ్చి 'అంబా! నాకోర్కి నీ వెఱుఁగుదు. జగజ్జనని వగు నీ కీజగజ్జాలంబుల నాతంకంబుగలదే? బ్రహ్మాది దేవతలు గోరరానిదేఁ గోరుచుంటి, నయ్యది మృతసంజీవిని. శ్రీమత్సింహాసనేశ్వరి వగు నీవు కరుణించిన మజ్జన్మసాఫల్యపాత్రం బగు' నని వేఁడెను.

హరిహరహిరణ్యగర్భులఁ గన్న పరాభట్టారిక తన డెందమున, 'నేమి యీభూసురునికోర్కి! మౌక్తికము, పద్మరాగము, వజ్రము, వైఢూర్యము, మరకతము, నీలము, గోమేధికము, పుష్యరాగము, వైదూర్యము ననుశవరత్నములఁ గోరరాదా? సామ్రాజ్యంబు లగు రాజ్యభోగంబు లర్థింపరాదా? అభ్యర్థనీయంబులు పరశ్శతంబు లుండ నీపండితంమన్యున కీనరంబేల? మృతసంజీవినిఁజేఁ బ్రపంచమును మృత్యువాతఁ బడకుండ నిలుపఁగలఁడేమో? ఏమి వీనివాంఛ? ఎల్లకాలము నానే తనదారపుత్రాదులతో నుండవలయుననియా? అట్లు విచారించిననుసంతానంబు సున్న. ఇంక నెందుల కీ బాపని కింతయాశే? కాని మిన్నేఁడిద్దానివలన నెంతకాలము జీవించునోచూచెద. తొల్లి బ్రహ్మనుగూర్చి తపంబొనర్చి పేక్కువరంబులఁ బడసిన హిరణ్యకశిపుఁ డెన్నాళ్లుండెఁ? దీని నొకయుపాయంబున నిచ్చెద' నని తలఁచి 'భూసురా! ఇవిగో కొన్ని పచ్చనిపత్రంబుల నిచ్చెదఁగొనుము. నీ వేశవమునకుఁ బ్రాణమియ్యఁదలఁచెదవో దానిపయి నీయాకులలోఁ గొన్నింటి రసంబుఁ బిండు, ముత్తరక్షణంబ యది యుజ్జీవించు' ననుచు నాసింహవాహపత్రములఁ బ్రపాదించి యంతర్ధానమయ్యెను.

మాణిక్యశర్మ యమందానందభరితుఁడయి దేవి యనుగ్రహించినయాకులమహత్తున కచ్చెరు వందుచు 'నే ధన్యుఁడ నైతి ఏతల్లికై యహర్నిశలు దప మాచరించితినో యీ భువనమాత నాయందుఁ గల సంపూర్ణాను గ్రహముచే నీపత్నిముల నా కిచ్చె' నని ముతియుచు గృహాభిముఖుఁ డాయెను

బ్రాహ్మణోత్తముఁడంబచేఁ బ్రసాదింపఁబడిన యాకులఁ గొని మార్గమధ్యమున నా పత్నిముల దివ్యశక్తిఁ గనుఁగొనఁ గుతూహలుఁడై యటునిటు నలుదెసలఁ బరికించెను. కాని యెయ్యదియుఁ గానరామిం దన మనంబున, 'నేమిది? కడు వింతగఁ గన్పించెడు. ఎటు పరికించినను నొక్క జీవి కన్పించదు. దివ్యశక్తి నా హస్తముల నంటవలననా యేమి! లేకున్న నెటుఁజూచిన వివిధాలంకారశోభితంబయి నానావర్ణములవారితో నానందమున నొప్పు నీ భువిని మచ్చున కైన మనుజుఁడు గానరాఁడే?' యని పెక్కులెఱుఁగులఁ దలపోయుచుఁ బ్రాణములఁ గోల్పోయి యొక్క పొదకడఁ బడియున్న పుండరీకంబు నొక్కండుం గాంచి 'బళిరే! నా పుణ్యంబు పండె. నా మనోరథంబు లీడేరె. నే ధన్యుండనైతి. అంబ ప్రసాదించిన పత్నిములశక్తి నిటనె పరీక్షించెద. "నాలస్యా దమృతం విష" మందుర్గదా మాన్యులు! ఇంక నే నేల తడవు సేయవలయు'నని "వినాశకాలే విపరీతబుద్ధిః" అన్నట్లు దుష్టమృగముగు నా వ్యాఘ్రాంబువలనఁ దనకుఁ జావు గలుగునన్న మతిలేక సత్వరమ నా దళముల నస్తలితం

బుగఁ బిండ, నా శార్దూల మతిదారుణంబుగ గాండ్రించుచు నా వివ్రునిపైఁబయింబడి వాని మృతుని గావించెను.

భర్తయగు మాణిక్యశర్మ గృహము వీడినదాది యను దినంబు నుమామాహేశ్వరులఁ దన డెందమున నిలిపి నిష్ఠా గరిష్ఠురా లయి దేవపూజ లొనర్చుచు భర్తరాకకయి యెదురుచూచుచున్న పద్మావతి కొక్కనాఁటిరేయి నాలవ జామున హైమవతి కలలోఁ బ్రత్యక్షమయి మాణిక్యశర్మ దేవియనుగ్రహంబునఁ బత్రములఁ బడయుటయుఁ బదంపడి యతఁడు వానిం జచ్చినబెబ్బులివయిఁ బిండుటయు నద్దాని పలన నతండు హతుఁడగుటయు మృతినొంది పడియున్న స్థలంబును, నాదిగాగల సర్వవృత్తాంతంబు నెఱిఁగించి యదృశ్య యగుడు, నాపతివ్రతాశిరోమణి పరమేశ్వరి చెప్పిన రీతిన కేగి యంబికాప్రసాదితావసిష్టపత్రముల భర్తృ కళేబరంబు పయిఁ బిండి సజీవుగ నొనర్చుకొని స్వగృహమున కేగి చక్కఁగఁ గాఁపుర మొనర్చుచుండెను.

పారకోత్తమా! ఎన్నివిద్దెలనేర్చి విద్వాంసుఁడయినను వివేకించు తెలివిలేకుండినేని యవియన్నియు మాణిక్యశర్మకుం బలె నిరర్థకంబు లగు.

క॥ మతియ కళాకృషి బీజము
మతియ తన ఫలప్రవృత్తి మార్జము తలఁపన్
మతియ చెలి మతియ చుట్టము
మతిహీనులు చూడ మొరదు మార్గికులు ధాత్రిన్.

V

అతిథిసత్కారము.

ఆర్యావర్తమున భూసతీతిలకాయమానంబై యవంతి భురంబు రాజిల్లు. ఆపురీమతల్లి వేదశాస్త్రసంపన్నులై సదాచారపరాయణులగు బ్రాహ్మణులతోడను, రాజనీతి భురంధరులయి పోరులఁ గుమారజయంతులనేని సరకుఁగొనని రాకొమరులతోడను, శివకేశవబ్రాహ్మణభక్తిపరులై యలకేశ్వరునకేనిఁ బరాభవంబుఁ దిరంబుగఁ జేయఁగల వణిగ్వరులతోడను, కులాచారపరినిష్ఠితులయి గో బ్రాహ్మణుల నారాధించుచు సర్వసస్యసమృద్ధిగల సచ్ఛాలులతోడను నితరవివిధపరికరప్రకరముతోడను డంబు వహించియుండు.

అప్పురంబునఁ గులకర్తిమాగతసకలవిద్యాపర్వీణత గలిగి స్వభావశరుం డగు గార్గ్యుం డను విప్రుండు కలండు. అతండు రూపవతియు విద్యావతియు గుణవతియు నగు సుమతి యను కన్యకం బెండ్లాడెను. ఆద్విజుఁడు దుస్సాంగత్యమున వేదశాస్త్రములతోపాటు కులధర్మంబులంగూడ గోల్పోయి దారులకొట్టుటయందును బందిపోటులయందును నొకఁ డనసేల, సర్వదుష్కార్యప్రణాళికయందును గార్యదర్శిత్వమూని గోప్యవర్తనంబున మెలంగుచుండెను. వెండియు నతండు వాణిజ్యకుశలతం గాంచి కోస్తావ్యాపారంబున కడుదట్టుండై యిచ్చిపుచ్చుకొను నేర్పున తనకుఁ దాన సమానుండై కపట

విధానంబునఁ గొన్నితోట్లరొక్కంబుఁ జేచిక్కించుకొని పరా
రగుచు ననేకపురంబుల నిట్టి ధోకా నొనర్చుచు మానాభిమా
నంబులం ద్యజించి రాజదండనంబున కొకింత యవకాశంబు
గలిగించుచు మెలంగుచుండు.

జీవితేశుండు గుర్జిజ్జాయెఖ కుంటివైన సనాథుడైన
దురాత్మార్థుఁడైన విద్వాంసుఁడైనఁ గవిద్వాంసుఁడైన కలవాఁడైన
నిరుపేదయైన సతీమతల్లి కాతండకాదైవంబు. ఉత్తమాంగనా
మణియగు నానుమతి ప్రాణనాథుండు చూచినను జూడకున్నను
దిట్టినను గొట్టినను బెట్టినను బెట్టకున్నను పతియె పరదైవంబని
హృదయకమలంబువం గలంచుచు సవకాశము గలిగినంత
వట్టు నభక్తిఁ బ్రియునకు నకాలమున కనుకూలస్నాన
మాడించి ధౌతవస్త్రములఁ గట్టనిచ్చి కుంకుమాగరు కస్తూరీ
నిస్తులంబగు శ్రీగంధంబు మేని నలంది పంచభక్ష్యపరమా
న్నంబులఁ గుతువఁబెట్టి సాపకుచుండఁ దాళవృంతంబుఁగొని
మెల్లన వినరుచు భోజనానంతరము వీడియమిసఁగి పాదసేవ
సేయుచు నిదురించిన పిమ్మట భర్తృపాత్రంబున భుజించి
యిల్లు దిద్దుకొనుటయం దొద్దిక కలసియయి తద్ద రాణించు
చుండు.

ఆ సీమంతినీతిలక మొక్కనాఁడు తన నెమ్మనంబున
భర్తృకృతకూరకార్యపరంపరఁ దలంపునకు రాఁ
బరమేష్ఠి మన్నాథున కనేకాదృశంబగు కార్యం బేల
పుట్టింపవలె? లోకమున మాచవుండు సౌజన్యమునఁగాదె
మెల్లర మీటియని ప్రసిద్ధి వడయుట. దౌర్జన్య మన్నిదొశల

గర్వ్యామెకదా! అఖిలసర్జనకలాప్రవీణుండగు వాణీప్రాణ నాథుండు గొందఱు మతిమన్మార్థన్యులుగను మఱికొందఱఁ దద్వ్యతిరిక్తులుగను నేల సృష్టింపవలె? అయ్యో! ఏమి నా యీవెట్టి. పరమేష్ఠినినోటయనరాని మాట లనుచుంటి.ఒండు గురుజనంబులయెడ భేదబుద్ధినొంది దరిద్రుఁడయి, యిందిర యనిగ్రహించుండు గాఁజాలక మృణ్మయంబయిన భిన్నఘటంబున జలంబులు జాలుగొనుతెఱంగున దినదినంబునకు నాయువు క్షయంబై మృత్యువుసన్నిహితంబైవచ్చినతతి జచ్చుటయు మఱలఁబుట్టుటయుం గలుగుచుండ నే నజ్ఞానినై మద్భర్త కానలినోద్భవుండు దౌర్జన్య మేల యొసఁగవలెనని దుఃఖింపనేల? "కర్మకన్న్వాకృత మతి నభుంక్తే" యనునట్లు బ్రతిజీవియుఁ దన చేయుకర్మ మనుభవింపవలయు ననిరాద్ధాంతము గలదుగదా? "చేసికొన్నవారికి చేసికొన్నంత మహాదేవ" యన్నట్లు నాచేసికొన్నదుష్కృతము న న్నీవిధి కలఁతవెట్ట నజ్ఞానమున భూషానాథుఁ దూలనాడనేల? ఏమహాత్ముఁడు సకలకార్యో ల్లాసాదిశక్తియుక్తుండై పావకుఁడు దారువులందు సంతర్హిత ప్రకాశుండైయున్నచందంబున సతతము వర్తించుచుండు నో యట్టి సర్వరక్షకుఁ డనుగ్రహించిన నాభర్త సద్గుణమణి ఖని కాకుండునా? ఈవిపత్తునుండి పదరజోలవంబున ఆఁతినాఁతి జేసి సీతను వరించి రావణునపుత్రికముగ సంహరించి యెల్ల లోకములకు మేలొనంగిన శ్రీరాముఁడె మన్నాథుదుర్గుణ ములు నణఁచి నన్నుద్ధరించుగాత! 'యని గట్టిగఁదలఁచి పత్యా

పానసమీ తన కీపరసాధన మ్మని నమ్మి కాలము గడఁపు చుండెను.

ఏతేజస్సంపన్నుఁడు భూమియందును నంబరమునం దును నగ్నియందును నీటియందును వాయువునందును నిండి సర్వవ్యాపకుఁడై యాదిమధ్యాంతరహితుఁడై జగత్కారణుఁడై వెలయుచున్నాఁడో యట్టికరుణాకారసార్ద్రచిత్తుఁడును నామహాపశూన్యుఁడును బద్మపత్నీయతేఁడణవిరాజితుండును గోవర్ధనధరుండును సర్వశక్తియుతుండునునగు నాదివిష్ణువు పతివ్రతాశిరోమణియు వినయవతియు వివేకవతియు విని ర్మలచరిత్రయు గృహకృత్యనిర్వహణదక్షయు సదాచార సంపన్నయు ఋజుమార్గావలంబినియు మృదుశీలయు వేద వేదాంగములఁ జక్కఁగా నెఱింగిన ధర్మతత్పరయు నగు సుమ తికి నేమంబు సేకూర్ప సమకట్టి.

సీ॥ నిడువకెంజెడగుంపు నీరెండలను గాయఁ
దెలిబూది దెసలకుఁ దెలుపులొసఁగఁ
గటినున్న చిఱుతచెంగావిపుట్టము కావి
పిల్లమబ్బునొబగు పెంపుఁజేయ
వెన్ననఁ దగిలించి యున్నకృష్ణాజిన
మువ్వరఁబు చెలువుఁ గుప్పచుండ
దండంబు నవకరకాండంబు నవకరిం
పఁగఁ గమండలువుచేఁ బరఁగుచుండఁ
దన్మనోముఖనేత్రపద్మములు సెలఁగ
గాధమోక్షాంధకారంబు గడఁకుఁ దొలఁగఁ

బాలపంకజబంధువుపగిది నటకు
వచ్చె నొకజడదారితోఁ డచ్చెరువుగ.

గార్గ్యుఁ డింటలేనితఱి ప్రవేశింప నాపతివ్రతాతిలక మాలక్ష్మీపతి కపటవేషంబుఁ జూచి కేవలవిష్ణ్వీడుగాఁ దలఁచి నమస్కరింప నాలోకలోచనుఁడు నాశీర్వదింపుడు నయోధ్యాపాలుఁడీ యాపురుషోత్తము నుత్తమపీరమునఁ గూర్చుం డఁబెట్టి తాళవృంతానిలంబున నేదదీర్చి, 'తపోధనా! తమ వదనంబు వీక్షింప గడుదవ్వునండి యేతెంచిన ట్లగపడు చున్నది. శీఘ్రమయోగిరమునేసి పెట్టెద నీశయ్యాఁబరుండుఁ' డని వేఁడెను. 'తరుణీ! భూమండలంబునంగల దేశముల నెల్ల నే ననవరతము గుమ్మరుచుందు. నేటియుదయమున మేల్కాంచి కడుదవ్వు నడఁచి నీగృహము నేరినాఁడ. నీగృహముఁ దిలకింపఁ "బెన్నిధిఁగన్న పేద"వోలె నామానసమున సంతోషము దయించెడు. ఱుద్ధ్యాధాపీడితుఁడనై యసువులు విడువ నంసిద్ధముగ నున్నాఁడను. తల్లీ! కరుణించి యన్నము వెట్టి న న్నంపిన ని న్నెంతయుఁ బలుదేశములఁ బొగడ్వెద. అంతియకా దబలా! ఎల్లదానంబుల నన్నదానం బసమానంబనియు నద్దానిచే సిద్ధించుపుణ్యం బగణ్యంబనియు నెఱుఁగుము. నీవు నిరంతరాన్నదానశీలవు. నేనా యతిచం దుఁడను. ఇఁక సందియమేల' ఇంతకన్న ఘనకార్య ముం డునే! నాయాఁకలిఁ దీర్పు' మనెను.

'యోగిశ్రేష్ఠా! తమరు వచించినదెల్ల నిక్కువము.

ఏ నన్నదానమహిమ నెఱుఁగనిదానఁ గాను' త్వరలో వంట చేసి తెచ్చెద, తుమియింపుఁడు.'

'ఓలలనా! నీ వెవ్వఁడో చేసిపెట్టెదననిన నాప్రాణములు నిలువవు. చలిదియన్నమునయిన నొకింత పెట్టుము.'

'ఆర్యా! సమస్తశాస్త్రపారంగతులగు తమ రట్లనఁ దగునే? నిష్ఠాగరిష్ఠులును యజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహంబు లొనర్చు మిముబోంట్లు చలిడిని గుడుచుట కియ్యకొందురే?'

'ఓ యంగనా! ఎట్టి నిష్ఠలయినను బ్రాణము లున్నవే నుమీ! ఆలసింపక వడ్డింపుము. ని న్నేదోసను నంటదు. మేన నసువు లున్నగదా భాండశుద్ధియు గృహశుద్ధియుఁ జిత్త శుద్ధియు విచారించుటలు? "క్షుధాతురాణాం నరుచి ర్న కాల" యని మాన్య లండ్రిగాదె?'

పాప మా మృగేక్షణ కేతెఱవును గానరాదయ్యె. వృద్ధుఁడును నిర్మలచిత్తుఁడును యోగ్యుఁడు నగు నాయతీశ్వరు నకు జలిది నిడుట కాయమకర మాడకున్నది. వంటకంబు సేయువఱకా యాతఁ డోపికవట్టున ట్లగవడుటలేదు. మిన్న కుండిన చో పరమసాధు వలుగును. అతఁడు క న్నెఱ్ఱజేసెనా మేరువు చలించును; దిగ్గజములు మొగ్గును; చుక్కలు రాలును. "గుడులుమింగువానికిఁ దలుపు లేపాటి"వన్నట్లు పరిపంచమును భాండశమాడించుదివ్యపరిభావున కొకస్త్రీ లెక్కయా?

నుగుణమణియగు సుమతి తనమనమున 'నాథా! విచారించి చూడ నీతఁ డొవ్వఁడో దివ్యపురుషుఁడుగాని వేఱొండు గాదు. నను పరీక్షింప నేతెంచిన మందస్మితవద నారవిందుం డగు నారాయణుఁడో మజ్జగములఁ బోషింపఁ గాలకూటవిషముఁ బాఱిగిన విరూపాక్షుఁడో యై యుండ నోపు. కానన్నది కాకమానదు. "అోటిలో తలఁదూర్చి రోకటిపోటునకు వెఱుచునటీఱుచునా?" యని తలఁచి లోనికి వెడలి భాండంబునందలి చలిఁదియన్నంబునంతయు నొక యరటియాకునఁ బెట్టి పెరుగుఁబోసి దీనిందిని యాఁకలివాపు కొం' డని సలిలముల పాత్ర నుంచి గృహముసొచ్చెను.

ఆ లలనామణి లోనుండి బయటి కేతెంచునరికి నతఁ డెల్లపదార్థముం దిని, 'బింబాననా! నీ విడినపదార్థ మావంత యయిన నాఁటుత్తు నాపలేదు. కనికర ముంచి యొకింతఁ బెట్టు' మనవు డాకె యచ్చెరువందుచు భాండంబున బువ్వలేమిం దెల తెల పోవుచుండ నాపదాప్తుఁడు 'తోయజాక్షీ! ఆలసించెద వేల? వెనకి కొన్ని మెతుకులనయిన మజ్జగలో గలిపిపోయు' మన నానుందరవదనయు నట్లొనర్చెను.

మాయవేనకాఁ డతిత్వరితముగ నెల్లయుఁ గుడిచి, 'వూఁ! పోఁడీ! ఇంక నేమైన నిడి నాయాఁకలిఁ బోఁగొట్టు' మని పచింపుడు నాయమ కడుంగడు నాశ్చర్యమగ్నమానసు రాలయి చేయునదిలేక కాఁగుచున్న పాలదుత్త నివ్వ నెల్ల క్షీరంబుల నొక్కతుంటిలోఁ బాఱిగి యాఁకలితీఱలే దేమైనఁ దెమ్మని గజిబిజి చేయుచుండ నప్పటికి తయారైన శాల్యో

దనంబును హైయ్యంగవీనంబును మధురసూపంబును రుచ్యము లగు శాకంబులును కమ్మని పిండివంటలును నన్నింటి నింట లేకుండ వడ్డింప సంయమివరుఁ డన్నింటిఁ దినివై చెను.

విపశ్చిన్నారీరత్నముచే నివ్వఁబడు పదార్థముల నామా యకాఁడు భక్షించి మఱి యెదురు చూచుచుండ నావిపశ్చిత్ను కేమార్గముదోఁపకి 'నబ్బా! యిదెట్టివిపరీతము' వార్థక్యమున నుండి యొడలు కదల్పఁజాలని యితని కీయాఁక లెట్లబ్బె! ఈతని నింతఁదనుకనరుఁడని తలఁచితికాని నరుఁడు కాఁడు కాఁడు. నభ వూపమునఁ జెంచినత్రిభువనాధ్య ప్రుఁడగుసహస్రాక్షుఁడో కాం చనమణిపుంజగుఁజదూ ర్భక్షణభూషితుం డగు పుండరీకాక్షుఁడో యత్యంతకృపాళుత్వంబున ముజ్జగములఁ బోషించిన విరూ పాక్షుఁడో' యని తలఁచుచుఁ గనుఁగొప్పవాల్చునంతలో సతత దయాస్వాంతుండును సకలసద్గుణవంతుండును బతితపావ నుండును నగు శ్రీమన్నారాయణుండు దత్కాంతారత్నము బత్తి కత్యంతసంతోషాక్రాంతుండై శతకోటిసూర్యదివ్య తేజోవిభాసితంబగు తనదివ్యవిగ్రహంబు సూప నాపతివ్రతా శిరోమణి యంజలి ఘటియించి 'దోరమాపతీ! ఏ పదార్థము పరిమాణమూలంబునం దోఁచు నది లోకలోచనుండవైన నీదురూపము. స్థావరజంగమాది నానాభూతసహితుండ వగు నీదుపరిభావంబు నెఱుంగక సంసారవరవశులయిన జీవుల మాయాంధకారంబు నివర్తింపఁజేయ సమర్థంబగు నీదివ్యలీలావతారంబులంగనుగు కీర్తియును దివంబుఁ బ్రశ్వలిం

పంజేసి కృపసేయునట్టి నీకిదె నమస్కరించెద'నని ప్రార్థింప నాభక్తమందారుఁ డా యువతీతిలకముతో, 'సతీమణీ! నీదు పరమపాతివ్రత్యమ్మునకును నిరంతరాన్నదానశీలంబునకును మెచ్చుగ మెచ్చితి. మదీయసత్సందర్శనంబున మైశ్వర్యంబులు వొడము. దుర్మార్గుఁడగు నీదుపెనిమిటి నేటినుండి సజ్జనాగ్రగణ్యుఁ డనిపేరు నొందు. అనంతసుఖముల ననుభవించుచు సకలభూతంబులయందును ధర్మముంగలిగి స్నాన జపాద్యనుష్ఠానంబుల నేమఱక సేయుచు నిస్సాక్షీభూతం బయుక్తం బని యెఱిఁగి యతిథులఁ బూజింపుచుఁ గామక్రోధ లోభమోహామదమాత్సర్యంబుల నణఁచి నిరంతరము మత్పాదధ్యానమునస్కులరయి నూఱుయుత్సరంబులీలసుఖంబునఁ గాలము గడఁపి యనంతరంబు మద్వైకుంఠపట్టనాభ్యంతరమందిరంబునకు రం' డని వచించి యదృశ్యుఁ డయ్యెను.

గార్గ్యుఁడు, మందరధరుండు మగువతో ముచ్చటించి పెడలివ మఱువాఁ డిలుసేరెను. అపద్మాక్షీ పలువితములఁ బ్రియునకు సపర్యల నొనర్చి పరమానందమునఁ దాఁ గన్న పురాణపురుషుమహాత్తుంగూర్చి చెప్పెను. భార్యచే జెప్పఁ బడుమాటలు విన్నవాఁటఁగోలె మనరుహాక్షుల యిండ్లలోఁ గాఁపము గడఁపు తులువ యత్యంతవైరాగ్యనిష్ఠుఁడుగను, పెక్కకు మీఱిన దబ్బుజులచే ద్రవ్యమార్జించి పిల్లికేని బిచ్చ మేయని లోభి యపరకర్ణుఁడుగను, వర్ణాశ్రమధర్మములు వమ్ముసేసి భూర్జస్థిల హింసించిన పాపి ధర్మరతుఁడుగను సత్యసంధుఁడుగను నిష్ఠాగరిష్ఠుఁడుగను మాఱిపోయి తన సతి

తోడ నమితానురాగమునఁ బొర్లిదులు వచ్చుచు సంతత శ్రీమన్నారాయణపాదారవిందసేవామృతాస్వాదన తత్పరుఁడయి పెక్కుతోయధులం గుర్రంకులిడి పవిత్రస్థలముల దర్శించి పుడమిం బెద్దకాలంబు సుఖంబునఁ గాలము గడఁపి పదంపడి భార్యానమేతుఁడయి శేషశయనుని వాసస్థానమగు వైకుంఠము జొచ్చెను.

ఓ పారకమిత్రమా! నుమతి తనసద్గుణములచే గదా యేరికిఁ దరముగాని శ్రీమన్మహావిష్ణువును దర్శించుటయుఁ బలిని యోగ్యునిగఁ జేసికొంటయు నుత్తమగతి కేఁగుటయుఁ దటస్థించినది! పాతివ్రత్యమహిమ వర్ణనాతీతము సుమీ!

VI

వంజరావతరణము

పూర్వ మొకప్పుడు గాతమీసింధునమీపంబున గోప కుమారు లాలమందలు గాయుచుండ నొక్కనాఁడు నీటివడిం బడి గర్భిణీకర్కటి యొక్కటి వచ్చి బొరియ గావించుకొని వసించుచుండ నొక్కతుంటరిబాలకుం డుక్కుమిగుల పాల దుత్తనొక్కం డద్దాని పయి వైవ నాకర్కటి యుగరగోళ మదిరి పగులుడు లెక్కకుమీఱిన పెక్కుపిల్ల లుర్వింబడి దుగ్ధ స్నిగ్ధమృత్తికం దిని పెరుఁగుచుండెను. కర్కటియు భగదను గ్రహముపలన బ్రదికి జీవించి సుఖం బుండె.

అట్లు పెరుఁగుచుండ నం దొకయర్భకము తన జననిం జేరి'తల్లీ! పుట్టిననాఁటగోలె రుచికరంబుగనుండిన మన్నేలొకో నేఁడు నోటికసహ్యము గఱఁపుచున్న' దనవుడు నాయండ్రి, 'యన్నా! నీ వింతదనుక భక్షించినమృత్తు మున్ను పయఃపూరంబువలన నత్యంతాభిరుచిపూరితం బయ్యె. అయ్యది ని న్నింతదనుకఁ బోషించె. కేవల మృద్భక్షణం బెఱుంగని దాన వగుటంజేసి నీ కిప్పు డయ్యది యరుచికరంబుగ నుండె'నన నాశాబకము 'జననీ! పా లనునవి వేఱని వచించెదు. 'పాలుద్రావనివాఁడు పరమశుంఠ' పాలే వరమజ్జనోపాధిఁ గలుగఁజేయుఁ గదా! పాలు మన కెట్లు సిద్ధించు నానతి'మ్మన్న, 'వత్సా! పరమేశ్వరుఁడు దేవతల కమృతంబుసంబలె నరులకు బాలను జీవనోపాధిగఁ బ్రసాదించినాఁడు, బిడ్డా! లోకములు త్రివిధ

ములు నాఁ బరఁగు, నయ్యవి స్వర్గమర్త్యపాతాళములందు నాకలోకమున దివ్యదేహులు ననిమిషలోచనులు నమృత భుక్కులు వైమానికారూఢులు నగు దేవత లుందురు; వారి కాఁకలియు నీరువట్టును శీతోష్ణభయంబులును జరారోగ వికృతులును బుట్టవు, మధ్యమలోకమున వినశ్వరదేహులును బద్మనేత్రులును నన్నభోక్తలును నశ్వాదివాహనారూఢులు నగుచు మర్త్య లనువా రుందురు. భూలోకమున సుకృత మొనర్చిననే మోక్షమును బొంద నర్హులు. ఇందలివారు తమ తమ కులాచారధర్మముల వీడక సత్యనేతులు గురుజన హితులు ధర్మరతులు నహింసాతత్పరులు నయి సర్వపాపోప శమన యగు భాగీరథి సవగాహులయి సనాతనులగు నమా మహేశ్వరులఁ గాంచినచో ముక్తిఁ జెందఁగల్గుదురు; తృతీయ భువనమందు నాగముల. వసించు. ఈ యర్థమును తొల్లి గంగాజలముల స్నానమాడు పండితోత్తములు ముచ్చటించు చుండ నే వింటి' నని చెప్పెను.

తల్లిచెప్పిన గంగామాహాత్మ్యమునకు పిల్ల యుల్లం బున పెల్లుమోదంబు రంజిల్ల మెల్లన నాలకించి యెట్టులయిన నా భాగీరథిం గన్నులారఁజూచి జలకమాడనెంచి తన జన నికి మనోరథంబు బయలువెట్ట నయ్యది చుత్తిం జూచి 'యన్నా! కన్నుఁదెఱువని పసిపాపఁడ వీ వేడ, మునిస్తోత్రి పాత్రిమగు నమరాపగ యేడ? ఎన్నిపోద లెన్నిగుట్ట లెన్ని యడవు లెన్ని సాందారణ్యములు దాఁటిన గంగ కీగుట? మార్గమధ్యమున నెన్ని దుష్టమృగములఁ బరిమార్చిన భాగీ

రథిం గనుట? భాగీరథికన్న తొయిదొల్త మన భరతఖండం బున బుట్టిపది గాతమి. సతత మెందఱెంకటో వచ్చి స్నాన మాడు చుండెదరు. నీ కిష్టమయ్యేనేని గాతమిలో గుంకి మమ్మెల్లరఁ దరింపఁ జేయున' దని బోధించెను.

చతుర్ముఖపరిసుఖసర్వగీర్వాణులును దివస్పతిపరిభృతి దిక్పతులును సనకసనందనాది యోగీశ్వరులును నెద్దాని పవిత్రీకాకణసేచనమున కృతార్థులు కాదలంతురో యట్టి భాగీరథీస్నాన మహాఫలం బర్థించు నీమాణవకంబునకు గాతమియందు జలకమాడ నెట్లిచ్ఛ పొడము? పాపము! తల్లి యొద్ద నశుద్ధఁగొని గంగకు వెళ్లఁ జెంచెడుదాని నొక్కవిహంగ మము తివ్వనపయిఁబడి గోళ్లనితికించుకొని వెల్లి భూరుహ శాఖపయింబెట్టి చంపి భక్షించెను.

గంగానదీస్నాన మభ్యర్థించు నొక్కము పక్షిచేఁ బొలి యింపఁబడి నేపాళదేశమున కధీశ్వరుండగు కనకమండనుని యాలమందలో నొకసురభికి చక్కనిలేఁగయయి యావిర్భ వించెను. గోపాలకులవలన నాజేఁడు తనయాలమందలో మంచి క్రేపుగల దని విని దానితల్లికి బాలు పితుకకుండ సేవ కుల నాజ్ఞాపించి యది మాతృక్షీరబలంబున వృద్ధినొంద నాబోతుగఁజేసి గారవించుచుండెను. భూకాంతుచేఁ బెంపఁ బడుచున్న యావృషభేశ్వరుండు కాల్దివ్విన వసుధరాదేవి వర్యాలగుడు భూభారధురంధరుండగు నాదిశేషుఁ డిచ్చోటుఁ గానక భూతలంబున కరుదెంచుభాతిగను, నానురభిసుతుఁడు అంకైవైచిన నప్తపర్వతగర్వారనివానములగు పంచాననము

లదిరివడి దిక్కుగానక తత్తఱపడురీతిగను,నావృషభరాజోత్తు లచేఁజిమ్మఁబడిన శిలలు బంతులవలె నంబరవీథికేగవాని యొర పిడికి దట్టుకొఁన జాలకునికి మేఘము లటునిటు ఒఱఁగులిడు పోల్కిగను నాగోపతి కోపోద్రేకమున ఒఱవులెత్తిన వృక్షుల కాదులన్నియు దుత్తుము రయి నేలఁ గూలెడు చందమునను నెదురులేని బలవంతుఁడై గోపికాజనమోహితాకారవిలా సుఁడగు నాగోపాలకృష్ణమూర్తి సంచారియై పెక్కు సుర భులవలన సువత్సంబులఁ బెక్కింటిం గని జీవంబులపయి నిచ్చ లేనివానిపగిదిఁ యరణ్యాంతరమున నొక్క కంఠీరవంబుం గదిసి కరికరింబోరు తెఱంగున నొకరి నొకరు దెరలం ద్రోసి కొనుచు మహాభయంకరయుద్ధమున నక్కేసరివలన గూలెను.

భాగీరథిం గ్రుంకనెంచిన కర్కటశాబకము వృషభా కారమును వీడి కొంకణదేశమును బాలించు సితదత్తభూపాలు నకు నంజరుఁడను నామధేయముతోడ బుత్రిరత్నమై పుట్టెను. ఆబాలుఁడు యుక్తవయస్సంపన్నుఁడై సర్వకళాప్రవీణుండగు కతన నీతివర్తనంబునం బ్రజలచే గారవింపఁబడుచుండ సితదత్తుఁ డెంతయు బరమానందభరితుఁడయి పుత్రిన కొక రాకుమార్తెం దెచ్చి పరిణయం బొనరింపఁబ్రియత్నించు తఱి నొక్కనాఁ డేకాంతంబున నానుకుమారాకారుఁడు సిత దత్తుతోఁడ దా గంగ కేగి స్నానమాడ నెంచుచున్న ట్లెఱిఁగింప నా భూకాంతుఁడు చిత్తరువువోలె విభ్రాంతుఁడై నిలిచి కొంతతడవునకు ధైర్యమూని, 'పుత్రా! ఎన్నెన్ని యో నోములు నోఁచి నిన్నుం గని సంతసమునఁ గాలము

గడఁవనెంచు మాతోర్కులన్నియు వమ్మ్మనేసెదవా ? పిల్లల వలుకులు తల్లిదండ్రుల కనుత్తుణంబు నుల్లాసదాయకం బలనియు సర్వశ్రీమల వాపి దుఃఖములఁ బోకార్చు ననియుఁ గర్ణకుండలములవలె 'పరికాశమానములై పరివంచ మున నెందఱెందఱినో ముఱిపెముస ముంచుననియు వచి యించెదరే ? అన్నా ! నవమాసములు మోసి కని పెంచి పోషించిన నీజననియు సర్వవిధముల నీవే దిక్కని యెంచి నిను జూడని నిమిస మొకహాయనముగా నెంచెడునేనును నివు గంగ కేగిన మనియుండఁగలమా? కొంకణదేశ మొక్కఁడ—గంగా నది యొక్కఁడ' నీకీభ్రాంతియెట్లబ్బె' సమస్తైశ్వర్యిభూయిష్ఠ మగు రాజ్యపదవి నొంది యెల్లమహీనాథులలో సగ్రిస్థానము వహింపఁదగుఁగాని యరిషడ్వర్గంబుల జయించి మానస మనెడు హరిని గట్టిపెట్టి హరరాజయోగములచే హృత్కమల మున వెలుఁగొందు ధనంజయస్యందసభూషణంబగు తుమ్మెద దను దివ్యదృక్కుల వీక్షించెడు యతిచందుర్రిలకుఁ దగుఁగాని తీర్థస్థలములు నీకేల' ననవుడు, 'జనకా! విష్ణుపదపద్మములఁ బుట్టి ముల్లోకములఁ దననిర్మలోదకములచే బవిత్రిము సేయు గంగానదిని స్నానమాడని నరుఁడు నరుఁడా? పుణ్య స్థలముల దర్శించుటకును బవిత్రిమగు జలములఁ గ్రుంకుట కును సహింసఁజేయకుంటకును సద్విద్యలఁ బడయుటకును వయసుతోఁ బనియేల? శ్రీమన్నారాయణుండు మనుజుని హృదయము బరీక్షించుఁగాని బాహ్యశరీరచిహ్నాముల నెన్నఁడు నూడఁడు. ననాతేనఁడైన రమానాథుఁడు మన

హృత్సీమ వసియించి సమస్తంబుఁ బరీక్షించు; మన మాతని జూడలేకున్నను మనల నతఁ డెల్లప్పుడు సూచుచున్నాఁడు. కనుకఁ బ్రకిరణశుద్ధిగా బ్రతిజీవియు సత్కర్మము లొనర్పఁదగు. పుణ్యస్థలములు నేఁడే పుట్టెనా?

"అయోధ్యా, మధురా, మాయా, కాశీ, కాంచీ, అవంతికా,
పురీ ద్వారవతీచైవ, సప్తైతా మోక్షదాయకాఃl"

అని వచింప వినమా!' యని వచించిన బిడ్డను గంగ కేగుమనుటకును నింటికడ నుండుమనుటకును దోపక కోసలరాజ్యరమారమణుండగు పంక్తిరథునివోలె బిట్టు చింతించి సపరివారంబుగను సనర్ఘపదార్థంబుగను గుమారు సంపుచు డాయ బిలిచి కౌగిలించుకొని మూర్ధంబు మూర్కొని సత్వరమ్మున మగుడు మని దీవించి భూలోకకైలాస మనంబరఁగు కాశి కంపెను.

ముద్దులబిడ్డఁ డగు వంజరుఁ డిలువిడిచిన తర్వాత రాజు చక్కనిపాలన మెఱుఁగఁడు. మంత్రిలఁ బిలువఁడు. నిజసతిఁ గారవింపఁడు. జలక మాడఁడు. ధౌతవస్త్రములు ధరింపఁడు. అన్నము గుడువఁడు. నీరు ద్రాగఁడు. హృదయము పుత్రవియోగాగ్నిచే తహతహమంటలు మండుచుండ, 'వంజరా! నే నెంత దార్ఢ్యుఁడను, నవయౌవనాకారు సుగుణాలవాలు ని న్నేబుద్ధితో గంగ గంపితినోగదా! అన్నా! నీ సుహృదనుగుణశోభావిశేషములఁ గన్నులకుఁ దనివితీఱఁ జూచుకొనెడి నోము నే నోఁచనైతి. పుత్రా! వన్యఫలాహారములును విటపకుటీరావాసములునా యర్భ్రము

లు నీకు' దివ్యహార్మ్యములయందు రాజ్యవైభవసమగ్ర సౌఖ్యముల ననుభవించెదు నీ వాఘోరారణ్యములనెట్లుబోవు చుంటివోగదా?' అని మనమున పెక్కురీతులఁ బుత్రోదలపో యుచు నేడవనాఁటిరాత్రి పుత్రా! యని కేక నొక్కటవిడిచి ప్రాణములఁ గోల్పోయెను.

సితదత్తుఁడనువుల వీడినతర్వాత మంత్రిసామంతపురో హితభృత్యులెల్లఱు నొకచోఁ గుమిగూడి దేశక్షోభ మరా జకమూలంబగునని తలపోసి వంజరు దోడ్కొని రామనోనిశ్చ యులయి కతిపయప్రయాణంబులు సేసి సేసి యొక్కగ్రామమున విడిసియున్న వంజరుఁ గని నమస్కరించి, 'స్వామీ! మీ మోము సూడనికతన బ్రాణములు నిలువ వని మీనామము నుచ్చరింపుచు మీజనకుఁడు తమ రిలువిడచిన యోడవ నాఁ డస్థిపంజరమును వీడి. ప్రభునంతనా! రాజ్యమున నా ప్రజలలో నంతఃకలహాములు వుట్టు. శత్రురాజు లొక్కుమ్మడి దాఁడివెడలుచుందురు. రాజ్యలలామ తగిన నాథుఁడు లేఁ డని బిట్టువగచు. ప్రజలు తండ్రిలేఁడని సంతాపింతురు. రాకుమారా! మావిన్నప మాలించి యింతమందిని గాపా డఁదగు. గంగాతోయముల స్నానమాడు టెట్టిదో యింత మందిని సంరక్షించుటయు నట్టిదే. సజ్జనులయందుగదా సత్యనారాయణుండుంట! పృథివీచక్రమును బాలించుచు సర్వ జనుల నాదరించినవాఁడే నారాయణప్రియుఁ డగు. అందులకే "నావిష్ణుః పృథివీపతి"యండ్రుగదా! కనికరమూని ధరామం డలాధిపతి వగు'మని ప్రార్థింప నాసజ్జనాగ్రగణ్యుఁడు పితృమర

ణమువాక్కె బిట్లు చింతించి, 'మంత్రిపుత్రోపదేశోత్తములగుదు. అస్మత్పితయెట్లు మడిసెనో? ఇంకేమట్లు గృహమున కేతెంతు? నేనీగంగలో బడియెద' నన 'నానాథా! సమస్తంబుఁ దెలిసిన తమరట్లనఁదగునా? జీవనంబు బుద్బుదప్రాయ మని తెలియరా! నేఁడు షోడశమహారాజు లుండిరా? అట్టులె భవజ్జన కుండును. ప్రతిజీవియు నెట్లైతెంచెనో యట్లు వెడలుటయు ధర్మమేకదా? స్వామీ! మనము సేసినకర్మ మనుభవింపక తీఱునా? దేవరజనకుఁడు మడియుట కొక విచిత్ర హేతువు కలదు. ఏలినవా రాకర్ణిం మిచ్చిన మనవి సేసెదము. వింధ్యపర్వతప్రాంతారణ్యముల సుశీలుఁడను బ్రాహ్మణుఁడు గ్రీష్మకాలమధ్యాహ్నమార్తాండుం బలెఁ బ్రజ్వరిల్లుచు శుక్లయజ్ఞోపవీతంబు ధరియించి నారచీరలుగట్టి త్రిపుండ్రంబు నొట్ట ధాల్చి వేదవేదాంగపారంగతుఁడయి తపమాచరింపుచుండ రూపలావణ్యవతి యగు నొకయువతి పొడసూప నాభూసురుఁ డాయువనీమణి రూపలావణ్యముల కచ్చెరువందుచు నాపె మోహించి చెట్టఁబట్టఁ బోవ నాపడఁతి గర్వాంధకారమున బ్రాహ్మణోత్తముని దూలనాడి మన్మథకోలల బిట్టు దపింపఁజేయ నాతఁ డాచెంచెతను తోఁచుకుక్కయగునట్లు శపియింప నావనిత యతని పదపద్మముల గరంబు బ్రణమిల్లి శాపవిమోచన నానతీయరే యని ప్రార్థింప నప్పాఱుఁ 'డోనారీ! నీవు తోఁచుకుక్కనై పుట్టి యొక్క శిశువుం గాంచి శాపాడుచుండు తఱి తోఁ డొక్కండు నీబిడ్డ

కపటకృతినేసి నీచే శాపమునొంది వెడలుఁడు నీవు బిడ్డలఁ
యేచ్చి మరణించి చెంచెతఁ బుట్టెదమని బ్రాహ్మణుఁడు

బ్రాహ్మణశాపంబు నాఁచంచెత తేఁమికిక్కయి
నిసువు గని పెంచుచుండ ఎు తండ్రి సీతదత్తభూకాంతుఁ
టొక్కనాఁ డా తావునక వేట కేగనాపోచుకిక్కి మీఁ
నరు గఱచుటకు రా నోడ వి టశ్రమున సంధించి నిజసుత
ప్రాణసంరక్షణార్థమై శునకి ం తోఁయిఁ డిన రని యూ
హించి యాపసికూనను జఁ లంత శ్రమము యశాఁ
పుగఁ దనబిడ్డ ఒడిమాఁ విఁ బడకుఁ దొల్లి సశాఁడి డ
సాయూనదీపాశ్రంతమున వగ ట్టకొని యుండ మునికు
మారుఁడ వృద్ధులగు తనజ నీజ కుఁ తోమఁద్రోప సాఅకాయ
బట్టి నానదిలో ముంచు ఁ డ దానిశ్చయము నేనుఁగ నీరుదాఁ
గట గా భావించి యుంబు యి నామనికుమారఁ డ నారా
యణా యంచుఁ గెకలిడ ఁ కడు శ్రాఅపడచు బాలు
కడఁకేగి వాని వృత్తాంతంబు ఁగ్వంబు వఁజే రిగినడో యు
వృద్ధలగు నాబాలుతలిదండ్రిక డెలుప వారిలు చిలీపయిం
ఒడి పుత్రు యేడ్చుచు శపుండును దనఁ బిక్కమారుఁ
డగు శ్రీరామచంద్రుఁడ ఁ వీది మోరారణ్యములకేగఁడ
తతి నిజపతుల్రికై తపియించ రాత! యని శాపంబిచ్చిన చం
దంబున బుత్రశోకంబు భరియిఁ బాలకి ప్రాణముల గోల్పో
వుచు 'రాజా! నీవు పసికూన నాకారణముగఁ జంపి తీవని
దు ఖంబుఁ బ్రసాదించితివికాన నీవును నీతనయుఁ డగు వంజ
రుఁ డిలు వీడనవుడు పుత్రా! యని తలపోయుచు ప్రాణముల

విడిచెదవుగాక!" యని శాంపవిచ్చి విప్రవాక్యానుసారముగఁ దనసూపుఁ దా నొందెను మంత్రిండ్రియు నిలుసేరి సంతానంబు లేమిఁజేసి కరంబు చింతించి పరమేశ్వరుగూర్చి దొడ్డతపం బొరసి దేవరవా రుద్భవించితిరి. మహాప్రభూ! కరుణారసార్ద్రహృదయులరయి రాజ్యమున కేతెంచి మమ్ముఁ బాలింపుఁ' డని వేఁడ వంజరశ్రేష్ఠుండు కాశివైపు దృక్కులనిగిడ్చి 'యచిరకాలములో నేతెంతు' నని ప్రార్థించి నసైన్యముగ నిజపురంబు సేరి సితదంతమహీశ్వరునకుఁ బ్రత్యక్షకృత్యములు యథోచితముగ నొనర్చెను.

ఒక్కనాఁడు నగరతోరణస్తంభములయండలి జయపతాకము లెగురుచు జయభేరీనినాదము మేఘగర్జనములనునుకరించుచుండ బురుషర్షభుండగు వంజరుండును దేవేరియగు ధామినియు సింహాసనాసీనులగుచు నభిషిక్తములగు భాగీరథీతరంగిణీజలకీకరము లెల్లరఁ దమతమవనుల మజ్జింపఁ జేయుచుండిరి. అంతఁ బురోహితుఁ డభినందించి నవధాన్యంబుల దూర్వాంకురంబుల నొసఁగి యమూల్యమణిమయకిరీటాలంకృతమగు నా నృపాలుమస్తకంబున తన హస్తమిడి.

"శ్లో॥ బ్రహ్మాయు రస్తు విప్రప్రసాదోస్తు క
ల్యాణపరంపరాప్తి రస్తు
దేవేంద్రభోగోస్తు దిగ్విజయోస్తు సు
స్థిరకీర్తిరస్తు వాక్సిద్ధిరస్తు

సౌభాగ్యమస్తు శాశ్వతసమున్నతిరస్తు
సంగరవిజయోస్తు సౌఖ్యమస్తు
వస్తువాహనసంపదస్తు చింతితమనో
రథసిద్ధిరస్తు సామ్రాజ్యమస్తు
సప్తసాగరపరివృతసకలభూమి
మండలైకాధిపత్యసమాగమోస్తు
పుత్రిపౌత్రాభివృద్ధివిస్ఫూర్తిరస్తు
మంగళాని భవంతు తే మనుజనాథ!"

యని దీవింప నెల్లరు సంతోషాంబుధిలో మునింగి తేలుచు పెక్కుకీర్తుల సకలసద్గుణగరిష్ఠుఁడును ససాహాన్యపరితిభాశాలియు నగు నారాజచూడామణిగుణగణములఁ గొనియాడిరి.

వంజరన్మపాలుఁడు భూపయోవనసంపన్నయగు భామినివలన నుదగ్రప్రతాపుఁడగు నుగ్రలోచనుం డను పుత్రరత్నముంగని రమణీయమగు రాజధానీనగరము విలాసవిభ్రమలీలారంగములగు నేమనోద్యానవనములు సకలసంపత్సమృద్ధంబగు రాజ్యమును నస్థిరము లని పరిగణించెను. వెండియు నతండు తనహృదయమునఁ సంసారానిత్యత్వమును దృశ్యజగత్పదార్థముల యశాశ్వతత్వమును పెక్కుగఁ దలపోసి యొక్కశుభముహూర్తమున తనపుత్రునకు బాణ్యనదీజలాభిషేచనపురస్సరంబుగాఁ బట్టముగట్టి 'నీతికుశలత్వంబుఁ దీపింప రాజకులోచితసద్గుణుండవయి రాజ్యపాలనమొనర్చు' మని దీవించి తపమాచరింప నడవి కేగ నుగ్రలోచనుఁడు రఘుమహారాజు వోలెఁ జక్కఁగఁ బాలింపఁజుండెను.

* * * *

"న పితా పితర స్తాసాం కేవలం జన్మహేతవః."

వంజరుఁ డయ్యరణ్యమున వేసవికాలమున మట్ట మధ్యాహ్నవేళలందు నహస్రకిరణుని కళిముఖముగా బొద ములుగాలెడు ఆాలవయి నిలిచియువర్షాకాలములో పుక్కి టిబంటువఱకు నీళ్లలో నిలిచియుఁ జలికాలమున వేకువ జామున మేల్కాంచియుఁ బెక్కు తెఱఁగుల శరీరసౌకు మార్యముల నన్నింటి మఱచి యీశ్వానుగూర్చి ఘోరతపం బొనర్పుడు శచీపతి గడుంగడు వెఱఁగంది యలోకసామా న్యరూపలావణ్యవిలాసవతులగు నప్సరసల నారాజఋషి తపంబు సెఱుప నంప వార లెన్నిప్రయత్నము లొనర్చి నను నయ్యవి "మహౌషధంబు నెదురొక్కను రోగము"లట్లు వృథయయ్యెను. అమచ్చికంటులు చేయునదిలేక సిగ్గుఁ దెచ్చు కొని పాకారికడ కేగి తమపడినపాట్లును నాపురుషపుంగవు తపోనిష్ఠాగరిష్ఠత్వంబును వేయివిధములఁ జెప్పి యాతని తపంబుమాన్ప దేవఋషినారదుండు వలపలి యని వాక్రువ్వ బటసూదనుండు బ్రహ్మపుత్రుంబ్రార్థింప నతం డింద్రునియర్థ మెఱింగి జలజాసను దోడ్కొని వెడలి తన దివ్యదృష్టిచే వంజరుఁ డీశ్వరుఁగూర్చి తపమాచరించుట గ్రహించి యాచేరువున కీశ్వరజటావిభూషణంబగు దివ్యతటిని జెప్పించి వంజరునకుఁ గీర్తినుకృతంబులు గట్టిపెట్ట నెంచి వచ్చా సను కొంకణదేశాధీశు నాకృతిగైకొని యంతరిక్షమున నదృ శ్యరూపంబున నుండునట్లు సేసి శానావ్వానించినపు డెదుట

నిలిచి యిట్టిట్టు బలుకు మని చెప్పి జితేంద్రియుం డగు నార దుండు నీలమేఘశ్యాము స్తోత్రమొనర్చుచు నంబరవీధినుండి డిగ్గి వంజరునెదుట నిలుచ నతఁడత్యుత్సాహంబున నా తపో ధనుని పదపద్మముల కెఱఁగి 'తాపసోత్తమా! త్రిలోక సంచారులు విచ్చేయుటఁజేసి మజ్జన్మము ధన్యమొందె. వివిధ విశేషంబు లెఱిఁగించినను గృతార్థుఁడయ్యెదఁ' యని ప్రార్థించిన రాజఋషి కా ఒమ్మదేవరతినయుఁడు, 'రాజతిలకా! ఏను ముల్లోకములఁ గ్రుమ్మరుచు దక్షిణదిశాధీశ్వరుకడ కేగితి. అక్కడ నెన్నెన్నియో వింతలు జరుగుచున్నవి. ఒకదిశ నత్తమామలను బూజింపక భర్తను దొక్కిపెట్టి యన్నింట దా నాధిపత్యము గట్టుకొన్న పాపి నెఱ్ఱిగాగాలినయుపకంబమున కంటించి కొరడాదెబ్బలు గొట్టుచున్నారు. ఒకవైపునఁ దాఁగుడువక నితరులకుఁబెట్టక నోరులు దినుచుండ నోర్వక నర్వము నాది యని మూఁటలుగట్టి భూస్థాపన మొనర్చినరక్కసిని చలచలకాగు నవ్వులనూనెకళాయిలో వేసి యుడికించుచున్నారు. వేఱొకమూల భూతదయఁదెలియఁజాలక సర్వము నెఱుఁగుదు మని విజ్రుంభీగుచు దురభిమానమున భగవంతునిఁ బూజింపఁ జాలకున్న ఛాందసులను దుడ్డుకఱ్ఱలతో మస్తకములు వగులునట్లు మోదుచు నారాయణమంత్రము నాకై మైనదని తెలుపుచున్నారు. ఒక్కమూల వుత్త్రీలు తీలోదకము లిడి యస్తు లుదకమున గలువనికతన భయంకరోరగములచే గఱపింపఁబడువారు గలరు. అందు నీ జనకుఁడగు సితదత్తుఁడు గలఁడు. పాప మా ధర్మరాజ నాయందు కృప

పహించి నీ జనకుఁ జూపి నీ చరిత్రము నంతయుఁ జెప్ప నే
నచ్చెరువంది నీ తండ్రి కెట్టులయిన మోక్షము బ్రసాదింప
నెంచి యిటకుఁ దెచ్చితి. నీ వింకనయిన నీవెట్టితపము లావలఁ
గట్టిపెట్టి సితదత్తు నస్థుల నుత్తమజిలముల ముంపునది. ఇదె
పిలిచెద చూడు'మని తా నంతరిక్షమున సితదత్తాకారమున
నుంచిన చతుర్ముఖుం బిలువ నతండు కన్నీరొలికించుచు
వంజరుముందుఁ బడి, 'అన్న ! వంజర !! నాకష్టము లేమని
పచింతు? వల దన్నకొలఁది నామాటలు తోసిపుచ్చి గంగ
కని నీవు వెడలగనె పుత్రివాత్సల్యంబునం జేసి యనువులఁ
బాసితి. అంత భయంకరాకారులగు నిర్దయమభటులు
నాప్రాణములం గొని పేతపతిసన్నిధిం బెట్టఁ జిత్రిగుప్తుఁ డను
మంత్రిపుంగవుఁ డొక కవిలయ విప్పి సూర్యతనయుతో
«మహాప్రభూ ! ఈ జేని కొకకొమరుఁ డుండియు నీతఁ డెంత
సెప్పినను వినక గంగాస్నానమున కని వెళ్ళినపు డీతఁడు
మడిసె. ఫలత్రి డీతని యస్థుల గంగోదకంబులం గలుపనికతన
నిఁడు దండనార్హుఁడని వచింప విషోరగములు న న్నెన్ని
యోవితముల బాధింపఁదొడఁగె. శ్రీమన్నారాయణపాదార
విందసేవాతత్పరుఁ డగు నారదుండు నాప్రాణముల సంర
క్షించె. కుమారరత్నమా! ఇప్పుడైన గనికర మూని "యపు
త్రస్య గతి ర్నాస్తి" యను వాక్యమునుబట్టి గంగోదకముల
నామేని ముంచి వదునాల్గుతరములవారిని బంధవిముక్తులఁజేసి
యశస్సు నార్జింపు'మని చెప్పి కపటవేషమును వానికడ విడిచి

బ్రహ్మాయు నారదుండును దేవేంద్రుపాలికేగి తత్తపోవిఘ్నార్థంబు విధి నంతరిక్షమున నిలిచి తాఁ జేసిన పన్నుగడంగూర్చి నారదుఁడుసెప్ప నావురందరుఁడు నహస్రనేత్రముల నానందాశ్రువులు రాల్చుచు దేవమునిం బెక్కు తెఱఁగులఁగొనియాడి మనుఖం బుండెను.

వంజరమహీపాలుఁడు తనజనకు జిరతరమోక్షలక్ష్మీసమన్వితు నొనర్ప నెంచి వింధ్యపర్వతప్రాంతారణ్యమున మురారిప్రియుఁ డగు శంభునిఁగూర్చి ఘోరతపంబొనర్చుచుండెను. కొంతకాలమునకు నే కైలానవాసుఁడు సర్వప్రపంచములఁబుట్టించి పోషించి గిట్టింపసమర్థుఁడో, యేభక్తమందారుఁడు కపాలమనెడు భిక్షాపాత్ర తనహస్తమున ధరియించి మొదటిభిక్షకుఁడు తానని వ్రపంచమున నితరుల యాచింపమని విజ్ఞప్తిగు మూఢుల కజ్ఞానము నశింపఁజేయఁదలపెట్టెనో, యేపరమేశ్వరుఁడు గట్టులజేని ముద్దులపట్టిం జేపట్టి గార్హస్థ్యధర్మమిట్టిదని బోధించెనో, యేభగవంతుఁడు నర్వజనుల నంరక్షింప నెంచి పవిత్రమగు గంధానదిని జటాజూటమున బాలేందుబింబముతోడ ధరించెనో, యేనజ్జనపిత్రియుఁడు సుహృద్భావమున విషమునెనవి ముల్లోకము లుద్ధరించి మృత్యుంజయుఁడని యెన్నబడుచుండెనో, యట్టి పరమపావనుఁడు లోకరక్షకుఁడు ముక్కంటి వంజరు నెదుట సాక్షాత్కరించి 'వత్సా! నీ కిష్టమగు వరంబువేఁడు' మన నాసితదత్తతనూభవుఁడు ముకుళిత కరకమలుం డయి.

'కం॥ నవనాశనహృత్తామర
నవనాంచచ్చంచరీక! సర్వేశ! హరా!
నవనాశనకృతినాట్యో
త్సవ! నానాదురితతూర! సకలాధారా!

ఎల్ల వ్రీవంచముల నీ వుందువు. ఎల్లయు నీలోనుండును. సర్వజ్ఞుఁడవగు నీ వెఱుఁగరానిది లే దయినను దేవర యడుగు టచేఁ జెప్పకతప్పదు. మజ్జనకున స్థిపంజరంబును గంగానదిలోఁ గలిపి కృతార్థుఁడ కాఁదలంచెద. ఈశ్వరా! నీజటాజూట వాసిని యగు సురావగను బ్రీసాదింపవే!' 'యని భక్తుఁడు ప్రార్థింప నాశిష్యవత్సలుఁ డద్దానిఁ బ్రీసాదించెను.

గంగాదేవి వంజరుంజూచి, 'రాజా! నే వతిత్వరితగతి భూలోకమున కేతెంచునపు డీవు నాకన్న మున్నొందుగఁ ఒఱుఁగుఁలెత్తుచు నీపిత్రస్థిపంజరమున్నస్థానము సూపవల యు, లేదేని నీకేఁ బ్రీసన్నురాలఁగా' నని వచింపనాభూరమణుఁ 'డోతల్లీ! సర్వలోకములఁ దానయి సర్వమును బరీక్షించు పరమపురుషుఁ డగు నాదివిష్ణువు పదపద్మముల నుద్భవించి త్రీయ త్త్రింశతోకోటిదేవతల ననవరతము బవిత్రులఁజేయుచు భూలోకమునంగల యెల్లనదులలో సరోత్కృష్ట వని పేరుఁ గొని యొక్కతూరి నీలో నవగాహమాత్రులయిన వారల కమిత సౌఖ్యముల నొసఁగుచుఁ బాతాళమునఁ బ్రవహించి పాపుల కెల్లఁ బద్మనాభునివాసస్థానమగు వైకుంఠముఁ బ్రసాదించెడి మహత్తు నీయదికాని యితరులది కాదు. లోకమాతా! ఆది శక్తిస్వరూపిణివగు నీ వలిగిన ముల్లోకము లుండునే? అధముఁ

డనగు నే నెంత? నాపయిఁ గరుణింపవే?'యని వేఁడ దేవనది నంతసించి నాకంఠిముందజనుటకై నీవు సర్వజగన్నాథుం డగు శ్రీమన్మహావిష్ణుంగూర్చి తపంబునేసి గరుత్మంతుని వాహన ముగఁ బడయు మని వచించి యదృశ్యయయ్యెను.

భాగీరథిచెప్పినచందమున సుగుణపుంజ మగు వంజ రుఁడు బహుదొడ్డతపంబొనర్పసంయమీంద్రివ్యాద్దేహంబుల సన్ననిదీపకళికచందఁబున గోవర్ధనాచలకుహరములఁ దిరుఁ గుచుఁ బలువక్నెలుగల మేఘనాథునిభంగి నానావర్ణం బులు గల సురభినముదాయమును గాపాడుచుఁ జంద్రి బింబమువంటి శుద్ధస్ఫటికసంకాశం బగు శంఖము మొఱ యించుచుఁ గాలముబుచ్చిన భగవంతుఁడు రాజీవలోచనుండై ప్రత్యక్షమయి 'రాజశేఖరా! నీ యీప్సితే మెయ్యది" యన నతఁడు 'శ్రీనాథా! కాలత్రయరూపుఁడ వగు మురహరీ! నల్లనయి తుమ్మెదతెక్కలఁబోలు నీ ముంగురులును సొగసగు వగనారవిందమును విశాలమగు నేత్రయుగ్మమును దొండ పండునేని నగఁజాలు కాంతిమంతమగు నధరంబును బ్రకాశ వంతము లగు చెక్కిళ్ళును సజ్జంబుబోలు కంఠంబును కాంతి మంతంబుఅగు మకరకుండలద్వయమును సతనాభియు నెత్తగు భుజములును నీలమేఘశ్యామమగు శరీరమును భూమి యను పాదములును శిరస్సును నంబరమును వేదంబులను నుచ్ఛ్వ సంబులును గలిగి యెల్లస్థలములఁ బ్రకాశించువానిఁ ద్రిలో కైకసంరక్షణాత్యంతదక్షుఁడైనవాని నిన్ను మనోవాక్కాయ కర్మములచేత షడూర్మ్ముల లోపఱచుకొని దివ్యదృక్కులతోఁ

గాంచని క్రూరజన్మండు పాషాణంబురీతి వ్యర్థజన్ముఁడై ము
ముట్టువు కాఁజాలఁడు. నారాయణా! ఈవు భక్తాగ్రగణ్యు
లకుఁ గొంగుబంగారమువు. శేషశయనా! సురాపగను భూలో
కమునకుఁ గొంపోవుటకు దారిఁజూప నాకు వాహనముగ
వైనతేయుఁ బ్రసాదింపవే' యని కోర నా లోకలోచనుఁడు
"తొల్లి వంజరుఁడు కర్కటిబిడ్డగనుండి గంగాప్రయాణోన్ముఖుం
డయినపు డొక్క విహంగమము వానిం జంపి భక్షించుటచే
"భృత్యపాపం నృపం వ్రజేత్" అను న్యాయముచొప్పున గరు
త్మంతుఁడు వంజరునకు వాహనం బయి యతని సఫలీకృత
మనోరథుంగావించును" దని వచించెను.

మురారివాహనరాజ మగు గరుత్మంతుపయి వంజ
రశ్రేష్ఠుఁ డెక్కుఁడు లోకమాత యగు గంగ వృషకేతుజడల
నుండి బయలువెడలి గరుత్మంతునికన్న మున్నుందుఁ బోవల
యు ననుకోర్కితోఁ దానును సురనదికన్న వేగంబ చనవల
యు ననివైనతేయుండును దమతమమనంబుల నిశ్చయించు
కొని యన్యోన్యజయాభిలాషులయి పరువులెత్తుచుండ ధరా
ధరములు నిగ్గునగ్గుగను మహీరుహములు చెల్లాచెదరుగను
ఒరుపఱెన్యాదిజంతువులు తండోపతండంబులుగను నశింపఁజేసి
యపూర్వలోకముల కఖండభయోత్పాతంబు నాపాదించు
నధోలోకవాసులు నివ్వెఱపడిపోవుచుండ జలనిధులు పొర్లి
దిక్కులు మాఱుమోఁత లీన యటకిన్నరకింపురుషాదులు
స్తోత్రము సేయుచుండ నావిష్ణుపుత్రిక సితదత్తుకృతకళవంబు
పయి తళతళిమెఱయుకాగితులతో బారబారనప్పాంగు

ధ్వనులతో దుముకి పాతాళమున కేగెను. బాల్లిమోము పులుఁగు రమానాథుపాలికిం జనియెను. వినిర్మలస్నిగ్ధ పావన గంగా జలంబులం గపటరూపమునన్న సితదత్తుకళేబరము సిక్తముగుటంజేసి నాకలోకమున వసించుచున్న సితదత్తుఁడు సత్యలోకమున కేగి సుఖంబుండె. వంజరుచే వ్యోమకేశుజటా జూటమునుండి భూలోకమునకుఁ దేఁబడినకతన గంగకు వంజర యనునామాంతరముగలిగి మధ్యమలోకవాసులకెల్లరకు ముక్తి ప్రదాయిని యయ్యెను.

ఓ బ్రహ్మచారీ! కృతజ్ఞతకు ఫలము పితృభక్తి. పితృ దేవతల నుత్తమగతి కంపుటకు శల్యములు పుణ్యనదులందుఁ గలుపుట జగద్విదితము. అత్యంతభక్తితోఁ బితృశల్యములపై హరజటాజూటాంతస్థితయగు గంగను పాతించి తన నామ మును బ్రహ్మాండమున నిల్పి పితృభక్తిపరాకాష్ఠను లోకమున కుఁ దెలిపియున్న వంజరుఁడు ప్రశంసార్హుఁడు గదా!

VII

అన్నదానమహిమ.

శ్రీమంతం బగు భరతఖండంబున నున్నత ప్రాకార విరాజితంబును నమ త్తుంగసౌధపాళీవిభ్రాజితంబును నసేక హరిహరాలయావళీమండితంబును సమధికానుకూల్య సంపత్సంశోభితచాతుర్వర్ణ్యగణనీయంబునునయి భూరమణీమణినూపురాయమానంబగు పుష్పవతీపురంబు గరంబు బ్రకాశించుచుండు. అందు నిఖలనిగమాగమపారగుండును షట్చక్ర రహస్యవేదియుఁ బ్రతిపదోజ్వలరనవత్కవితానతీమనోహరుండును నగు శంభుశర్మయను బ్రాహ్మణుం డొక్కండు గలండు. అతనికి వేదత్రయంబునా మూర్తిత్రయంబునా శక్తిత్రయంబునా మించు పవిత్రంబగు పుత్రత్రయంబు వఱలు. వారు కేశవశర్మ నారాయణశర్మ మాధవశర్మ యను నామంబుల నొప్పి చతుర్దశవిద్యాపారంగతులయి సత్కులజాతలగు లక్ష్మీ వేదవతీ రుక్మిణి యను కన్యకలం బెండ్లాడి స్వస్వకృత్యముల నప్రమత్తులయి ప్రవర్తిల్లుచుండిరి. అందు మాధవుం డనుదినంబును బరమేశ్వరు నీరీతి యారాధించు.

'నీ! ఆవాహనంబు బ్రహ్మాండపిచండున
కాసనంబు హృదంబుజాసనునకుఁ
బాద్యంబు పావనవదపద్మోజాతున
కర్ఘ్యంబు విష్ణునేత్రార్చితునకు

నాచమనీయ మాసేచనకముఖున
కవగాహనము మస్తకాపగునకు
నంబరయుగము దిగంబరునకు జందె
మహిం యజ్ఞసూత్రమున కమలగంధ

గీ॥ మక్షిత పరిసవదళము లవ్యయునకు
ధూపదీపము ల్వివ్యస్వగూపకునకు
నాదిమాపోశనము గరుణాంబునిధికిఁ
బాలుఁ బంచ్లు నై వేద్యంబు భవహరునకు'

నారాధించి పరమేశ్వరమూర్తులు కాఁదలంచి బ్రాహ్మణుల సభక్తిగ భార్యాసమేతుఁడయి పూజించి చతుర్విధాన్నములఁ బరితృప్తుల నొనర్చుచుండు.

అతిథినంతర్పణంబున లోకోన్నతకీర్తి నార్జించిన రుక్మిణీమాధవశర్మలవైభవంబు సూడనొల్లక దోఁడికోడండ్రి లక్ష్మీవేదవతు లొండొరులు వేర్వేర కేశవనారాయణశర్మల కేకాంతమున నిట్లు దురోభ్ధ లొనర్పుఁగడంగిరి. పితృయంబును మిాస్వార్జితంబుసగు నశేషధనంబుల నతిథులనియు నభ్యాగతులనియు గురువులనియు స్వాములనియు వెచ్చించుచుఁ బేరుపరితిష్మల నాశఁడార్జింపనేల' మిా రుదాసీనులరై యుండనేల! అది యటుండ నాబిడ, యీసుసాధ్వి, యీరుక్మిణి కార్యకరణంబుల మమ్మిం జీరికింగొనక సూటిపోటిమాటలఁ ద్రిణీకరించు చుండుఁ ఇద్దాని నెంత కాల మని సైరింతుము! ఇఁక సోదరోత్తముండు నెక్కాలంబు తనసతి భార్గి

హిమ్మం ధలవాకిట ధరించు హిరణ్యగర్భుకన్నను నిరంతరంబు తనగృహిణి ననపాయిని గమల న్వాకిస్థలి వహించు కం జాతుకన్నను సార్వత్రికంబు తనసతిం సగభాలు శరీరంబున నిడి మన్నించు చంద్రశేఖరుకన్న మిన్న యని హృన్నాళీ కంబున నెన్నుకొని సర్వస్వ మాయక్ష్మణిపాలొనర్చి యూపెకు దానుఁడై తృణీకృతసర్వలోకుండై యణిమాద్యష్టసిద్ధిసంప న్నుండునా మిన్నుముట్టుచుండు. దుర్భరంబగు నీపరాధవంబు మీ రెటు లోర్చిపసు మే మిఁక మఱొక్కఁడుణమేని సైపఁ జాలము మా యసుత్రలయెడ నెనహూనెదరేని జేఁపే వేత్రా ట్టుఁడు. ప్రాజ్ఞులగు మీకు స్త్రీప్రకృతి యింతకన్న నెక్కుడు వక్కాణింపదు. కర్తవ్యంబు సత్వరంబు తలంపుఁడు. తలంచు టకా దాచరింపుఁడు. అట్టుకాదేని "విప్రాఃపశ్చిమబుద్ధయ" అన మహావాక్యమునకుఁ బదవాక్యప్రమాణపారీణులగు తా ము సర్వంకషవ్యాఖ్య నొనర్పఁ గడంగుదురు. సత్యము.'

మఱునాఁ డగ్రజులు సోదరు రావించి, 'తమ్ముఁడా! మనము కలసియుంట కోడండ్రకు గిట్టులలేదు. పిత్రార్జితమా కడు స్వల్పము, వ్యయమా లూజ్జనముకన్న వేయిమడుంగు లధికము. నీ యొనరించు యన్నదానమునకా పరిమితిలేదు. సుగుణపుంజములతో జన్మించిన నీకు స్వభావజన్యమైన యతిథిసంతర్పణమా దుస్త్యజము. కాన "స్థితస్య గతిశ్చింత నీయా" అనెడు న్యాయమున కొప్పున పిత్ర్యమును భాగత్ర యమునఁ బంచుకొని యథాశక్తి సహోన్యసాహాయ్యంబులతో గాపుఁజేప మొనర్చుకొనుట మనకు గడుంగడు నమంజనము,

మనకే కాదు లోకముల నన్నదమ్ముల కేరికైన నిదియే పరమధర్మ' మని వచించిరి.

ఆహా! కాలవైపరీత్యము! సద్గుణగరిష్ఠుడును సదాచారపరిపూతుడును నగు మాధవశర్మకర్తృకాన్నదానమే యన్నదానము. అట్టిశ్రోత్రియాన్నదానము ఎన్నిజన్మములలో చేసినొన్న సుకృతవిశేషంబుననోగాని సిద్ధింపదు. శూద్రశ్రాద్ధాన్నమును భగవదనివేదితాన్నమును బుంశ్చలియన్నమును నపీరునన్నమును భుజించువాడు మాంస భక్షణజనితపాపమునొందును. శూద్రయాజకు నన్నమును వైద్యకద్విజునన్నమును దేవలాన్నమును గన్యావిక్రేతృనన్నమును నుచ్ఛిష్టాన్నమును బర్యుషితాన్నమును భుక్తశేషాన్నమును శూద్రాధిపతియగు ద్విజునన్నమును వృషభాధిష్ఠితద్విజునన్నమును నదీక్షితద్విజునన్నమును శవదాహకునన్నమును మిత్రద్రోహియన్నమును మిథ్యాసాక్షియన్నమును భక్షించు పాపాత్ములు భగవన్నివేదితాన్న భక్షణమున బరిశుద్ధులగుదురు. భగవద్భక్తుడు శ్వపచుడైనను వంశము నుద్ధరించును. అజ్ఞానంబునైన నిర్మాల్యమును గ్రహించిన యనేకజన్మార్జితపాపములనుండి విముక్తుడగు. జ్ఞానమున భగవన్నిర్మాల్యమును గ్రహించినచో గోటిజన్మార్జితానేకపాతకనిర్ముక్తుడగుట కెట్టిసందియము గన్పట్టదు. ఔరౌర కాలమహిమ! కేశవనారాయణశర్మలు కృతవంతులయ్యు సర్వదానముల నుత్తమోత్తమమైన యన్నదానము నొనరు, నిజని వేయుపెట్ట సాహసించిరిగదా!

అగ్రజు లిరువురు సోదఱు వేఱుసేసిరి. అన్న లిద్ద ఱొక ముగనుండి పెక్కు-సంతానము బడసి యీదఁజాలక యజ్ఞా నాంధకారబంధురం బగు సంసారకూపమునఁబడి దారిద్ర్యము తట్టుముట్టాడుచుండ, మాధవశర్మ్మ వయస్సున బిన్నయయ్యు గుణములఁ బెద్దయగుడు సౌజన్యమున నెల్లయతిథులతో పాటు నవుత్రకళత్రంబుగా తన యగ్రజద్వితీయంబు రాఁ బిలిఁచి గుణశనియగు రుక్మిణి యవన్యభక్తి సాయపడ సకాలమునకుఁ జతుర్విధాన్నముల సంతృప్తులఁజేసి పీడియ మొనంగి యూన రింపుచుండు.

ఇట్లు ననుచుండ నొక్కనాఁ డతని యిల్లాలు నాథు పాలికిం జని 'స్వామీ! మన మనవరతము విప్రసమారాధన తత్పరులమై బ్రాహ్మణోత్తముల కన్నమిడుదుమే. దానం గలుగు పుణ్యావిశేష మెయ్యది? ధర్మచారిణి నగు నా కనుగ్ర హంబున బోధింపుఁ డనవుడు నతఁ 'డోపద్మాక్షీ! పెక్కు రతిథి సత్కారము మంచిదని చెప్పవింటిగాని యందలి ఫలిత మెట్టిదియొ యెవ్వరు చెప్పినవారుగారు. నేఁడు మన నుద్ధరింప నేతెంచు బ్రాహ్మణోత్తముల గొనియాడి తద్విశేష మెఱుం గుద'మని చెప్పి నాఁడు తన యింటికరుఁగుదెంచిన భూసుర శ్రేష్ఠుల చక్కఁగ గారవించి, 'సర్వశాస్త్రపారంగతులగు నీభూసురోత్తములారా! మాయెడ నెనరుంచి యన్నదాన మహిమ నెఱిఁగింపుఁ' డని కోరిరి. విద్వద్బ్రాహ్మణ సంఘ మాప్రశ్న కుత్తరంబిడనేరక యన్యోన్య ముఖావలోకనంబు లకుఁ గడంగుఁడు శివశర్మ్మయను బ్రాహ్మణుం డొక్కండులేచి

'గృహమేధీ! నీ యడిగిన సంప్రశ్నమున కుత్తర మిచ్చునట్టి నేర్పు వేయినోళ్లుగల చిలువలతేనికిఁ గలదేమో? సహస్ర కరములుగల సూర్యభగవానుఁడు వ్రాయఁగలఁడేమో? యన మానవమాత్రుం డిట్లుత్తరం బీగలఁడు? నీవడిగినదానికి జగజ్జననియుఁ గాశీపురీవాస్థవ్యయు సదాశివుకుటుంబినియు నగు నన్నపూర్ణామహాదేవియె యుత్తరము సెప్పఁగలఁ' దనవుడు మాధవశర్మ రుక్మిణింగాంచి 'విధుముఖీ! వింటివా విపుశ్చివాక్యము' తేపకడ వారణాశికేగి భాగీరథీస్నాతుఁడనై నపరివారులగు యన్నపూర్ణావిశ్వేశ్వరుల నవవిధభక్తి నారాధించెద. శ్రీమదన్నపూర్ణామహాదేవి కటాక్షమున నన్న దానఫలంబు నెఱింగి వచ్చెద. నే వచ్చుదనుక బ్రాహ్మణారాధనంబున లవంబును గొఱంతవడకుండును ట్లాచరింపుమీ' యని చెప్పి కేశిగంటిపసారంబుల నాయువతి సంతుష్టంజేసి కాశి కేగెను.

హిరణ్యగర్భపరిముఖనిఖలసుధాంధశ్శిరఃకిరీటమణిగణ పరిదీపనీరాజితపాదారవిందపీఠుండగు కంజాక్షుండు పుష్పవతీ పురఁబుననుండు రుక్మిణీసతింబరీక్షింపనెంచి యష్టదిక్పాలునిగా నొనర్చినను యాపె తన నైజపతిదేవతాత్వమాహాత్మ్యమున నావంతయు లోటురానీక బ్రాహ్మణ సమర్చనం బొనర్చుచుండె. ఒక్కనాఁ డాదివిష్ణుఁడు యంతంద్రృప్తినొం దక వికృతాకారంబున వృద్ధబ్రాహ్మణవేషధరుండై మాధవ కర్మగృహాఁబుసేర నాపతివ్రతాశిరోమణి యాతఁడు కపట వేషధారి యని తలంపక యెంతదవ్వులనుండి నడఁచివచ్చెనో

యని డస్సియున్నవానిఁ గూర్చుండఁబెట్టి యడుగులు గడఁగి విసనకఱ్ఱచే వేదదీఱునట్లు వినఁబుచు 'స్వామీ! ఎటనుండి యెట కేగుచు మముఁగృతార్థులఁజేయ నిటకువిచ్చేసితి'రనియడిగెను. అంత నాపరంధాముఁడు, 'వతివ్రతాశిరోమణీ! ఆ హేమహిమాచలపర్యంతముంగల దివ్యతీర్థముల సేవించు యస్మాదృశుల కొక స్థలమునుండి మఱియొకచోటి కేగుటయ స్వభావంబు. నేఁడు భవదాతిథ్యమునొంది మిన్నంది యానందింప నిందుఁ బ్రవేశమునకు మూలకారణము. అమ్మా! నీవు కడు పుణ్యరాశి వని విందుము. కడుంగడుదూరము పయనముసేసి డస్సి యున్నాఁడ. కృపవహించి త్వరితముగ వంటగంబుసేసి పెట్టుము. "జీవనంబు క్షణభంగురం"బని వచింతుగదా! నీవు పచనమొనర్చి పెట్టువఱకు ననువులుండు నట్లగపడుట లే'దనవుడు నా సాధ్వి వంటచేయనెంచి పీఠింపఁ గుండలో తండులంబులు నిండుకొన్న మనంబుననుండు ధైర్యమున నడుఁగునంగల కొన్ని గింజలుమాత్రము లభింప వానిం గడఁగి పచనముసేసి యుంచ విప్రమూపాభిధేయాభిశోభితుండగు మాధవుం డామెను పెక్కు లెఱఁగుల గారుమాటలాడుచుండ, లెక్కకు మీఱిన పెక్కురు బాప లున్ను రున్ను రనుచు తలుపు నెట్టకొని లోనికిరా వారల నెల్లర స్నానమాడుఁడని ప్రార్థించి నీళ్లకడవల క్రిందనున్న యిసుకను చేతలతో చెఱఁగి పచనముసేసి యెల్లరకును సడ్రసోపేతముగ భోజనము పెట్టెను.

అంత "నభ్యాగత స్వ్వయంవిష్ణుః" అను మహావాక్యము నకు సర్వంకషమగు వ్యాఖ్యాన మొనరుపఁ దలఁచి శ్రీమన్న హావిష్ణుండు.

నీ లైవేయకంకణాంగదహారకుండల
ప్రభ లలితస్ఫూర్తిఁ బరిఢవిల్ల
నవరత్నకీలితోన్నతకిరీటద్యుతు
లాకాశావకాశంబు నలమికొనఁగఁ
గటివిలంబితహేమకాంచీవిలగ్నమై
రాజితపీతాంబరంబు మెఱయ
శ్రీవత్సకౌస్తుభ శ్రీసమాయుక్తమై
తులసికాదామంబు తొంగలింప
సతిరయంబున గరుడవాహనసమేతుఁ
డగుచు విష్ణుండు శంఖచక్రాది విశ్రు
తాయుధంబుల ధరియించి యాపఁ బ్రోవఁ
దత్క్షణంబున నచటఁ బ్రత్యక్షమయ్యె."

పుండరీకలోచనుఁ డట్లు సాహిత్యరించి రుక్మిణితోడ, "ఓ సతీతిలకమా! నీగుణంబు లగణ్యంబులు. తొల్లి యొక్క స్త్రీలలామగాదె తన యసమానపాతివ్రత్యమహిమచే బెని మిట్టకోర్కి నెఱవేర్చనెంచి యాతని పదపద్మముల మూర్ధ మునదాల్చి మహారణ్యమున వెడలుతఱి యప్పాదము లొక ఋషిపుంగవునకు తగులుడు నలిఁ డలిగి పద్మబాంధవు దుద యించు లోపల నతం డస్తనించునట్లు శపియింప విని తత్పతి భర్తప్రాణసంరక్షణార్థమయి సూర్యుం డుదయింపకుండు

నట్లానవెట్టె. అంత పతివ్రతాశాపభీతుండయి భానుండుద యింపమి కాలచక్రగమనమునకు నిరోధంబగుదు పద్మగర్భాదులు సుమతిం బ్రార్థింప నాపె తన భర్తృప్రాణముల కపాయము వాటిల్లకుండు పద్ధతిని ననసూయ హితవుంగొని సూర్యుఁ డుదయించుటకు సమ్మతించె?

విగతప్రాణుండగు సత్యవంతుమేని నొక్క వృక్ష మూలంబున భద్రపఱంచి జమునివెంటనంటి తదనుగ్రహంబున నత్తమామలకు కన్నులును రాజ్యమును దన జనకునకు నూఱుగురు పుత్రులును దన కొకసుతశతముం బడసి భర్తృ ప్రాణములఁ బొంది సుఖమున్న సావిత్రి రమణీశిరోమణికాదా?

పెద్ద ముత్తైదు నని పేర్చాంచి యనవరతి మంబరవీథిఁ బతిననుసరించియుండు నరుంధతి సతీరత్నమని యెఱుంగుదు. యోగ్యురా లగు గృహిణి సహధర్మచారిణియయి గృహా కృత్యములను చక్కఁగ నిర్వహించును; భర్తకు సంతతినిచ్చు ను; సర్వవిధముల భర్తకు సాయపడును; భర్తనుఖ్యపా దన విచారముతప్ప యన్యచింతగలిగియుండదు. సత్కళత్రమే పంచమున ధర్మసాధన కుపకరణము; గృహనీతివిద్యకు గృహము; విమలచారిత్రశిక్ష కాచార్యకము; వంశస్థితికి మూలకందము; సద్గతి కాధారము, గౌరవమునకుఁ గారణము; స్థిరగుణములకు నిలయము; హృదయాహ్లాదమునకు సందనకము. సత్పురుషునకు ప్రపంచములో నకలసద్గుణగరిష్ఠురాలగు భార్యకన్న నితరము లెయ్యవియుఁ బ్రియములు గాఁజాలవు. భార్యాపుత్రాదుల గారవించెడు పురుషునకెట్టి విషమప్రదేశ

ములయందును నెట్టి ధూపత్సమయంబులయందును నప్ప
తిల్లిస యిక్కట్టు లెల్లయు భానునికాంతిచేఁ గరఁగిపోవు
మంచుగతి మటుమాయమగును. ఓపద్మముఖీ! భూసురవంశ
వతంసులెల్లరును వివిధములగు మజ్జనభోజన పూజనాదిక పరి
చర్యలమూలమున నంతసంబు నేకూర్చి రక్షించు పరమపతి
వ్రతాశిరోమణి వన నీవ చెల్లెదు. నీకిష్టమగు వరంబు నెద్ది
యేనిం గోరు' మని పుండరీకాక్షుఁడు మృదుమధురవాక్కు
లతో నుడివెను.

ఆ విప్రసతి పరమానందభరితురాలయి కరములు
మొగిడ్చి, 'జగదాధారా! సోమకాసురుండు తస్కరించిన
వేదరాశి మత్స్యావతారంబున దెచ్చి పితామహునకు నొసఁ
గితివి. భక్తమందారా! దుర్వారకోపస్వభావుఁడగు దుర్వా
సుని శాపాగ్నిచే నిలింపుల సర్వభాగ్యంబు లంభోనిధిఁబడ
మందరపర్వతమున కవ్వముగను వాసుకిని తద్గ్రాడుగను
దేవదానవులు మథించువారుగ నొనర్చి యాదికూర్మము
రూపమునం బూని సమస్తైశ్వర్యముల గీర్వాణులకొసఁగి దివ్య
వాణం గోమలాంగిసిం దెండిచి. దయాపయోనిధీ! శిఖిశిఖాగ్ర
భాగమున నొప్పు గోళాకారధూమంబుభాతి విలయకాల
మున కిటివై జలార్ణవమున మునుఁగనున్న భూగోళమునై కెత్తి
భీషణశితదంష్ట్రాగ్రమున హిరణ్యాక్షు రూపు మాపితివి.
కుచలసయనా! భవత్కరాగ్నిమలచే లోకకంటకు హిరణ్య
కశిపు నృసింహావతారమునఁదాల్చి పరిమార్చితివి. భువన
విద్వేషిగజాంకుశా! దితిసుత నిర్మూలనాకాంక్షివై మరుగుజ్జు

వేసమున ఒలిని మూఁడడుగుల మేర వడిఁగి ముజ్జగంబులు నీవయ్యె రక్కసుల జక్కడించి బలిని పాతాళమున కణఁగఁ దొక్కి దేవతలఁ బోషించితివి. పిశ్నివాక్యపరిపాలనాదక్షా! జనకు ననుజ్ఞ జననిని సోదరులను గతుఁకుగొడ్డంటఁ దెగ నతికి జమదగ్ని సమందానందమున నోలలాడించి దివ్యవర ప్రసాదమునఁ బునర్జీవితుల నొనర్చి పడిపంథి రాజమూడా మణుల నిఱుచదియొక్కమారు చీల్చి, చెండాడి, స్వర్లోకమున కంపితివి. దానవాంతకా! భవన్నిశితశరాసారంబులచే లోకవిదారణుండగు రావణు సపుత్రమిత్రకళత్రంబుగఁ బరిమార్చి భూసుతను దెచ్చిన మేటిధీరుండ వీవు. లోకరక్షకా! దుష్టసంహారకార్థమయి ఫణిరాజమగు నాదిశేషు బలరాముఁడను పేర నవతరించఁజేసి శ్రీకృష్ణుండవీవై కూరిరశాతవ పారిణానిలములఁ గొనవా! పరాత్పరా! పురుషోత్తమా! సమస్తభోగముల విడనాడి దుష్టమృగభూయిష్ఠమగు నరణ్యముల కేగి కటికికొనేలసెజ్జలు సుఖప్రదము లని భావించిన బుద్ధుండ వీవు. వ్యాపకేశా! మధ్యమలోకపురుర్మార్గపుటుత్పత్తికిఁ గడుంగడు నలిగి శంబళయను గ్రామమున స్వయంవ్యక్తుండవై యవతరించి పావుల రూపుమాపి నూత్నసిద్ధాంతముల నెలకొల్పెదువాఁడ వీవకాదె? పురుషసింహమా!

క॥ మాయోపదఁ బాపుము వా
లాయ మశక్తులము "దుర్బలస్య బలం రా
జా"యని యజేయుఁ దిజగ
న్నాయకుఁ జర్చిధరు నిన్నె నమ్మితిమి వారీ!"

యని చరణ నలినంబుల వ్రాలెను.

ఉజ్జ్వలగుణరత్నాకరత్నాకరుండగు నాబుహోవిష్ణు వామ హాపతివ్రతం గని, 'సాధ్వీమణీ! బంగరునకు పరిమళం బబ్బినభంగి శ్రీమన్నారాయణపాదారవింగనిరంతరధ్యా నాసక్తమగు నీచేతస్సు సుగుణసంపత్తి కెంతయు వన్నె దెచ్చె. పరిపంచమున నన్నదానఫలముకు మించిన సుకృతం బేదియు లేదు. మీచంపతు లనవరతము ననుసంతోషింపఁ జేసిరి. మీ మనంబున నుద్భవించిన నిరంతరైనభక్తికిని జ్ఞాన సంపత్తికిని మెచ్చితి. నీ యాశ్చిర్యశతంబుల శీఘ్రమ తెలుపుము సఫలీకృతమనోరథురాలుగా నొనర్చెద' నని నీలమేఘశ్యాముఁడు మేఘగంభీరాననంబునఁ బలికెను.

సకలసద్గుణాగరిష్ఠురా లగు నాపతివ్రతామణి, 'లక్ష్మీ మనోహరా! నిచ్చలు నీ పదపద్మములయందు తగిలిన బ్రత్తియు నతిథిపూజయం దనవరతాసక్తియు సుగుణవత్సం తానసంపత్తియుఁ బదంపడి ముక్తియు నొసంగ నీవ మాపాలి భాగ్యంబ' వనుచు భక్తహృదయాబ్జభాస్కరుండగు భగవా నుని నిండుమనంబున

"అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష జనార్దన."

అని స్తోత్రముసేయ హరి యాయపుమనోరథంబుఁ దీర్చ నెంచి కరుణాతిశయుండయి సకలకిల్బిషహరణసమర్థం బగు తీర్థంబుల నవగాహు లయి భక్తజనస్తోత్రపాత్రం బగు వైకుంఠమున కేతెంచున దని పచించి యదృశ్యుఁడయ్యెను.

పుణ్యతీర్థమగు కాశికిఁ జేరిన బ్రాహ్మణోత్తముఁడు భాగీరథీతీర్థములయందు నవగాహుండై కమలేశ్వర భర్తృహరీశ్వర నీలకంఠేశ్వర త్రిలోకేశ్వర మాతంగేశ్వర మణికర్ణికేశ్వర గంగాశ్రీసంగమేశ్వరాదికములగు శివలింగస్థానములఁ గనుచు నన్నపూర్ణం బూజింపుచుండు నొక్కనాఁడా హైమవతి భక్తుని సందియంబు వాపనెంచి దేదీప్యమానమగు దివ్యవిగ్రహముతోఁ బ్రత్యక్షమై 'భూసురోత్తమా! నీ మనంబునం గలుగు సందియంబు దీర్ప పరమేశ్వరుండగు విశ్వేశ్వరుఁడుతక్క సన్యులు నేరరు. నా యెఱింగినంతఁ జెప్పెద వినుము. హిమనత్పస్వినిఁ జేసువ వారణగంగ యనంబరఁగు శుద్ధపక్షిహించుచుండు. అనఘిగట్టన సమస్తవస్తు భరితంబులగు విపణివీధుల నొప్పారు హేమవతీనగరంబు గలదు. సర్వజనాంగీకారముగ పరిపాలనఁజేయుచు సదా బ్రహ్మచారి యని నెన్నొడసిన యంగీకుఁడను రాజు పతివ్రతాశిరోమణియు శైవారాధనతత్పరయు నగు సుమతి యగు భామినితోఁ గూడఁబొనర్చుచు సుతాన కాంక్షచేఁ బెక్కువ్రతము లొనర్చుచుండు. భూసురాగ్రణీ! నీ పటుతి కేగి మదీయానుగ్రహంబున వారిల కొక నవమస్మదాకారుఁ డగు నందనుఁ డుద్భవించుననియు మాత్మగర్భము వీడి పురిటింటిలోఁ బడిపు కుట్టఁ డన్నదానఫలమును గూర్చి చెప్పుననియుఁ బుత్రోదుద్భవింపఁగనే తెలుపవలసిన దనియు నా భూరమణునకుం బట్టపుదేవికిం దెలుపు"మని వాక్రుచ్చి యంతర్ధానమయ్యె.

అంబికచెప్పినదాని కచ్చెరువందుచు నుత్తరాభిముఖుం డై వివిధకుసుమఫలభరితంబులయిన వృక్షముల పీఠీంచుచుఁ జనుచుండ సహాసకిరణుఁడపరాదిఁ నధిష్ఠించెను. మార్గము దప్పి పోవుచున్న మాధవశర్మను సమీపనివాసి యగు చెంచువాఁ డొక్కండు కని వాని సత్కరింపనెంచి డాసి నమస్కరించి, 'స్వామీ! ఎటనుండి యెటకేగుచున్నారలు? పొద్దుగ్రుంకినది. మార్గమా కన్నులకు గన్పింపదు. ఇదియా సాందారణ్యపర్వతము నాయందు కృపవహించి నేటి రాత్రికిట వసించి నను ధన్యఁగావించుమ'ని వేడుడు మాధవ శర్మయు నా రేయి నట వసింప నా చెంచువాఁడు చేరెడు వెదురు బియ్యమును దేనెయునొసంగ వానినాహారముగఁ గొనియెత్తగు మంచెపయి నిదురోవుచుండెను. చెంచుదంపతులు భద్ర ముగ విల్లుఁ గాపాడుచుండ మువ్వన్నెమొక మొక్కటి శాండ్రు శాండ్రనుచు కేకలువేయుచు సజ్జనుఁడగు చెంచువానిం జంపి చెంచెతచే విడువఁబడిన శరములఁ గూలెను.

పద్మబాంధవుఁ డుజ్జ్వలకిరణజాలముతోడఁ దూర్పు కొండ నెక్కెను. భర్తృవియోగాగ్ని భరింపఁజాలకున్న యా చెంచెతం గని భూసురశ్రేష్ఠుఁ డింతయు బిట్టువగచి చెంచెతా! కుమ్మరి మట్టిం గొని సారెం బెట్టి కర్త్రుతిర్పిమచేఁ గుండలఁ జేయువట్లు విరించి సర్వభూతములకు ఫలం బిచ్చుచుండు. వెట్టివె వగవకుము. "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభ" మ్మనుండుగాదె? నీసటివార్కిఁ దుదువ నేరునం బోరరు. అది నేర్చివచో మవాపిష్ణుఁడు పున్నము ముక్కంటి

నిటలాక్షమున కాహుతిసేయనేల? నారాయణాంశనంభూతుఁ డగు నర్జునుం డనన్యసామాన్యమేరుధీరుఁ డగు నభిమన్యుఁ గోల్పోవ నేల? త్రిలోకాధీశ్వరుం డగు మృత్యుంజయుఁడు సతీమతల్లి యగు సతి నగ్నిహోత్రుఁ బాల్సేయనేల? సాధ్వీ! చింతింపకు "గతజలసేతుబంధనంబు" వలన నావంతయు లాభముండదు. నేఁడో మాపో పరితిజీవియుఁ దా నెచ్చటినుండి యేతెంచెనో యచ్చటి కేగకతప్పదు. జీవనం బస్థిరమని చెప్పవినమా!' యని యోదార్పుడు నాయువతి హేమవతీపురంబున కేగుదారిఁ జూప నతఁడు సకలసుహృజ్జనోపేతమగు నావట్టనంబుఁ జేరి రాజమాడామణిం గలిసికొని చక్కఁగ బహూకరింపఁబడి గట్టులతేనిముద్దులవట్టి తన కెటిఁ గించిన యర్థంబెల్లయుఁజెప్పఁ బరమానందమున నాతోఁడు ధనకనకవస్తువాహనాదుల సతీమతల్లి యన నతికెక్కిన పడఁతి తోడ వమర్పింప నతఁ డన్నింటింగొని పరమేశ్వరివచియించిన తరుణమునకై యెదురుసూచుచు నప్పురంబునవసింపుచుండెను.

పుణ్యకర్మసక్తులును వివేకవంతులును సత్కార్యాచరణపారీణులును నగు నారాజపంపతు లహింసయే పరమధర్మముగ నెంచుచు బీదలపాలిటి పెన్నిధులయి యసహనములేక వైదికధర్మతత్పరులయి పితృగురుహరిభక్తియు నత్యంతానురక్తియు నినుమడింప లోకమున నెల్లరచే శ్లాఘనీయులయి వెలుఁగుచుండ కాశికాన్నపూర్ణాకృపాతిశయంబున నవమానములు నిండ నావెలఁది సుగుణాలవాలుఁ డగు నొక్కపుత్రిఁ గాంచెను. అంత ముగ్ధవశర్మ శీఘ్రగతి నామొగసాలఁ జొచ్చి

కరకమలములు మొగిడ్చి 'చాకుమారా! అన్నదానంబువలని ఫలితమెట్టిదియో తెలిసికొనఁగోరి విశాలాక్షి హిమవన్నగేంద్రనందినిం బ్రార్థింప నా జగజ్జనని ప్రత్యక్షమై యందలి రహస్యము నిన్నడిగి యెఱుంగు మని వచింపుడు నే నిట కేతెంచితి నానతీయవే' యని ప్రార్థింప నాబాలకుఁ, 'ఓద్విజోత్తమా! నీవు పరమేశ్వరివలన సెలవ్రగైకొని యిప్పురంబున కేగుదెంచెడుతఱి మార్గమధ్యమున నలనాఁడు పొద్దుగ్రుంక మి మ్మాహ్వానించి యొక్కచేర వెదురు బియ్యమును దేనెయు నిడి మిము సంప్రీతుఁ గావించి మంచెపయిఁ బరుండఁబెట్టి సుఖంబున శయనింపఁజేసినందులకుఁగాను సమస్తభాగ్యభోగ్యములకు నెలవై మహేందుని వైభవములఁ దులఁదూఁగు నీ రాజున కుద్భవించితి. ఇఁక సతత మన్నదానముసేయు నీకుం గలిగెడి భాగ్యము వీట్టి వనియు మోక్ష మీరీతిగ నుండుననియు నేరీతిగ వచింపఁ గలమో నీవే యోచింపు' మని మందస్మితసుందరవదనార విందుండగు నా పాఁడు వలుక, భూసురుం డత్యద్భుతాంత రంగుండగుచుఁ బెక్కు తెఱఁగుల నాబాలకు స్తుతియించి సెలవుఁ గొని మఱల నాశి కేగి గంగలోఁ గ్రుంకి శ్రీవిశాలాక్షీవిశ్వనాథులఁ గాంచి పరమేశ్వరికి నాఁ గన్నదియు విన్నదియు నెఱిఁగింప నా తల్లియెంతయు మెచ్చి గృహాంబున కేగు మని సాదరంబుసవచియింప నా విప్రుఁ డెన్నియోవితముల విశాక్షీ శరణంబుగూర్చి గొనియాడుచు కతివయదినంబులు గిలుసేరి తనసతికిఁ దా నిలు వీడినదిమొదలు మగిడి వచ్చువఱకుఁ

జరిగిన సర్వవృత్తాంతంబుఁ జెప్పి నాఁటి కా గృహిణి శ్రీమన్నారాయణసంస్మరణాది సమస్తచరిత్రంబును విన్న వింప నుభయులు సంతుష్టాంతరంగులయి పెద్దయుం బొద్దు వినోదించిరి.

రుక్మిణీమాధవశర్మ లెల్లదానంబులయందు నన్నదానం బనమాన మనియెంచుచు లోకరక్షకుఁడగు నీశ్వరుచరణంబులు తమకు శరణ్యంబులుగానూహించి పరివర్తిల్లుచుండు ధనధాన్యసమృద్ధియుఁ బుత్రపౌత్రపరిపాతాభివృద్ధియుంగలిగి పూఁచిన తంగేటచంఁమినినండ నొక్కనాఁడు నీరజబాంధవసదృశం బగు వానము శ్రీవత్సవిభూ తవక్షస్థలముంబోలి గోపికాబృందస్నేహాభూరుహాపరిపక్వఫలం బగుంబరఁగు శ్రీమన్నారాయణుండు దివ్యరథంబునం బరిత్యక్తమయి నాతండ్రి తుఁ గొని నారదాదిమునిగణంబులును బ్రహ్మరుద్రాదిదేవతలును జయ జయ శబ్దంబులతోడఁ గడలిరా నిజభవనంబునకుం జనియె

ఓ తెలివికాఁడా! ప్రపంచమునంగల సర్వదానంబులయన్నదానము శ్రీతిహాసముల దద్దయుఁ బెద్దయని వర్ణింపఁబడినది. అందు నీరే ప్రాణాధారమను న్యాయముచొప్పున నానవంగికముగా మంచితీర్థదానము సేరియుండుటఁ బ్రాణదాననుకృతముగూడ దీనిద్వారా నన్నదానపరంపరగాం చెవరను నంశము జదువుటయు వినుటయుఁ దటస్థించినదికదా?

VIII

అజ్ఞాతృత్వము

దక్షిణాపథమందు దండక మను మహారణ్యంబొక్కండు గలదు. అయ్యది నానామృగగణాకీర్ణం బయి యనేకవిహంగ జాలాస్పదంబయి సుందరలతాంతపరిశోభితంబయి యొప్పు. అందు స్ఫటికశిలాసోపాన విరాజత్సరోవరంబున కుత్తరదిశ యందు శుకపికశారికాదిశకుంతముల కాటపట్టయి యొప్పు వటవృక్షశాఖలయం దహర్నిశంబు బకద్వయంబు జలా శయమునరిగల మీనముల భక్షించుచుఁ బరితోషకములఁ దాల్చుచుఁ గాలము గడపుచుండు.

ఒక్కనాఁడు మగతొక్కెర జలాశయమునందలి మీన రాశిఁగాంచి యచ్చెరువంది, 'తెలీ! ఏమి యీసరోవరంపు రామణీయకంబు! ఎటు సూచిన కన్నుల కింపుగూర్చుచున్న యది. ఎన్నడును గని విని యెఱుంగని యీమత్స్యము లెక్కడి నుండి యరుదెంచెఁ? అంతయు దయార్ద్రహృదయుఁడగు శ్రీమ న్నారాయణుని కృపయే! ఆమహాత్ముని కరుణారసప్రవా హమున కడ్డువెట్టువారు గలరా? ఆదివ్యమూర్తి యపారమగు కరుణచేఁగాదె యెల్లలోకములు సుఖముంట? ఆహాహా! చూడు చూడు; కమనీయతులగు మత్స్యము లవి గవిగో! పర్వకాల పర్యావస్థలయందు సీపదార్థకరం బిట్టు లుండినచో నిక మవకుఁ గొఱఁతయా?' యని సంతోష మట్టిపడుచుండ నప్పే ర్తుముగఁ బలికెను.

మగకొక్కెర చెప్పిన యర్థంబు పర్వంబు చక్కఁగ గ్రహించి యూఁడుబకంబు, 'నాథా! ఎల్లకాల మిట్లుండుట తటస్థించునా? కాలచక్రము బండిగాలుంబోలె ననవరతముఁ దిరుగుచుండఁ దే? "కష్టసుఖములు కావడికుండ "లనుట విన మా? నవఖండమండలాధిపతియును సత్యమూర్తియు నగు హరిశ్చంద్రుఁడు పెక్కుడుమలకు లోనయి గాధినందనువలన తుచ కొకసీచున కమ్ముకుపోయి ముక్కంటికృపాతిశయమున తొల్లిఁటి భాగ్యభోగ్యములఁబడసినను సుస్థిరముండఁగలిగెనా? ఇంక తుచ్ఛజాతివారిమాట సెప్పవలయునా?' యని వచించెను.

'చెలీ! నీవచనములు సత్యములు. బ్రదుకుకొలఁది కాలము సుఖముండవలయుగదా? నీవు వచించినటులె నత్య మునకై సర్వస్వమును మునితిలకునకు దానపూర్వకముగ ధారవోసిన యినకులాభరణమగు హరిశ్చంద్రనృపాలుఁడును స్వమాంసమును గపోతమునకై కోసియిచ్చిన శిబియు మని యుండఁజాలనట్లు మనము నేఁడో రేఁపో "జాతస్య మర ణం ధ్రువ"మ్మన్న నారోక్తి ననుసరించి మృత్యువాతఁ బడకపోము. కనుక దిగులుమాని తిరుగు టుచితము. దిగు లుండెపో యద్దానివలనఁ గలుగుఫలితమేమి? వల దని వచి యించినంతమాత్రాన విరించివ్రాత లూరకపోవునా? తలవ్రాతఁ దుడువఁ దరమా?' యని బ్రహ్మోత్తముఁడు వచిం పుడు బకి, 'వహ్వా! ఎంత చక్కని హితోపదేశ మొనర్చితిరి? వించిపోవ్రాతలకయివిచారమేల యని వచింతురా? సమస్తము

సరఁగున వెచ్చఁబెట్టుకొని సన్న్యాసము నొందఁదగునే? నేఁడు రాజ్యాధికారమున మిన్నఁజూచువాఁడు రేఁపు భిక్షాధికారియయి బిచ్చమెత్తుకొంటఁ గానమా? కొలఁదినిండ మీనము లున్నవని కులుకరాదు. భవిష్యత్తు నారసినవాఁడె స్వజ్ఞుఁడు నాఁ బడు కనక కృపవహించి యీ యాఁడుకూయి నాలించి తగినట్లు వాడుకొంట మహాధర్మము. లేదేని మన మిందుమలఁ గుదువలసివచ్చు' నని వాకుచ్చెను.

బకద్వయంబు పరిసంగఁబొనర్చి భద్రంబున బుడమిని కాలము బుచ్చుచుండెను. దివసములు నిండె. వారము లరిగె. పక్షము లతిక్రమించె. మాసములు గనియె. శ్రీమంతంబై ఋతుకాజ మనంబడు వసంతఁబు సకలజన నమ్మతంబుగఁ బ్రవేశించె నందు

సీ॥ పరిపక్వనవకారఫలసంపదలతోడ
విమల మృద్వీగుచ్ఛములతోడ
మృదులోల్లసత్కర్కరీఖండములతోడ
లలిమీరు రంభాఫలములతోడ
నిలిమీరు వరదాడిమీఫలంబులతోడ
పొలుపొందు చక్కెరపొళ్ళతోడ
జిలుఁగు తేనియలొల్కు చెఱకుతుంపులతోడ
గప్పుదుల్చిన వడపప్పుతోడ
మల్లికామణిపుష్పదామములతోడఁ
గలితపాటీరచర్చాదికములతోడఁ

వర్ణసీయువనంతర్తువాసరముల
ధనికగృహావాటి ద్విజోటి దనిసె నపుడు.

గ్రీష్మము తనపరితాపము సూపుటకో యన్నట్లు పరిపరిధమమునసే యెల్లజలాశయముల నిర్జలముగ నొన రించెను. కనపులేక పసరములు జిల్లపోళ్ళుచుండెను. మార్గస్థులు పరిచరడకిరిణని తీక్ష్ణ్వాలకు వెఱఁగుపడుచు పరియూగ ములనాపుకొనుచుండిరి రాయంచలసముదాయం బొక్కండు సాయంసమయమున మక్కువమీఱ నటునిటు విహరించుచు నానాశలవృక్షసమృద్ధంబగు కాసరంబు సొచ్చి సహస్రకిర ణుఁడు రక్తపరిభాభాసమానుఁడయి యస్తాచలము నెక్కుడు త్వరితముగ నివాసముల కేగనలయునను నాశపొడనూప జీవ్వున వెడలుచుండెను. అంత వటవృక్షముపయి వాసము సేయు బకోత్తముఁ డెదురేగి, 'మిత్రులారా! మీరెచ్చటి నుండి యెచ్చటి కేగుచున్నారలు' మీ రింత పొద్దుగ్రుంకు నెఱ్ఱట విహరించితిరి? మీసుపోకడ కడువింతగఁ దోఁచెఁ. ఁటిరేయి' కిట వసియించి నన్ను గృతార్థుఁజేయున'దనివేఁడి కొనెను.

'ఓయీ బకశ్రేష్ఠా! నివచనంబు లతిప్రియంబులు. ఏము సంధ్యాసమయంబున బయలువెడలి భూశక్తికొలఁది నంబరమున నాహోమునకయి సమిదిశలఁ బరికించితిమి. డస్సి గృహోన్ముఖులమైనారము. త్వరితమున నిలు నేరెద' మని యంచలపరిభుఁడన, 'నంచలారా! జగత్ప్రసిద్ధపుటంచలారా! నాకోరిన విన్నపమొక్కండు నాలింపుఁడు. ఇయ్యది హీన

జాతిబకమని తలఁపక కరుణింపుఁడు. మిమ్మేఁ గనుట త్రిభువనసామ్రాజ్యాధిపతిఁ గనుటవంటిది. మీరు లుత్తమవంశసంజాతులరు. అర్యుల పొత్తిళలసౌఖ్యముల కాలయమందుర్గి. విఖ్యాతులరగు మీరిటఁ బ్రివేశించి భద్రములగు సంతోషబీజముల నాదుమానసాలవాలమున నాటుఁ' డని క్రరంబు వినయంబునఁ బ్రార్థించు ఁకునిఁ గని యొకయంచ 'యోయీ! నీవు వచించుస్థలమా చిన్నది; మేమా లెక్కకు మీఱి యున్నారము. మే మీరేయి నిటనుంటిమేని మీరలిడుముల ఫలగుదు' రనెను.

భవిష్యజ్జీవనమునకయి పలుతెఱంగులఁ గొందలం బందుచున్న ఒకి తన పెనిమిటివాక్యసరణిని చక్కఁగ గ్రహించి, 'యహహ్యా! యిఁడెట్టి విపరీతము? ఎన్ని చెప్పిన వినఁడాయెనే? "చేలమున చిచ్చుకట్టుకొన్న" ట్లీ కాలములోనా కొంపఁ దర్విపెట్టుట? "తనకు లేనిదావము మొదలు చెడ్డబేరముఁ" గలదా? ఈ విపరీతపుదానములు ముందున్నవే? మందుపేసంగిచే మలమలమాడుచు మనియుంట కొక్క మత్స్యమయిన లభింపని యీ రోజులలోనా యతిథుల గారవించుటలు' మన కున్నగదా యితరులకు గుడువఁబెట్టుట' కని తనదుమనమున నెక్కు తెఱఁగులఁ బలపోసి బకముం బిలిచి, 'నాథా! ఏల మీ కీవెట్టి? మొగిలులోపలి నీళ్లనమ్మి చెఱువునీళ్లు నడలించిన వేదురు పలె్వచించవఁదగునే? జలాశయము నిర్జలమైయుంట గానమా? లెక్కకుమీఱిన పాయంచల నాహ్వానించిన మనడొక్క

లేడ్వవా? తొల్లిటి నా విన్నవింప పరిసంగములు నావలఁ దోరిసివుచ్చితివి. ఇపుడయిన నాలింపఁవగదా? "గోరు చుట్టుపయి రోఁకటిపో" టన్న ట్లసినముసకులేక యాకులిత మనస్కులమయియున్న మన మిపు డెట్లు సత్కరింతుము? వివేక మావంతయైనఁబూనక లేనిపోనిబరువుల శిరమునఁ బూనకుఁడు. నాయెఱిఁగినకొలఁది వచించితి. పత్యు పఱుపవె త్తనిండు. ఇంక నసేకపర్యాయములు గారవింప వచ్చు' నని హితవుసెప్పెను.

పిరియంబున ఒకిసెప్పిన హితోపదేశము తెలివిమాలిన బకమునకు కర్ణకఠోరముగ నుండెను. దుష్టబుద్ధికి పిరియములు గిట్టునా? అవివేకికి వ్యక్తత్వముండునా? దానమునకై కొంప దరివ్విపెట్టువారు గలరా?

బకము తనమనమున, 'ని కెట్టితోరిన? "పరోపకారార్థ మిదం శరీరం"మండుగదా! పెక్కువత్సరములు మనినంతమాత్రాన మేను నస్థిరమా? ఎవరు స్థిరముండఁగల్గిరి? జీవనము తృణభంగురమే? లోకరక్షామందారుఁడగు శ్రీరమాపతి మరుగుజ్జువేసమున భైక్షకుఁడయి యాచింప సమస్తంబు గురూపదేశంబున నినియు మే నస్థిరమని తలఁచి త్రిభువనసామ్రాజ్యాధిపత్యము ధారాగ్రహితతొసర్చిన బలికీర్తి దానమువలనఁగాదె చిరస్మరణీయమైయుంట? పెక్కు మాటలేల' యని తలఁచి, 'బకీ! ధర్మమున్నచోట జయ ముండకపోదు. "యతోధర్మ స్తతోజయః" యను నార్యులనుడి వినమా? "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభ"

మ్మును వీడిఁ బురాకృతకర్మ మనుభవింపక తీఱదుగదా! ఏల నీ కీభయము? ఏ పరబ్రహ్మస్వరూపుఁ డేకమాపతి యేకకుటుంబార్ద్రహృదయుఁ డీలోకముల తన యసమానశక్తి భఁజే సృష్టించి పోషించుచున్నాఁడో యట్టి జగదేకవీర నాఁడు జగన్నాథుఁడు లోకబాంధవుఁడు మనకడ్డు రాఁడా? రాఁడుపో చత్తుమూ' పస్తుండి పరలోకమున కేగినవాఁ డేఁడు గదా? చల మూని కాలముగడఁపునది' యని దీనవదనయై యున్న తనచెలికిం జెప్పి యంచలఁగిలిసికొని, 'మిత్రములారా! అల్లదిగో యనతిదూరమునఁ గన్పించెడి వటవృక్షము మద్గృహాంబు. మీరెల్లరు గరుణనహించి యటకేతెంచి ఋజున్మంబు సాఫల్యపాత్రంబు నేయుఁ' డని ప్రార్థించి ముందుగ నీము వచ్చిను.

ఎంతచెప్పినను తనమాట వినక త్రోసిపుచ్చిన బకము లోఁ గాలముజరుపనొల్లక బకి యొండేనిం జనెను. కష్టసుఖ ములఁ దలపోయక భామినులమాటఁ ద్రోసిపుచ్చనచ్చునా? గృహస్థాశ్రమమున కలంకారము కలకంఠకంఠికాదా? భర్తకు భూమండలంబుఁ బాలించుశక్తిని కమాత్యుండుతోలె భార్య యొకదా యాలోచనలఁ జెప్పి సంసారకృత్యముల నిర్వహింపఁ జేయునది?

అగర్భదరిద్రులయి యున్న మోరామచంద్రా! భయని యెలుఁగెత్తి యేడ్చుచున్న పసిగందులఁ గని కడుపుచిచ్చు భరియింపంజాల్కి ధరణీసురేంద్రోత్తముఁడగు కుచేలుని కుపా

యంబు గఱపి యతులిత భాగ్యములచేఁ దులఁదూఁగున ట్లొనర్చినది యువతీతిలకముగాదా?

కలవాభోజుని కార్చిచ్చుఁబోనడఁచి యుక్కు గుగ్గెళ్ల మక్కువంబున వండి బ్రిఖ్యాతివడసిన పతివ్రతాశిరో మణి యగు ననసూయ స్త్రీరత్నమెకదా?

సత్యమును బరీక్షింపనెంచి గాధినందనుఁడు పెట్టు కష్ట పరంపరల కావంతయయిన గొందలంబుగొనక భర్తృవిద కమిలముఖ నవరతము మీడక తుద కొకి బాపని కమ్మరు వోయి పెక్కుదుములఁ గుమురుచు నిజసూను బ్రేతభూమిలో గోల్పోయి తనదుమాంగల్యబ్రిభావముతో శ్మశాన వాటికఁగాయుచున్న భర్త నెఱిఁగి యుమామహేశ్వరుల కరుణాకటాక్షమున లోహితునిఁ బ్రిదికించుకొని సంపూ ర్ణైశ్వర్యాభివృద్ధితోఁ గరంబు శుభంబునఁ బతితోడఁ గాలముఁ గడపిన మహిళాలలామ చంద్రమతి యనంబరఁగు మృగేక్షణయెకదా?

అహితాపహృతరాజ్యుఁడును విగతచక్షుఁడు నగు సాళ్వదేశాధీశుని లబ్ధచక్షువుగను బునఁ బ్రాప్తరాజ్యుని గనుఁజేసి వంశపరంపరాభివృద్ధియగునట్లు తనతండ్రికి సుశీలత లాభమబు సేకూర్చి తనభర్తప్రాణముల సంపాదించి యాతని వలన నూఱుఁగురు కొడుకులఁగన్న యవ్యాజాను రాగిణి యగు సావిత్రి స్త్రీలలామకాదా?

ఎట్టి బుద్ధిశాలియయినను నితరులు చెప్పినప్పుడు వివేదగుఁగాఁ దనకుహితవు చెప్పినఁజివాక్యములు తృణీకృతయోగ్యములా? చెవిటివానికడశంఖమూదినట్లు మూర్ఖునికడ మంచిగిట్టునా? బకముచే నాహ్వానింపఁబడిన రాయంచలన్నియు మక్కువతోడ మత్స్యముల మెక్కి సుఖనిద్రవోయి వేకువ మేల్కాంచి, 'ఓ! తమా! వింధన నీయధిపెనుమీ! పలుచోట్ల విహరించితిమిగాని యిట్టపవిత్రముగఁ గన్పట్టిన సరోవరంబునుగాని శకుంతములకు కునికిపట్టగు వటవృక్షంబుగాని చూచి యెఱుఁగము. ఎన్నియో జంతుసంతానము లున్నవి. వన్నెకును వాసికిని రానివేల? భగవంతుఁడసగ్రహించినదాని నితరులకు ధారవోయుట కేకొద్దిబుద్ధిమంతులలో మనసొప్పుట. మాకెల్లర కింపుమీఱి గడుసొంపుగ విందొనర్చిన సీనామంబు చిరస్మరణీయ మనంజెల్లు క్షణ పోయివచ్చెదము. సెలవీ' మ్మని చెప్పి వటవృక్షంబు వీడి తివ్వువ నంబరము నలంకరించెను.

రాయంచలు కొలకునంగల మీనంబులన్నిఁ గుడుచుటచే మఱునాఁ డుదయమున లెక్కకైన నొక్కమీనము గానరావయ్యె ఱేడుఒకంబు చెప్పిన హితమిత్రోక్తులఁ దృణప్రాయముగఁ జూచినందులకు శిక్షించులఁగో యన్నట్లు పద్మబాంధవుఁడు ప్రచండుఁడయి తన వేయికిరణముల నొక్కమారి పద్మాకరమువయిఁ బ్రజ్వరిల్లఁజేసి నీరముల నింకింపఁ జేసెను. తనుట కళనమును ద్రాగుటకు నీరును లేమిఁజేసి కులశాంత విభ్రమంబు స్వాంతంబువం దలంచుచు శక్తి

మాతీన వితరణంబున నిటుల కడగండ్లపాలయితి గదా యని చింతించుచు నెటో కాలక్షేపము సేయఁదొడంగెను.

ఓ విద్యార్థీ! వింటివి కదా యతివితరణంబునం గలుగు వివత్పరంపరానమవాయము! కాన యథాశక్తి సర్వకృత్యం బులఁ గృతార్థుం డగుట నీమనఃపద్మంబున సరోష్మ చును నంశమును విస్మరింపకుందువుగాక!

IX

సూన్నతప్రభావము.

తొల్లి మగధదేశమును నసామాన్యప్రతిభాశాలియు నకలనద్గుణగరిష్ఠుఁడు నగు శంబరుఁ డను రాజతిలకుఁడు సర్వ జనానురంజకముగ నిక్ష్వాకుకులతిలకుఁడగు శ్రీరామచంద్రుఁ బోలెఁ జక్కనిపరిపాలన మొనర్చుచుం డెను. ఆ నృపశేఖ రుఁడు సమస్తభాగ్యభోగ్యములఁ గలిగియున్నను సంతా నంబులేమి నెల్లయు వ్యర్థములని తలపోసి తన పురోహితోప దేశమున నగ్నిహోత్రుఁగూర్చి పెక్కేఁడు లతిఘోర తపంబు నొనర్చి యా పావకుకరుణాతిశయమున మ్రివద రాజుపగిదిఁ దేజోమూర్తియగు పుత్రుని నధికస్వరూపిణి యగు కూఁతుం బడసి నా యిరువురకుఁ గ్రిమంబునఁ బావక లోముఁడును మఁదనరేఖయు ననునభిధానము లొనర్చి కడుం గడు కూర్మినఁ బెనుచుచుండు.

పాలవెల్లియం దుద్భవించిన చందురునివలె లక్ష్మీలీల న య్యిరువురును దినదినప్రవర్ధమానులయి తండ్రినియోగ మున గురుపులకడ విద్దెల నభ్యసించుచుండిరి. అందు మదన రేఖ గురువున కమితభక్తి వినయవిధేయతలు సూపుచు శాస్త్రనాటకాలంకారములఁ జదివి చతురంగము కవిత్వము వ్రాఁత చదువు గణితము సంగీతము యుక్తిచెప్పుట వ్యస్తా క్షరి యనఁబడు నష్టావధానముల మేటియయి విన్యఁజెప్పిన

యొజ్జలకును గనిపెంచిన తలిదండ్రులకును వెన్నంటి తిరిగెడు నెచ్చెలిపిండునకును సర్వవిధముల సంతోష మొనఁగూర్చు చుండెను.

ఒక్కనాఁడు గురుపుత్రిఁ డంగీరుఁ డనువాఁ డా కన్యామణి రూపసౌందర్యాతిశయమునకుఁ గడు హెచ్చుగ మెచ్చి యంగజుఁడు పేడపురుగువలెఁ దన డెందమున వసి యించి తొలుచుచుండఁ ద న్నంటియున్న శిష్యబృందమును దమతమ నివాసస్థానముల కనిచి యాతఁ డా సరోజముఖుని నేకాంత మందిరంబునఁ గదియఁబోవ నావిద్యావతియు శ్చర్యరసనిమగ్నయయి, 'గురునందనా ! ఇదితగునే' చతు ర్వేదముల నెంతయుఁ జక్కఁగఁబరించి యంబురుహగర్భ కులాభరణుఁడ వని పేరెన్నికఁగన్న నీవు స్త్రీలోలత నూతము మధుపానము వేఁటాడుట పరుషసంభాషణము సామ్నోవ్యర్థ ముగా వ్యయముసేయుట పరులనిందించుట యనెడు నప్తవ్య సనములయం దన్యస్త్రీలఁ జేపట్టనెంచుట మహాపాతక హేతు వని యెఱుఁగవే? స్త్రీలోలత్వమునఁ గాదె దశముఖుఁడు శ్రీ రాముచేతను, బురుహూతుఁడు గౌతమునివలననుగ్రిమంబున మృతిఁ జెందుటయు, నందవికారుఁడగుటయుఁ దటస్థించుట? ఉగ్ర మనంశసఁ తుఁడవగు నీ విట్లు హోరఁదగునా? కన్నియ పితృ పరాధీన యని తెలియవా? యువతికిఁగన్యాత్వము సెడిన దానిఁ జన్మము వృథాపోదా? వాడిన పువ్వులు మఱల ముడుచునే? కావున న న్గదియనెంచుట నీకుఁ బాడియే' యని పలికెడు సుగుణవతి కావిపన్నందనుఁ డిట్లనియె 'కాలిబొటన

వేలు భూమిపయి వాలియుచు మన్మథోద్రేకమున నెల్ల విద్యలు మఱచి మూఢునిభంగి యాపెకొంగునబట్టి లోకాంతీర్పు మని లోర నాపడఁటి కోవావేశమునఁ దనయుత్తరీయము నాయున్మత్తుని హస్తమునుండి గుంజుకొని నోటికివచ్చినట్లుఁ జూలనాడ మొదలంట నఱుకఁబడిన కదళీస్తంభమువీల నాబాపఁ దుర్వీపయింగూలి మూర్ఛనొందెను.

మాటలేక మూర్ఛపోయియున్న బ్రాహ్మణునిశరీరము నాకన్నియ నిజాంకస్థలమున నిడికొని, 'గురునందనా! నాకై గదా నీ వనువులు పాయనుంట! సర్వశాస్త్రవేత్తవయి నఖిలసద్గుణగరిష్ఠుఁడ వని పేరెన్నికఁ గని యొక్కపాయమగు శన్యాకా నీనుందరాకారము భస్మమొనర్చుట? నీజనకునొద్ద విద్దెల నభ్యసించి నీయినువుల వాపుటయా యే నొనఁగు గురుదక్షిణ? నామూలమున నీవు మడియుదువు. నీవు చనిన నీజననీజనకు లుండరు. భార్య నిలువదు. పుత్రులు బ్రీతు శరు. ఒక్కశరీరి యింతమంది చావున కియ్యకొనఁదగునే? కూడదు కూడదు. "బ్రాహ్మణో నహంతవ్యో" యండ్రు గదా! ఇట్లుండఁగఁ జంపి పంచమహాపాతకంబుల నెక్కుడు దాని నే ననుభవింపనేల' ప్రపంచమునం దితనికే పుట్టినాయిట్టి భ్రాంతి!' యని తనమనమునఁ దలపోసి 'నే ననవరతము నిజము వచించెదుదానినేని గురునందనుఁడు మూర్ఛనుండి లేచు నాఁతఁ' బని వలికి గురుతనయునొడలివయిఁ దన మ్మదు కరణినఁ దడవఁ జందుగినిఁగన్న చకోరముభక్తి వయనోత్న భయమొప లేది యా యిందుముదవతోడ, 'చెలియా! మనోరథముఁ

దీర్పవా? న న్నేల మన్మథకీలలఁ గాల్చెదవు? నీ సుందరా
కారమును పీడి మనియుండఁజాల' వని వచింపుచు నాచకోర
నయనపదపద్మముల వ్రీలఁజోవ నాపుష్పగంధి యాతని
లేవఁదీసి కూర్చుండఁబెట్టి, 'గురువుతా్రి! నే నొక్క ధర్మ్మవు
సెప్పెద నాలింపు. నేనిం గవిసిన నాకన్యాత్వము సెడు; నద్దావ
న న్నన్యపురుషుఁ డొల్లఁడు; దాన నాకిహపరముల ననంత
దుఃఖము వాటిల్లు. పతిలేనినతికి గతులు లే వండు్రగదా!
నే నతిత్వరితగతి మగ్గృహమున కేగి యుత్తమరాకుమారు
నొక్కని బరిణయంబాడి వానితోడఁ జిత్రజకేళించేలకమున్న
నీ వున్న తావున కేతెంచి యుమ్మన్మనోరథము దీర్చి పెడలెద.
నా కనుమతీయవే!' యని వినయవిధేయత లుట్టిపడఁ బ్రార్థిం
చెను.

అబ్రాహ్మణోత్తముఁడు తనశిష్యురాలితో 'నయ్యో! ఇదేటివింత? అగ్నిసాక్షిగఁ బరిణయమాడు పతి్రియుఁడు
నిన్ను నాకడ కెట్లంపు? నీ వేరీతిగ గృహముపీడి యెల్లధర్మ్మ
ములు వమ్ముసేసి వచ్చెదవు? నేఁ డున్నబుద్ధి లేవుండునా?
"బండ్లోడలగు నోడలు బండ్లగు" నిట యెవరు నుస్థిరబుద్ధితో
నుండగలరు? "చేతివాని విడఁచి కాలివానిఁ బట్టుకున్న ట్లు
దగ్గఱనున్న నిన్ను నేఁడు వడలనేల? మఱల నెన్నఁడో యాసింప
నేల? తొల్లి యొకమునిశ్రేష్ఠుఁడు మనుష్యజన్మము పీడి సూక
రాకారమున సంచరించుటఁ కియ్యకొంటఁ దెలియవా? వినుమద్దానిఁ దెల్పుదు. గంగానదీప్రాంతారణ్యమున శిష్యుఁ డను
భూసురోత్తముఁ డొక్కఁ డుక్కుమిగిలి తపమాచరింపుచుఁ జో

క్కనాఁడమితనిష్ఠతోడ గంగాసైకతస్థలమున పద్మాసనాసీనుఁ డయిలోకపరంధాముఁడగుశ్రీమన్మహావిష్ణుంగూర్చిధ్యానింపు చుండ నదీజలముల గుడ్డల నుతికెడు నొక్కచాకిత వానిం గాంచి పంచబాణుఁ డా యంగనను బీల్చిపిప్పిఁజేయుచుండ నేకార్య మును సేయనోపక తన మనోరథమును నెరవేర్పు మని యూ తనిం బ్రార్థింప నాబుషిసత్తముఁ డిన్నెన్ని యోరీతుల నా లేమ కన్యపురుషులపొ త్తిహాపరములకు దూర మని నీతిగఱఁ పినను నయ్యది వినిపించుకొనక త న్నతఁడు గవియనిచోఁ బ్రాణములఁ గోల్పోయెద ననివచియించి యట్లొనర్ప నం సిద్ధముగనున్న తఱి మునిపుంగవుఁ డయ్యది మృతినొందు నని యెంచి దానిమనోరథముఁదీర్చి పాపముగట్టుకొనెను. అంత నతఁడు తనశిష్యునకుఁ దా నొనర్చిన పాపకార్యమును జెప్పి శా నొకసూకరమై తత్సమీపనివాసి యగు బూసిగాఁ డను నెఱుకలవానిపందిగర్భమునఁ బుట్టఁగలననియు నట్లుద్భవింపఁ గనే తన్ను మడియింపు మనియుఁ జెప్పి సూకరమై పుట్ట నతని శిష్యుఁడు కోమలముగనున్న యాపిల్లను బొలియింపమనసొప్ప మి నయ్యది నాళ్లుగడచుటచే నొకింత యెడలు పెంచి ము కుందుని ధ్యానించుచుండెను.

సకలలక్షణలక్షీతుండును సర్వజనపోషకుండును సర్వ జ్ఞుండును నగు హరి శ్రోయవానిరూపమును ధరియించి నరాహా రూపమునఁనున్న బాపనిగుణగతములఁ దెలియనెంచి యొక్క ళ్లెమ్ముబూని కొండపైక్క నంచరింపుచున్న యద్దానిం బొడువ నెంచి సూకరమును డాసి దాని కిష్టమగు దైవమును

బ్రాహ్మణుండు మనవుడు నావరాహకిశోరము కృపారసపూర్ణుఁ శును దుఃఖవిమోచకుఁడును బడోధరవర్ణుఁడును మోక్ష కారణుఁడును నగురమాపతియై తనకు దిక్కని వేఁడ నాసురే శ్వరేశ్వరుండు నిజరూపమునఁ బ్రత్యక్షమయి యాసూకర మును బ్రాహ్మణోత్తముగా నొనర్చి సుఖంబున మని యం త్యమున వైకుంఠమున కేతెంచున దని వచియించి వెడలెను. ఓకురంగేక్షణా! సమస్తవిద్యల నారి లేరిన భూసురాభరణము కిటిరూపమున కియ్యకొంటివో నీవును మఱల నీపాణినాథు వదలి నాకడ కేతెంచుటయు నల్లే! పెక్కుమాటలేల? ననుఁ బ్రతికింపఁదలఁచి లేని ననుఁగూడు; మదియుఁగాక స్త్రీలమాట లెవ రెఱుఁగుదురు? వర్షధారను నక్షత్రములను భూరేణువుల నైన గణింపఁదరమగుఁగాని పొలఁతులమనంబు దెలియఁ దరమా?' యని పలికెన.

గురునుతుఁ డాడినవాక్కులు చెవులకు ములుకులుగఁ దోఁప నాసౌందర్యరాశి 'యోబ్రాహ్మణోత్తమా! సకల విద్యలఁ జదివినదాని సత్యవాక్యపరిభావము నెఱుఁగనా?

క॥ శతకూపాధిక దీర్ఘిక;
శతవాప్యధికంబు ప్రశస్తువు; శతయజ్ఞసమ
న్నతుఁ డొక్కనుతుఁడు; దత్సుత
శతకంబున కొక్క డొక్క సత్యోక్తి; నృపా!

ఏను మద్భర్తృహంబున కేతెంచి నీకడకురాకున్న చో సర్వ విద్యలఁ జదివి సత్ప్రవర్తనుఁడని నుతికెక్కిన బ్రాహ్మణోత్తముఁ డుత్తమకన్యను బరిణయమాడ నెంచినవు డావివాహమును

సెఱుఁవఁ దలఁపెట్టినవాఁ డీపాపమునకు గురి యగునో నేను వట్టి పాపఫలము ననుభవించెద' నని చెప్పి వాని నొప్పించి సెలవు గైకొని తనయింటికిఁ జనెను.

శంబరుఁడు సకలవిద్యాపారంగతురాలును ననన్య రూపలావణ్యవతియును నగు నప్పల్లవపాణి ననువమతేజో విశేషవిరాజితుం డగు కోసలదేశాధీశుతనయుఁడు తంత్రి యను రాకుమారున కిచ్చి శుభముహూర్తమునం బరిణయము సేయ నాదంపతులు విపంజినములఁ దాంబూలాది వివిధ సత్కారంబులఁ బరితృప్తులఁ గావించి తదాశీర్వచననిచయ ములు వడసియున్నతటి నుభయవర్తులబంధువులు వస్తు వాహనాదుల నిచ్చిరి. అంత నెల్లరకు వడ్డింపోవేతమగు నన్నంబును గర్పూరతాంబూలాదుల నొనఁగి మృష్టాన్న సంతృప్తులుగ నొనర్చిరి.

ఏడువారముల యాభరణముల నా వూఁబోఁడినిం జెలి కత్తెలు శృంగారించి యత్తరు వస్నీరు సంపెంగ కస్తూరి పచ్చ కర్పూరము మున్నగు సువాసనద్రవ్యము లెన్నెన్నియో సేకూర్చి సర్వమంగళద్రవ్యవిభాజితమానమగు శయ్యా గృహామున కంపిరి. ఆ యోషామణి తన భర్తకు మున్ను గురుపుత్రితోఁడఁ దా నన్న వాక్యమును జెప్పుటకు నోరాడక యొకపక్క నొదిగియుండి తనమనమున, 'దైవమా! ఎట్టి దుర్ఘటావస్థ తటస్థించె? అగ్నిసాక్షిగఁ బరిణయమాడిన పతినోర్కియా తీర్పక తప్పదు. కన్యగా నుండుతటి నే గురు పుత్రితోఁడఁ గావించిన శపథమా డొడ్డది. "ముందు బావి

మెనుక గొయ్యి" యనెడుచందమున నున్నది. పతి కేమని నా యుద్దేశ మెఱుఁగపఱఁతు? ఎఱుఁగ పఱఁచ కే నొనర్పఁ దగిన కార్యమెద్ది? తెలియపఱఁచిన నియ్యకొనునా? ఎట్టి కష్టుఁడైనను దుంటరియైనను విద్యావిహీనుఁడైనను దా నగ్ని సాక్షిగఁ బరిణయమాడిన యువతీరత్నము నొరులకుఁ గట్టి పెట్టనించునా? అయ్యో! నమ్మలించఁ డని యూహకున్న నా విపుర్వివాక్య మనివార్యముకదా?' యని ఘనంబుగఁ దలంచి యే వాక్యము నుచ్చరింపుటకును దోఁపక ముగ్ధత్వ ముట్టిపడు చుండఁ బక్కదిగి విన్నపము సేయవలయు నని శాంతసేవును న ట్లొనర్చిన నతఁ డంగీకరించునో యంగీకరింపఁడో యని కొండొకతడవును దలపోసి మెట్టకేలకు పాన్పుదిగ నుద్యుక్తు రాలయిన యామదిరాక్షి నాతంత్రీభూపాలుఁడు వీక్షించి డగ్గఱికుఁజేరి, 'యో మనోనాయకీ! నా భాగ్యంపురాశీ!! నా యర్థాంగలక్ష్మీ!!! ఏ నీ కొనర్చిన దోసమెద్ది? నీ యలుకకు గారణ మెనరు? అశ్వములు నీయవి. ఏనుఁగులు నీసొత్తు. అరద ములు నీసొమ్ము. కాల్బలము నీయధీనము. సమస్తమహీచక్ర మంతయు నీపా లొనర్చితి. ఏ నీవాఁడ. ఇంక నీయది కాని దెయ్యది? తుచ్ఛులు నీమాననమును దొంగిలింప సెంచిరా? నెచ్చెలులు తిరస్కరించిరా? వరులు నవ్విరా? నీ కెవఁడపకార మొనర్పనెంచెనో వానినామ ముచ్చరింపు, ము త్తరక్షణంబ వాని మత్కరవాలమున కెరఁజేసెద. ఓభాగ్యశాలినీ! భార్యా భర్త లిరువురు సంసారమనెడు రథము నడువ నశ్వము లంచు,

గదాళి నను నీవు గ్రొత్తగఁ బరిగణింపకు. నీసంది యముఁ దెలుపు' మని బ్రతిమాలెను.

భర్తవలుకుల కెంతయుఁ దనడెందమున నాస్త్రీరతనము నంతనమందుచు నానంద బాష్పములతోఁ గరకమలములు మొగిడ్చి వినయమునఁ దొల్లి కన్యగానుండి తా నడవికేగుటయు గురుపుత్రుఁడు తనహోపాతిథ్యమున కచ్చెరువంది తనుఁ గదియ వచ్చుటయుఁ దనదగు సరోమప్రతిభామణంబున నంత నాతఁడు గదళీస్తంభములీల భూమిపయిం గూలుటయు బ్రహ్మహత్యా పాడమై నని తత్సమయనముచితవచనంబుల నుపచరించిన నీశ్వరానుగ్రహమున నాభూసురుఁడు చైతన్యంబునొంది తన్ను చెట్టఁ బట్టఁబోవుటయు వానిచిత్తంబుమార్చు నుపాయంబుఁ గానక తా నొక్క రాజపురుషుఁ జేపట్టి వానిలోర్కిఁ దీర్చెద ననియుఁ దానొనర్చినసమయముంగూర్చిచెప్పి, 'మనోనాయ కా! కరుణించి విప్రుమనోరథంబుఁ దీర్పు నన్నంపుడు. లేకున్న ననత్యదోషంబునఁ జండాలురమై పుట్టుదుము. భార్యచేసిన పాప భర్తకుం జెందు. భార్యాపాపంబున భర్తనగఁ బాలనభవించును. భర్తచేసినదుష్కృతముందప్పనుకృతము నగఁ బాలు స్త్రీనంచుఁ గాన నని వచింతురు. ననుఁగూర్చి దుష్కృతమిమ్మీవేల ననుభవింపవలయు నని మున్నుందుగ దేవర కెఱిఁగించితి.

తే॥ రాష్ట్రమునకైన పాపంబు రాజుఁ బొందు
స్త్రీతిపుపాపంబు మతి పురోహితునిఁ బొందు
మగువచేసిన పాపంబు మగనిఁ బొందు
శిష్యపాపంబు గురుఁ బొందు సృష్టియందు.

నని చెప్పుట వినమా?' యని నవినయముగఁ బలికెను.

భార్య చెప్పిన యుదంత మారాజపుత్రున కెంతయు మనోవేదనఁ గలిగించెను. ఏ సుందరాంగినింటికి చిత్తజకేళిం దేలి సుఖముగఁ గాలముగడుపవచ్చునో యట్టిదాని నన్య పురుషుపాల్సేసి తర్వాత తా ననుభవించుట కేవానిమనసు తత్తఱపడదు? వీతిహోత్రముందుఁ బరిణయమాడిన సతీమణి నన్యపురుషుకడ కంపుటయా? దేవతుల్యుఁడగు భూపురోత్తముని మన్మథకీలల మసిచేయుటయా? భార్యను కల్లలాడుదానిగ నొనర్చుటయా? యను నవి వానిబాధింపఁ దొడఁగెను. అతఁడు తనడిందమున, 'నన్నా! ఆఁడువారి కాఱుగుణము లధికమండురిగదా? స్త్రీలగుణముల వర్ణింప నాచతుర్ముఖుఁడు నేరఁడు. సహాసాధ్యుఁడును దెలియలేఁడు. వార లేకాన్యము నయినఁ జేయసమర్థులు. వారలు సద్గుణోపేతులయి సంసారమును నడపింప వలంతులు. సృష్టికర్త యగు బ్రహ్మయుఁ బోషణకర్తయగు విష్ణువును లయకర్తయగు శంభుండు నొక్కస్త్రీచేఁ గాదె యద్వితీయ మగు ప్రతిభవలన సృష్టింపఁబడుట? అయ్యో! వీయుపాయము దోపకున్నదే' తోపకున్న నిటకివ కేలెంచినాకుద్బోధి నేతుకు? నేసిన నే నిట్లు సమ్మతింతు? కాదు కా దే నొనర్పఁదగిన దిఁక నెద్ది?' యని డోలాయమాన మానసుండయి తలపోయుచున్న పతి నాపతివ్రత తిలకించి, 'నాథా! పెక్కుగతులఁ జింతింపనేల? ప్రపంచమున సత్యమును మించిన దెద్దియును లేదు. సత్యవాక్యపరిపాలనార్థము పొల్లి శిబిచక్రవర్తి తనమేనికండలు గోసియిచ్చి చికీర్త

నార్జింపఁజోఁ బలిచక్రవర్తి, మరుగుజ్జువేసమున మూఁడడుగుల మేర నడిఁగి భూమ్యాకాశములును దానయై పదునాల్గులోక ములఁ బ్రకాశింపఁజేసెడు మేనతో శ్రీమన్మహావిష్ణుండు తిన్నధోలోకమునకుఁ దొక్కినన, నెదురాడకుంట యసత్య మునకు వెఱచికాదె? త్రిశంకునందనుఁడు గాధినందను తపో మాయచే నవఖండమండలాధిపత్యమును గోల్పోయి కారడ వులఁ గందమూలములఁ దిని కాశి కేగి కులసతి నొక్కబాపని కమ్మికా నొక నీచాతినీచున కమ్ముడుపోయి నేవకత్వము నేయుట సత్యమునకేగదా? సత్యమును నిలుపఁగలందులకే కదా దశరథుఁడు సకలసద్గుణధాముఁడగు శ్రీరాము నరణ్య మున కంపుట? అసత్యమునకుఁ గడుంగడు వెఱఁచియెకాదె ధర్మజభీమార్జుననకులసహదేవులు దొరవదింగూడి పడ్డిం డేము లరణ్యవాసమును నొక్కయే డజ్ఞాతవాసమును సేయుట? ప్రాణేశా! సమస్తముఁదెలిసినతమకేలాటినండేహముగల్గె? దేవ రయూహించినఁదెలియరానిదున్నదా? ఎన్నియిక్కట్టులొదవి వను సమస్తభాగ్యభోగ్యములు పోయినను భార్యాపిల్లలదూర మైనను సత్యవ్రతమును విడనాడఁ జనదు. మఱియు నోమనో నాయకా! స్త్రీలు సద్గుణులయి తమపతుల మెప్పించుటయుఁ బతులు సతులఁ జక్కఁగ గారవించుటయు ధర్మము. అతివ లన్యమార్గముల నడువఁదలంచిన నెవ్వరికిని వారివ్యాధ యంబు లెఱుంగరావు. ఏ మహిళారత్నము లనవరతముఁ దమభర్తలఁ ద్రైవము లని మెంచి పతిసేవసేయుచుందురో వార లుత్తమలోకనివాసు లగుదురు. వెనిమిటులఁ దిట్టుచుఁ

బండ్లు గొఱకుచు నెప్పుడు నేదియో గొణఁగుచుఁ బ్రీక్ష యింటివారికి బలుసుముల్లయి యసత్యదేవత యని పేర్వడసి తలముడువక బొట్టఁబెట్టక పెద్దల గారవింపక పాకశుద్ధిలేక వాకిట్లడ కీతెంచినవారిన్నెల మెడబట్టిగెంటుచు నేత్రీము లెఱ్ఱనేసి యతిథిపూజ యనినఁ గిలనైన నెఱుఁగక కలహాకరినివలెఁ బ్రీవర్తిల్లు దుర్మార్గురాలు రెండులోకములఁ జూలనాడఁబడి ధర్తతోడి సమసుఖము ఖభాగిని యగుఁ. కనుక వెడలి రమ్మనిన నే నా భూసురోత్తము కోర్కిఁ దీర్చి వచ్చెద నని మృదుమధురముగఁ బలుక నా తంత్రీభూపాలుఁ డామె సత్యసంధత్వమునకు మెచ్చి 'భూదేవోత్తము గలిసి శుభంబున మగుడు' మని దీవించి యంపెను.

భర్తృవనుజ్ఞఁగొని విప్రుకొఱకయ్యి యర్ధరాత్రమున వెడలుచున్న సీమంతినీతిలకమును సప్తశాఖపరిమితదీర్ఘ జీవాయుండును దిగ్గజసుండాయమానసవాస్తుండును శూలన్వర్ధి రదనావళీవిరాజితుండును నగు రక్కసుండొక్కఁ డడుగ్గి మిగిలి నిర్జానుకారికంధరవంబు బిట్టుపేయుచుఁ గటికచీఁకటిఁ దృణీకరించు మేనునై గనిగ్యంబు దిక్కులొలయ భయం కరాకారుండై నాయువతీమణిం బెట్టఁబట్ట దగ్గఱ కేగ నా సాధ్వీమణి, 'యన్నా! నీకిది తగునే? సర్వమహీచక్రమునకుఁ బ్రభుఁడగు శంబరభూపాలువక్షుఁ దనయనై విలువిద్యాపారంగతుఁ డగు పావకలోమునక్షుఁ జెలియలినై పేర్వడ్డుణధాముఁ డగు నంబిరునకు వడ్డబోడలినై శోసలదేశాధీశ్వరుఁ డగు తంత్రీరాజ్యవ కవయుము మేలు

గూర్చునిల్లాలినై యెల్లపనులఁ గన్నబిడ్డలవలెఁ జూచెడి నన్నీవు డగ్గఱుట పాపహేతువుకాదె! మాతృపంచకంబున జేనిభార్యయు నొక్కటె యని తెలియవా? నిళాటాధీశ్వరా! సత్యవాక్యపరిపాలనార్థమయి కన్నియగా నున్నపుడేను గురువందనునితో ముచ్చటించినచొప్పున వానిమనోరథంబుఁ దీఱుఁమన్నాథునన్నఱిఁగొని వెడలుచున్నదాన. అలసించినఁ బతి కోపించు. అనత్యమాపాదించు. కనికరమూని నన్నడ్డు పెట్టక పోనిమ్మని బ్రతిమాలెను.

అవాక్యములా పాపపురక్కసుఁడు విని యూలలనతోఁ 'బూఁబోఁడీ! నీవు కంబరుకూఁతువై నను మతియేరివై నను "గప్పను పర్పంబు ద్రిమ్గునట్లు" గప్పని ద్రిమ్గకమాన. ముక్కంటివచ్చినరానీ, మురారియే తెంచిన నే తెంచనీ; అబ్జాసనుఁడువిచ్చేసిన విచ్చేయనీ, నీవుమాత్రమునావలలనుండితప్పించుకొనిపోఁజాల' వని పలుకుచున్న యారక్కసుని కామచ్చెకంటి సదరు బెదరులేక 'రాత్రించరాధిపా! నీ వుదరాగ్నిచే బాధపడుచున్న ల్లే గ్రహించితి. ప్రతిజీవియుఁ "బరోపకారార్థమిదం శరీర"మ్మనెడు ధర్మమునన సరించి యితరుల కుపకార మొనర్పఁదగు. ఈయుదాత్తుఁడు కృత్యాకృత్యముల నారయఁజాలఁ డద్దాన నీవు నానుగుణముల నెఱుఁగఁజాలక "మీకపోతు గాంభీర్యములఁ" బలుకుచున్నాఁడవు. వింటివి కదా నా దేహ మొకని కమ్ముడు వోయిన దని. నే నతని కోర్కిఁ దీర్చి మీఱుల నిట కే తెంచి నాకాయము, నీ కాహా రమ్ముఁజేసెద. రాత్రింబవ్వరా! నే నా బ్రాహ్మణునకుకోర్కి

నెఱవేర్పకమున్న న న్నివు భక్షించినచో పాపహేతువై వి
నాబొందివలన నీకుం బాప మాపాదించుఁ గనుక నాయందుఁ
గృపవహించి యనుజ్ఞ నొనఁగితేని భూనురుఋణముఁ దీర్చి
పత్వరగతి నీకడ కేతెంచెద న న్ననుగ్రహింపు' మని వే
డిన.

రాజసుఁ డాయంగనంజూచి నిర్దయస్వాంతమునఁ'బద్మ
గంధి! ఇట్టి బొంకులు నాకడనేనా చెల్లుట! "హనుమంతుని
ముందరనా కుప్పిగంతులు!" చాలు చాలు నిను భక్షించక
నే నెట్లు విడఁతు? ఆఁకలిబాధచే మలమలమాడుచున్న నా
ప్రాణములీవు చిత్తజకేళిం దేలుచు భూనురుతోఁ బొద్దులు
వుచ్చి వచ్చువఱ కుండునా? "జీవనంబు తృణప్రాయ"మన
వినమా? తమ రితరులతో నన్నట్లు నేయువారును నవ్వునకుఁ
గొన్నదానిఁ ద్వరితముగఁ దీఱుచువారును మేలుకార్యము
లొనర్చువారును నేయల్పనంఖ్యాకులో రత్నాకరమునం దే
మూలనో డాఁగియున్న రతనములభాతిభూలోకమునఁ గలరు.
అట్టిచో బొంకులకు గనులగు భామినులలో నొక్కఁ డెవీవు
సూనృతవ్రతనిరతురాల వగుదువా?' యనవుడు నవ్వరమ
సాధ్వి యిట్లనుమంతయుఁ గోపమ్మూనక, 'రాజసో త్తమా!
ఉదరవహ్నిచేఁ దపించు నీయాఁకలిఁ ద్వరితకాలములో
బ్రాహ్మణునికడ కేగి వచ్చి తీర్చెద. నామాట నాలింపు
మ ల్లి మగిడిరానేని భూమ్యాకాశములు న న్నప్పళించివేయు
గాక. మన్మిత్రుఁడు ధర్మపాలనాతత్పరుఁడేని నే ననవర
తము నెల్లరకు మేలునేయుఁదలఁపెట్టుదురుగాక నీయుదరాగ్ని

దీర్ఘశాఖ! ఇంకనయిన నన్నజ్ఞ నీయవే'యని మఱల ప్రార్థింప వతఁడాకెతో, 'నొడ లెఱుఁగక నిద్రించెదువానివలెఁ బడి పొఁచిచేయవాపాత్మఁడేలోకమున కేగుకొ? నీవును రాకున్న నట్లయని శపథముఁగొప్పించి త్వరితముగ వెళ్లి మగిడిర'మ్మని చెప్పెను.

సూర్యవాక్యోపదిష్టకాలగు నామదనరేఖ మృత్యువాతనుండి నెలువడిన ఒవిభాతి సపరిమితానందమున మునిఁగి తేలుచు గురునందనగృహమున కరిఁగి యాతఁడొంటరిగ నుంటఁ జూచి నమస్కరించి తనమనము నెఱవేఱెడుసమయ మేతెంచె నని కుతుకముఁగ దేలుచు నిట్లని సంభాషించు,

'గురుమహా! నీతోడ్కిఁదీర్ప నేతెంచితి.'

అంగీరుఁడు—తల్లీ! మహారాజ్ఞి! నీ వీయర్ధరాత్రిమున రాఁగ లతమేమి?'

మదనరేఖ—అలనాఁడు నీతోడ నే నొసర్చిన బాసకై.

అంగీరుఁడు—అనమయ మెట్టిది?

మదనరేఖ—సస్నేహవచనయించి మదనకీలలఁ బడి మూర్ఛాగతఁడవైనప్పుడు మదీయకరకమలమున నీమేనిఁ దడవి పునర్జీవితుఁజేసొసర్చి వీయనజ్ఞఁ గొని యింటికేగి రాఁ బరిణయమాడి యాతనిం గలియకమున్న నీతో దీర్చెద నని బాసలిచ్చి నీతోడ్కి నెఱవేర్చి [illegible] నొడయుము.

అంగీ—అవక్ర విక్రమముచే ననవద్యమగువిద్యచే ననన్యసామా
న్యములగు గుణములచే మంచిపేర్వడసిన తంత్రిభూపా
లున కనతియంబు మేలునేకూర్చు ప్రాణనాయకి వగు
నీమనోరథముఁ దీర్పనీబావఁడా అనాఁడు తెలిసియో
తెలియకనో వచించినదాని నేఁడు ద్రవ్వఁదగునే?
కామమునకును వశ్యమునకును నెక్కుడి సంబంధము?
నీవీ గాంధాంధకారమున నిట కేతేరఁ బాడియగునా?
జనసీ! నీ మనోనాథుఁ డిట్లొప్పె? జారస్త్రీ మీవార
ములకు దూర మని యెఱుఁగవా?

మద—భూసురా! ఇట్టిసుద్దు లెన్నాళ్ళనుండి నేర్చితివి? వర
మేశ్వరుచే సృష్టింప బడిన భూతకోటికెల్ల నగ్రగణ్యుఁ
డగు మనుజుఁ డే దబ్బఅలఁజిన తక్కినవాటిగతి
యెయ్యది? ఆ నాఁ డే నెన్ని యోనీతులకు నెప్పినను
బెడచెవిం బెట్టి మూర్ఖత్వమున మూర్ఛిల్లోయిడి.
ఎ నీతోడ వచించిన తెఱఁగున మనాథుఁ డార్జించి
యనఘ్రఁబడసి యీ రావున కేతెంచితి నాతో నిట్టి
ముగ్ధునిపగిది మాటాడఁదగునే? ఇంతలో నిన్ని
విద్దెల నెట్లు నేర్చితివి? పంచేంద్రియములు [illegible]
నన్యాసాశ్రమము [illegible]
నువ్వ మండునిష్ఠగొంది గన్పట్టుచున్నాఁడవుగాఁ? పో
పంచజ్ఞానేంద్రియములు భూతములలోఁ [illegible]
కార్యకారణత్వగతి [illegible]

ని న్నే మైన దండించు నని తలఁచితివా? వలదు వలదు. అతనికోర్కిపయి నే నిటు లేలెంచితి. భూసుతా! పెక్కుమాటలు సెప్పక నీవాంఛవాపుకొని త్వరిత ముగ న న్నంపుము.

అంగీ—జనసీ! నకలవిద్యాపారంగతుఁ డగు మజ్జనకుకడ వి ద్యలు నేర్చి సుగుణరాశి వని నే నెన్నికఁగన్న నహో ర్గరి వగు ని న్నే గవిసిన ఘోరనరకమున కేగుదు. పెఱ వారల్ విన్న నెవ్వుదురు రాజులు తుచ్ఛుడ నని తూల నాడుదురూ. కులమువారు గేలిసేతురు నాకు తెలియక నిన్నఁడిగిన కోర్కికి నీ సంపూర్ణకటాక్షవీక్షణముల పైరించి ఫల పావనఁ జేయుము. నీమృదుమధుర వా క్యసరణి న న్నెంతయు యోగ్యుఁ గావించినది. నా మనోవాక్కాయములతో నచ్చరిం చు నావాక్యముల [illegible] పర్వవిధముల నీకు మేలు ఫలకురుఁగాక! పోయి రమ్మా.

[illegible]

ట్లగపడియెడు సౌకుమార్య ముట్టిపడువడుచుండు నీవు మేము
కాపిలేక పుష్పముచందమునను బిదుపఁబడిన మాఖిని
గుఱిపిండాదిని నాస్వాదమఱిగొనని యమృతముఫక్కిని గాఁగ
బిహీనముగఁ గన్పట్టెడు గుడుసంపెనఁ ధ్రతినిమనోరథంబు
దీర్చుకొనకుండ ని న్నుంపితిమూఢ్ని లోకి యతఁ డెంచెడు
పెఱఁదిపాఱెనా లో మనుని బోడుపాటి సావద్యగంధి యగు
క్కమునింఱాది వినయముట్టిపడుచుండఁ కర్ణుఁ డా! నీయభిమా
గొని యే మద్గురునందనుపాలికిం జని యాతనిఁ జూర్కిఁ జేసి
చుఁ బ్ఱుని ప్రార్థింప నావిండితపుత్రుఁడు ధర్మాయత్తచిత్తం
బునను జనసీభావంబునం దలఁచి యంచె నంతియొకాని నీవు
చెప్పిన యంతకాయంబు లెయ్యవియు లేవు ఫ ప్పిపు ఱఁ
గాథుందవయి బాహ్మాణునొద్ద కరిగి బ్రహ్మాస్త్రవిమోక్షణవిధి
యిఁక పావఫలము ని న్నుంటదు ఇనఁగఁ జాలి నీయభిమా
దీర్చుకొ'మ్మని పలుకుచుఁ బరివూర్ణానందమున బాహుమూలమున
నిలువంబడియె.

[redacted]

ఓవిద్యాభిలాషీ! సవాతనసత్యనిష్ఠాగరిష్ఠలకు సత్యము చేదోడు వాదోడై యొసంగి శ్రమగలిగించినను వారిశ్చంచాగ్రిదులకుంబలె ప్రతిష్ఠ సంఘటింపఁజేయును స్త్రీయయ్యు మదనరేఖ యూడితప్పనిదై సత్యధర్మోపదేశమున నిలిచి మహాత్ములకు నీతిగఱపి మహాచార్యకత్వమున నిలిచి మన్మర్పించు ఒహ్మంజలుల కర్హురాలగుటఁ గంటివా?